


www.voodyam.com

Estd :1999

# వుదయం

బుధవారం, అక్టోబర్ 22, 2025 | గుంటూరు | సంపుటి : 12 | సంచిక : 248 | వెల : రూ. 3.00 | పేజీలు : 12

VOODAYAM TELUGU DAILY

/VOODAYAM

Simultaneously published from Guntur, Hyderabad, Adilabad, Khammam, Karimnagar & Warangal




# శాంతిభద్రతలు ఉంటేనే పెట్టుబడులు సాధ్యం





- పెట్టుబడులకు రక్షణ ఉందన్న నమ్మకంతోనే గూగుల్ వచ్చింది
- పోలీసుల గౌరవం పెంచుతాం... వారి కుటుంబాల సంక్షేమం భాద్యత మాదే
- సోషల్ మీడియా నేరాలు పోలీసుశాఖకు ఓ సవాలు
- రాజకీయ ముసుగులో చేసే నేరాలను కట్టడి చేయాలి
- మంగళగిరిలో పోలీసు అమరవీరుల సంస్మరణ దినం కార్యక్రమంలో సీఎం చంద్రబాబు

12 లో

అమరావతి ,అక్టోబర్ 21(వుదయం ప్రతినిధి): రాష్ట్రంలో నెలకొన్న శాంతిభద్రతలపై విశ్వాసంతోనే గూగుల్ లాంటి దిగ్గజ ఐటీ సంస్థ ఆంధ్రప్రదేశ్ కు వచ్చిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు.

శాంతిభద్రతలు ఉంటేనే పెట్టుబడులు సాధ్యమని ఆయన స్పష్టం చేశారు. వాటిని సంరక్షించటంలో పోలీసు శాఖ కీలకపాత్ర పోషించాలని సూచించారు. పోలీస్ అమర వీరుల సంస్మరణ దినం సందర్భంగా మంగళగిరిలోని ఏపీఎస్పీ 6వ బెటాలియన్ గ్రౌండ్ లో నిర్వహించిన కార్యక్రమానికి సీఎం చంద్రబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా భద్రతా దళాల గౌరవ వందనం స్వీకరించారు. పోలీస్ అమర వీరుల స్థూపం వద్ద ముఖ్యమంత్రి నివాళు లర్పించారు. పోలీసు సంస్మరణ దినం ఫ్లాగ్ ధరించి.. ఫ్లాగ్ ఫండ్ కు విరాళం ఇచ్చారు. పోలీసుల గౌరవం పెంచటంతో పాటు వారి కుటుంబాల సంక్షేమం చూసే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఏపీ పోలీస్ అంటే ఓ బ్రాండ్ అని.. దానికి మరింత వన్నె తెచ్చేలా పని చేయాలని సీఎం పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పోలీసులను ఉద్దేశించి ప్రసంగించిన సీఎం ''దేశంలో శాంతిభద్రతల కోసం విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమర వీరులకు నివాళులు అర్పిస్తున్నాను. వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నాను. 1959 అక్టోబర్ 21న చైనాపై వీరోచిత పోరాటంలో సీఆర్పీఎఫ్ కు చెందిన 10 మంది జవాన్లు అమరులయ్యారు. వారిని స్మరించుకుంటూ ప్రతీ ఏటా అక్టోబర్ 21న, పోలీస్ అమర వీరుల దినాన్ని నిర్వహించుకుంటున్నాం. వారి త్యాగాలను, బలి దానాన్ని గుర్తు చేసుకుంటూ స్ఫూర్తి పొందుతున్నాం. ఈ సంవత్సరం దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో 192 మంది పోలీసులు అమరులయ్యారు. వీరికి నివాళులు అర్పిస్తున్నాను. ప్రజల రక్షణ కోసం ప్రాణాలను సైతం ఫణంగా పెడుతున్న పోలీసులు అంటే నాకెప్పుడూ గౌరవం. పోలీసులు చేసేది ఉద్యోగం కాదు..నిస్వార్థ సేవ.” అని అన్నారు.

ఈగల్- శక్తి బృందాలతో ఆదర్శంగా ఏపీ పోలీస్ శాఖ “శాంతిభద్రతలు ఉంటేనే అభివృద్ధి సాధ్యం. అప్పుడే సంక్షేమం అందరికీ అందుతుంది.

ఉపాధి ఉద్యోగావకాశాలు లభిస్తాయి. అప్పుడే కుటుంబంలో, సమాజంలో సుఖ శాంతులు ఉంటాయి. ఇవన్నీ ఒక దానితో ఒకటి ముడిపడి ఉన్న అంశాలు. సమాజంలో అలజడి ఉంటే పెట్టుబడులు రావు. అందుకే నేను ఎప్పుడూ లా అండ్ ఆర్డర్ పై ఖచ్చితంగా ఉంటాను. తమ పెట్టుబడులు సురక్షితంగా ఉంటాయనే నమ్మకంతో పరిశ్రమలు, కంపెనీలు వస్తాయి. అదే నమ్మకంతో విశాఖలో గూగుల్ పెట్టుబడులు పెట్టింది. విశాఖలో గూగుల్ పెడుతున్న పెట్టుబడులు దేశంలోనే అతి పెద్ద పెట్టుబడి. 15 బిలియన్ డాలర్లతో ఏఐ డేటా హబ్ విశాఖలో ఏర్పాటు చేస్తున్నారు. పెట్టుబడులు వచ్చినప్పుడే అభివృద్ధి జరుగుతుంది. అప్పుడే ఏపీ అన్ని రంగాల్లో ముందుకు వెళ్తుంది. ఏపీ పోలీసులు అంటే ఒక బ్రాండ్. ఫ్యాక్షనిజం, నక్సలిజం, రౌడీయిజంను అణిచి వేయడంలో ఏపీ పోలీసులు ఎంతో పేరు తెచ్చుకున్నారు. పోలీస్ వ్యవస్థ అప్రమత్తంగా ఉండాలి. సిద్ధాంతం పేరుతో, ఆధిపత్యం కోసం, డబ్బుల కోసం నేరాలు చేసే వారు ఉన్నారు. ఇలాంటి నేరాలకు అడ్డుకట్ట పడాలి. నేరాల తీరు మారుతోంది. క్రిమినల్స్ అప్ డేట్ అవుతున్నారు. వారి ఆట కట్టించాలంటే పోలీసు శాఖ కూడా అప్డేట్ అయి ఉండాలి. అందుకే సాంకేతికంగా పోలీసు శాఖను బలోపేతం చేస్తున్నాం. సీసీ టీవీ కెమెరాలు, డ్రోన్లు, ఫోన్ సిగ్నల్స్, గూగుల్ టేకవుట్... ఇలా టెక్నాలజీని విస్తృతంగా

## భీమవరం డి.ఎస్.పి జయసూర్య వ్యవహార శైలి పై పవన్ సీరియస్

### భీమవరం ఎస్పీతో చర్చించిన ఉప ముఖ్యమంత్రి



అమరావతి,అక్టోబర్ 21(వుదయం ప్రతినిధి):పశ్చిమగోదావరి జిల్లా భీమవరం డిఎస్పి జయ సూర్య వ్యవహారాలపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సీరియస్ అయ్యారు. జయసూర్య వ్యవహార శైలిపై పవన్ కళ్యాణ్ కు పలు ఫిర్యాదులు అందాయి. భీమవరం డిఎస్పి పరిధిలో పేకాట శిబిరాలు పెరిగిపోయాయని, సివిల్ వివాదాల్లో జయ సూర్య ఎక్కువగా జోక్యం చేసుకుంటున్నారని ఫిర్యాదులు వచ్చాయి. వాటిలో కొందరి పక్షం వహిస్తూ ఆమ్యామ్యాలు తీసుకుంటూ పైగా కూటమి ప్రభుత్వం నేతల పేర్లు వాడుతున్నారని ఫిర్యాదులు పవన్ దృష్టికి వచ్చాయి. ఈ విషయాలపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంగళవారం మధ్యాహ్నం పశ్చిమగోదావరి జిల్లా ఎస్పీ అస్మితో మాట్లాడారు. తన దృష్టికి వచ్చిన ఫిర్యాదులను ఎస్పీతో ప్రస్తావించి డిఎస్పీ వ్యవహార శైలిపై నివేదికను పంపించాలని ఆదేశించారు . అసాంఘిక వ్యవహారాలకు డీఎస్పీ స్థాయి అధికారి అండగా ఉండటాన్ని తీవ్రంగా పరిగణించాలని, అలాగే పోలీసులు సివిల్ వివాదాల్లో తలదూర్చకుండా చూడాలని ఎస్పీకి పవన్ స్పష్టం చేసినట్లు తెలిసింది. ఈ తరహా వ్యవహారాలను కూటమి ప్రభుత్వం ఉపేక్షించదనే విషయాన్ని పోలీసులకు తెలియజేయాలని కోరారు. ప్రజలందరినీ సమదృష్టితో చూసి శాంతి భద్రతలను పరిరక్షించాలని ఎస్పీకి దిశా నిర్దేశం చేశారు. భీమవరం డిఎస్పి జై సూర్య పై వచ్చిన ఆరోపణలను రాష్ట్ర హోం శాఖ మంత్రి కి, డీజీపీ కి తెలియజేయాలని తన కార్యాలయ అధికారులను ఆదేశించారు.

## సుందర్ పిచాయ్ భారత్‌ను ఎంచుకున్నారు: నారా లోకేశ్

అమరావతి,అక్టోబర్ 21(వుదయం ప్రతినిధి): ఐటీ దిగ్గజ సంస్థ గూగుల్ 15 బిలియన్ డాలర్లతో ఏపీలో ఏఐ డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించిన నేపథ్యంలో తమిళనాడు శాసనసభలో చర్చ జరిగిన సంగతి తెలిసిందే. తమిళనాడుకి చెందిన సుందర్ పిచాయ్ సీఈవోగా ఉన్న గూగుల్‌ను రాష్ట్రానికి తీసుకొచ్చేందుకు ప్రభుత్వం ఎందుకు ప్రయత్నించలేదని ప్రతిపక్షనేత ఒకరు ప్రశ్నించారు. ఈ వ్యవహారంపై ఏపీ ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ ఎక్స్ వేదికగా స్పందించారు. ‘ఆయన భారత్‌ను ఎంచుకున్నారు’ అని పోస్టు చేశారు. గూగుల్ ఏఐ హబ్ అంశాన్ని డీఎంకే, ఏఐఏడీఎంకే రాజకీయం చేస్తున్న నేపథ్యంలో ఆయన ఈ విధంగా స్పందించారు. రాష్ట్రాల మధ్య విభేదాలు సృష్టించవద్దంటూ పరోక్షంగా హితవు పలికారు.

## ప్రధాన మురికి నీటి కాలువ రియల్ వ్యాపారులకు దారాదత్తం..!

- రోడ్లపై మురికి నీరు ప్రవహిస్తున్నదంతో అనారోగ్యం ప్రజల దత్తం.
- రహదారుల భవనముల శాఖ అధికారులు మరియు పురపాలక సంఘం అధికారుల పనితీరుపై ప్రజలు పెదవి విరుపు.





నాయుడుపేట,అక్టోబర్ 21(వుదయం ప్రతినిధి):రహదారుల భవనముల శాఖ స్థలమును రియల్ వ్యాపారులకు అధికారులు ధారా దత్తం చేయడంతో ఆ స్థలములో వెళ్ళే ప్రధాన మురికినీటి కాలువలో మురికి నీరు బయటకు వెళ్లకపోవడంతో రోడ్లపై ఎక్కడికక్కడ మురికి నీటి కాలువలు పొంగి పొర్లుతూ తద్వారా వచ్చే అనారోగ్యాలను ప్రజలకు దత్తం చేస్తున్న వైనం తిరుపతి జిల్లా నాయుడుపేట పురపాలక సంఘంలో చోటు చేసుకుంటుంది. నాయుడుపేట పురపాలక సంఘంలోని మురికి నీరు ఎక్కువ శాతం వెల్కమ్ కూడలి ప్రాంతం నుంచి ఆర్టీసీ బస్టాండ్ మీదుగా బయట ప్రాంతానికి ప్రధాన మురికి నీటి కాలువ ద్వారా వెళుతుంది. అయితే ఈ ప్రధాన మురికి నీటి కాలువను రియల్ వ్యాపారులు కబ్జా చేసి మూసివేయడంతో పట్టణంలోని మురికి నీరంతా రోడ్లపై ప్రవహిస్తూ విలయతాండవం చేస్తుంది. ఈ నేపథ్యంలో మురికి

## హంగులతో ప్రభుత్వ వైద్యశాల

నెల్లూరు ,అక్టోబర్ 21(వుదయం ప్రతినిధి): నెల్లూరు జిల్లా కావలిలో ఏరియా ప్రభుత్వ వైద్యశాల అన్ని హంగులతో అధరహో అనిపిస్తున్న వైనం కనిపిస్తుంది., సేకరించిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఈ వైద్యశాల నిత్యం రోగులతో కిటకిటలాడుతూ కనిపిస్తుంది. జిల్లాలోనే రెండవ ప్రధాన పట్టణంగా విరాజిల్లుతున్న కావలి మున్సిపాలిటీ పరిధిలోని ఈ ఏరియా ప్రభుత్వ వైద్యశాల చుట్టుపక్కల 18 మండలాలకు చెందిన ప్రజలకు వైద్యం అందించే పరిస్తితి. దానికి అనువైన ప్రాంతంగా విరాజిల్లుతుంది. ఈ వైద్యశాల నిత్యం ఎమర్జెన్సీ కేసులతో కిటకిటలాడుతుంది. జాతీయ రహదారికి ప్రక్కనే ఉండే ప్రాంతం కావడంతో రోగులు, ఎమర్జెన్సీ కేసులు ఎక్కువగా వస్తున్నారు. ఇటీవల కాలంలో ఈ వైద్యశాలకు ప్రభుత్వం మెరుగైన అంగులు ఏర్పాటు చేయటంతో అన్ని విధాల ప్రజలకు వైద్యం పొందాలని కోరికతో పరుగులు తీస్తున్న వైనం కనిపిస్తుంది. కావలి ఏరియా వైద్యశాల పనితీరును పరిశీలిస్తే ఇటీవల కాలంలో దాదాపు 15 కోట్లతో ప్రభుత్వం నూతన బిల్డింగులను ఏర్పాటు చేసి కాంక్రీట్ సీసీ రోడ్లు, డ్రైనేజీలతో నూతన వరవడితో కనిపిస్తూ ప్రజలను ఆకర్షింప చేస్తుంది.



- నిత్యం రోగులతో కిటకిటలాడుతున్న వైనం
- 18 మండలాలకు నెలవై ఉన్న వైనం
- ఎమర్జెన్సీ కేసులతో నిత్యం కిటకిట
- వైద్యులు, సిబ్బంది కొరత వెక్కిరింపు
- ప్రభుత్వం, పాలకులు దృష్టి పెడితే మంచి సేవలు

12 లో

## మాలేపాటి సుబ్బానాయుడు, భానుచందర్ లకు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే



కావలి ,అక్టోబర్ 21(వుదయం ప్రతినిధి): కావలి ఏరియా హాస్పిటల్ దగ్గర టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఏపీ ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మాలేపాటి సుబ్బనాయుడుకి, అలాగే తెలుగుదేశం పార్టీ దగదర్తి మండల యువ నాయకుడు, మృధుస్వభావి, మాలేపాటి భానుచందర్ ల చిత్రపటానికి కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి సోమవారం ఘన నివాళి అర్పించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,
కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో జవాన్ మృతి

### ఆరుగురు జవాన్ లకు తీవ్ర గాయాలు



చింతూరు,అక్టోబర్ 21(వుదయం ప్రతినిధి): అల్లూరి సీతారామ రాజు జిల్లా చింతూరు మండలం గొర్లగూడెం గ్రామం వద్ద ఇనోవా వాహనం కల్వర్టుని ఢీకొని జవాన్ మృతి చెందగా ఆరుగురు జవాన్లకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన మంగళవారం తెల్లవారుజామున జాతీయ రహదారి 30 పై ఈ ప్రమాదం చోటుచేసుకుంది.

ఒరిస్సా రాష్ట్రం బలిమెల లోని బిఎస్ఎఫ్ 142 బెటాలియన్లు విధులు నిర్వహిస్తున్న ఉత్తరప్రదేశ్ రాష్ట్రం గోమిటి నగర్ చెందిన గౌరవ కుమార్ పాండే (43) మృతి చెందగా మరో ఆరుగురు జవాన్లకు తీవ్ర గాయాలు అయ్యాయి గాయాలపాలైన జవాన్లను చింతూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రధమ చికిత్స నిర్వహించారు అనంతరం మెరుగైన వైద్యం కోసం భద్రాచలం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. దీంతో చింతూరు పోలీసులు కేసు నమోదు చేసి ప్రమాదం గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు.

# అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివి

■ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా



నెల్లూరు, అక్టోబర్ 21, వుదయం న్యూస్:ప్రజాస్వామ్య పరిరక్షణ, ప్రజల భద్రతే లక్ష్యంగా విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివి అని, వారి కుటుంబాలకు యావత్ భారతదేశం తోడుగా ఉన్నామని తెలియజేసే మహత్తరమైన రోజే పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవమని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల పేర్కొన్నారు.మంగళవారం నెల్లూరు పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ లో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని జిల్లా ఎస్పీ డాక్టర్ అజిత వేజెండ్ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత సంస్మరణ స్థూపం వద్ద విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసులకు జిల్లా కలెక్టర్, ఎస్పీ, అమరవీరుల కుటుంబసభ్యులు పోలీసు లాంఛనాలతో ఘన నివాళి అర్పించారు. అనంతరం వారి కుటుంబాలకు ప్రభుత్వం తరఫున చెక్కులు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 1959వ సంవత్సరము అక్టోబరు 21వ తేదీ జమ్మూ కాశ్మీర్‌లోని హిమాలయ పర్వత శ్రేణుల్లో మనదేశ సరిహద్దు అయిన లడాక్ భూ భాగంలోకి చైనా దురాక్రమణకు పాల్పడిన సమయంలో వీరోచితంగా పోరాడి అసువులు బాసిన వీర జవాన్లకు నివాళిగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 21 న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. 2024 సెప్టెంబర్ 1 నుండి 2025 అక్టోబర్ 1 వరకు దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో 191 మంది పోలీసులు ప్రాణత్యాగం చేశారని, మన నెల్లూరు జిల్లాలో కూడా 10 మంది పోలీసు సిబ్బంది విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించారన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు పణంగా పెట్టిన పోలీస్ సిబ్బందికి తమ ప్రగాఢ నివాళి అర్పిస్తున్నామన్నారు. దేశం కోసం పోలీసు అధికారులు చేసిన త్యాగాలు ఎప్పటికీ మరవలేనివని, వారు మన సమాజంలో ధైర్యం, సేవాభావం, నిబద్ధతలకు ప్రతీకలన్నారు. వారి కుటుంబాలకు మద్దతుగా, అండగా నిలబడటం మనందరి కర్తవ్యంగా భావించాలని, అదే వారిపట్ల మనం చూపగల అత్యున్నత నివాళిగా కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ డాక్టర్ అజిత వేజెండ్ల మాట్లాడుతూ:దేశం స్వేచ్ఛగా, స్వాతంత్ర్యంగా ఉండడానికి పోలీసుల విరోచిత పోరాటాలే కారణమన్నారు. దేశ సరిహద్దుల్లో మనందరి భద్రత కోసం పోలీసు జవాన్లు అహర్నిశలు పహారా కాస్తూ, తమ జీవితాలను పోలీసులు పణంగా పెడుతున్నట్లు ఎస్పీ చెప్పారు. దేశ భద్రతతోనే దేశ అభివృద్ధి సాధ్యమన్న ఎస్పీ, దేశరక్షణ కోసం విధి నిర్వహణలో అమరులైన పోలీసులకు ఘననివాళులర్పిస్తున్నట్లు చెప్పారు. పోలీసు అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం తరపున ఎప్పుడూ భరోసా ఉంటామని ఆమె స్పష్టం చేశారు. అనంతరం ఎంటివో ఆర్ఐ హరిబాబు ఆధ్వర్యంలో పోలీసులు తమ కవాతు ద్వారా అమరవీరులకు నివాళులర్పించగా, కలెక్టర్, ఎస్పీ, పోలీసు ఉన్నతాధికారులు గౌరవ వందనం చేశారు. అనంతరం కేవీఆర్ పెట్రోలు బంకు వరకు నిర్వహించిన ర్యాలీ, మానవహారంలో ఎస్పీ, కలెక్టర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ సౌజన్య, డిఎస్పీలు ఘట్టమనేని శ్రీనివాసరావు, శ్రీనివాసరావు, శ్రీధర్, వేణుగోపాల్, రామారావు, చంద్రమోహన్, ఏవో చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# క్యాసి నో టూర్ కేరాఫ్ అడ్రస్ గా ప్రొద్దుటూరు పట్టణం

- ♦ అసాంఘిక కార్యకలాపాలకు కేరాఫ్ అడ్రస్ గా ప్రొద్దుటూరు పట్టణం
- ♦ నకిలీ మద్యం రూపంలో పేదవారికి విషయం ఇస్తున్నారు
- ♦ పేదవారి జీవితాల రక్తాన్ని త్రాగుతున్నారు
- ♦ వైయస్సార్సీపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



ప్రొద్దుటూరు, అక్టోబర్ 21, (వుదయం ప్రతినిధి) స్థానిక ప్రొద్దుటూరు పట్టణం మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్రెడ్డి నివాసము నందు మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మట్కా జూదం అసాంఘిక కార్యకలాపాలు ఎప్పటినుంచో జరుగుతున్నాయని మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి తెలియజేశారు. అంతేకాకుండా టిడిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎమ్మెల్యే నంద్యాల వరదరాల రెడ్డి, నంద్యాల కొండారెడ్డి, టిడిపి కౌన్సిలర్లు, నాయకుల అండ దండాలతో ప్రొద్దుటూరులో జరుగుతున్న అసంఘిక కార్యకలాపాలలో నూతన వరువడి క్యాష్ నో టూర్ అని తెలియజేస్తూ ప్రొద్దుటూరు టిడిపి వారితో కడప నుంచి గోవాలో ఈనెల 23,24,25,26 క్యాసి నో టూర్ కోసం ఫ్లైట్లు బుక్ చేశారని ఆయన అన్నారు. ప్రొద్దుటూరు నియోజకవర్గంలో ఉన్నటువంటి ధనవంతులకు సంబంధించిన వారి కోసం అల్లరి కోసం గోవాలో ఈ క్యాసి నో టూర్ లో ఏర్పాటు చేశారు. ప్రభుత్వంలో ఉన్నప్పుడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా చెప్తున్నాను అంటూ పోలీసులు సమర్ధవంతులు కాదు అని తెలియజేస్తూ యువతను పాడు చేసేది పోలీసులు కాదు అంటూ కేవలం టిడిపి వారే అని ఆయన మండిపడ్డారు. మళ్లీ అసెంబ్లీలో ఎమ్మెల్యే నంద్యాల రెడ్డి అసాంఘిక కార్యకలాపాల గురించి మాట్లాడటం సరికాదని అన్నారు. పోలీసులు బాధ్యతగా చేయకుండా చేసేది టిడిపి ప్రభుత్వం అని అన్నారు. టిడిపి ప్రభుత్వం చేసే తప్పు దేశంలో ఉండే యువతను చెడగొడుతున్నారు అంటూ ప్రొద్దుటూరు నియోజకవర్గంలో చేసే అసాంఘిక కార్యకలాపాలు చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కడప జిల్లా ఎస్పీకి విశ్వసిస్తున్నానని వైయస్సార్సీపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు. ప్రొద్దుటూరు నియోజకవర్గంలో కొంతమంది టిడిపి ప్రభుత్వానికి చెందినవారు అవినీతి చేస్తున్నారని తెలియజేస్తూ ప్రొద్దుటూరు నియోజకవర్గంలో ఎక్కువ బంగ్యాకు దొరుకుతుందని అన్నారు. 25,26, సంవత్సరాలు కలిగిన యువత ఈ బంగ్యాకు త్రాగుతే వివాహానికి పనికి రాకుండా చెడిపోతారని అన్నారు. ప్రొద్దుటూరు నియోజకవర్గం నుంచి క్యాసి నో టూర్,జూదం మెల్లి మెల్లిగా కడప జిల్లా, ఆళ్లగడ్డ, అంతేకాకుండా రాష్ట్రం మొత్తం వ్యాప్తి చెందుతుందని తెలియజేశారు. టిడిపి ప్రభుత్వం వారు వ్యాపారస్తుల మీద టార్గెట్ చేస్తున్నారని అన్నారు. గోవా కి వెళ్ళినాక జూదం ఒక్కటే కాదు వ్యభిచారం, త్రాగుడు, పబ్బులు అన్ని అసాంఘిక కార్యకలాపాలు క్యాష్ నో టూర్ నిర్వహించిన వారు జరిపిస్తారు. అంతేకాకుండా ప్రొద్దుటూరు పట్టణం అక్రమ బియ్యం వ్యాపారానికి కేంద్రమని అంటూ అక్రమ బియ్యం వ్యాపారం మీ టిడిపి ప్రభుత్వం వారే 3 వార్డుకు చెందిన రామాంజనేయులు మరికొందరు చేస్తున్నారని అన్నారు. అంతేకాకుండా ఫ్రీ ఇసుక అని చెరువులలో, నదులలో జెసిబి లు ఇట్టి తవ్విస్తారా అని ప్రశ్నించారు. చెరువులలో జెసిబిలు పెట్టి తవ్వితే ప్రజలకి నీరు లేకుండా చేస్తుంటే రెవెన్యూ అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. అంతేకాకుండా నకిలీ మద్యం రూపంలో పేదవారికి విషం ఇస్తున్నారని అంటూ పేదవారి జీవితాల రక్తాన్ని తాగుతున్నారని మండిపడ్డారు. ప్రొద్దుటూరు నియోజకవర్గంలో మట్కా జూదం అసాంఘిక కార్యకలాపాలు మళ్లీ మొదలైనయి అని తెలియజేశారు. నేను చెప్పమంటే జూదం ఆడే వారి గురించి స్వయాన వచ్చి కడప జిల్లా ఎస్పీకి తెలియజేస్తాను అని అన్నారు. ఆ తరువాత మీరు విచారించుకోండి అని అన్నారు. ఈ సంవత్సరం కాలంలో బియ్యం జూదం మట్కా అసాంఘిక కార్యకలాపాలు మరీ ఎక్కువగా అయ్యాయని అన్నారు. ఇప్పుడు కొత్తగా క్యాష్ నో మొదలైందని అన్నారు. ప్రజలను మీ టిడిపి ప్రభుత్వం ఏం చేయాలని అనుకుంటున్నారని మండిపడ్డారు. కొందరు సుద్దపూసే మాటలు గత రోజులలో చెప్పారు కదా ఇప్పుడు ఏమైందని ప్రశ్నించారు. క్యాష్ నో టూర్ కేరాఫ్ అడ్రస్ ప్రొద్దుటూరు నియోజకవర్గం అని అన్నారు. అంతేకాకుండా మంగతై అక్రమ బియ్యం, నకిలీ మద్యం, అక్రమ ఇసుక, క్రికెట్ బెట్టింగ్ మొదలైనవి కూడా కేరాఫ్ అడ్రస్ గా ప్రొద్దుటూరు నియోజకవర్గం అని తెలియజేశారు. గత కాలంలో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి నేను ఎమ్మెల్యేను అవుతే అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపుతా అన్నావు కదా ఇప్పుడు ఏమైందని మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి ప్రశ్నిస్తూ ఉక్కు పాదం వద్దు కానీ మాములు పాదం అన్న మోపు అని అన్నారు. పోలీసులు అంటే గౌరవము ఉంది కానీ టిడిపి ప్రభుత్వానికి లోబడి చేస్తున్నారు. కానీ ప్రజలు మాత్రం నష్టపోతున్నారని అన్నారు. నిజాయితీగా పనిచేయండి వారి ప్రభుత్వానికి లోబడకుండా పని చేయండి అని తెలియజేశారు. ప్రొద్దుటూరు నియోజకవర్గంలో ఉన్న యువతని సర్వనాశనం చేస్తున్నారని టిడిపి ప్రభుత్వం పై మండిపడ్డారు. మా టిడిపి ప్రభుత్వం, మేము నిజాయితీపరులము అని ఎస్పీకి చెప్పండి అని అన్నారు.అలాంటి పోలీసుల మీద నెపం వేసేది మీ టిడిపి ప్రభుత్వం వారే అని అన్నారు. ఈ పాపపు పనులు చేస్తూ ఉండేది టిడిపి ప్రభుత్వం వారే అంటూ పోలీస్ వ్యవస్థ టిడిపి ప్రభుత్వానికి లోబడి చూస్తూ ఉన్నారని అన్నారు. అంతేకాకుండా ఈ నెల 23,24,25,26 తేదీలలో 100 మంది పైగా క్యాష్ నో గోవా ట్రిప్పుకు పోతున్నారని కడప జిల్లా ఎస్పీకి పోలీసులకి వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి విజ్ఞప్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, వరకుటి ఓబుల్ రెడ్డి,గుర్రం లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రగుంట్ల పోలీస్ స్టేషన్ లో సమాజ శాంతి పోలీస్ త్యాగం.

అమరవీరులకు ఘన నివాళులు.యర్రగుంట్ల అక్టోబర్ 21(వుదయం ప్రతినిధి) పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా విధి నిర్వహణలో వీరమరణం పొందిన పోలీస్ సిబ్బందికి యర్రగుంట్ల పోలీస్ స్టేషన్ లో నివాళులు అర్పించారు.దేశ భద్రత, ప్రజా శాంతి కోసం విధి నిర్వహణలో ప్రాణాలను అర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా రెండు నిమిషాల మౌనం పాటించి వారికి గౌరవ నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో యర్రగుంట్ల సీఐ విశ్వనాథ రెడ్డి, ఎస్ఐ నాగ మురళీ సిబ్బంది పాల్గొన్నరు.

# పెనుగంచిప్రోలు లో జిల్లా కలెక్టర్ లక్ష్మీశ పర్యటన

- ♦ వైరల్ ఇన్ఫెక్షన్ సోకిన బాలికను పరామర్శించిన కలెక్టర్
- ♦ ప్రభుత్వ వైద్యశాల ,మంచినీటి సరఫరా పరిశీలన

జగ్గయ్యపేట అక్టోబర్ 21 వు ద యం న్యూస్ జగ్గయ్యపేట నియోజకవర్గ పెనుగంచిప్రోలు లో జిల్లా కలెక్టర్ లక్ష్మీశా మంగళవారం ఆకస్మికంగా పర్యటించారు.పెనుగంచిప్రోలు ఇటీవల చిన్నారి గీత సహస్ర కు వైరల్ ఇన్ఫెక్షన్ సోకి అస్వస్థతకు గురైన విషయం విధితమే. చికిత్స పూర్తి చేసుకొని ఇంటికి చేరిన బాలిక గీత సహస్ర ఇంటికి వెళ్లిన జిల్లా కలెక్టర్ లక్ష్మీశా బాలిక ను పరామర్శించి తల్లిదండ్రులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పెనుగంచిప్రోలు మంచినీటి సరఫరా వ్యవస్థను ,నీటి ట్యాంకును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో ఇప్పటికే ప్రత్యేక బృందాలు రెండు దఫాలుగా ఇంటింటి సర్వే పూర్తి చేశాయని వైద్యాధికారులు మరో 24 గంటల పాటు గ్రామాల్లో ప్రత్యేక సర్వే నిర్వహిస్తారని అన్నారు. కొందరు చిన్న సమస్యను అవగాహన లేమితో సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం చేస్తున్నారని దీన్ని చూసి కలవరపాటుకు గురి కావద్దని అన్నారు. అన్ని శాఖలజిల్లా స్థాయి అధికారులు సమన్వయంతో పని చేస్తున్నారని ఎవరైనా అధికారులు స్పందించకుంటే తనకు సమాచారం ఇవ్వాలని అన్నారు. గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాలను మరింత విస్తృతం చేయనున్నట్లు తెలిపారు. ప్రైవేట్ ఖాళీ స్థలాల్లో ఇష్టానుసారం చెత్త వేయటం, కంపచెట్లు పెరగకుండా చేసుకోవాలని అన్నారు. ఆ య స్థలాల యజమానులకు గ్రామపంచాయతీ ద్వారా నోటీసులు అందిస్తున్నట్లు తెలిపారు. పెనుగంచిప్రోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ లక్ష్మీస్ తనిఖీ చేశారు వివిధ అనారోగ్య సమస్యలతో ఆసుపత్రి చికిత్స పొందుతున్న పలువు రోగులను పలకరించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఎంపీడీవో కార్యాలయంలో సమీక్ష సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ లక్ష్మీశా పెనుగంచిప్రోలు మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు మండలానికి సంబంధించిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు ఈ నెల 23న కేంద్ర అధికారుల బృందం పెనుగంచిప్రోలు మండలంలో పర్యటించ నున్నదని తెలిపారు. ఆకాంక్షిత బ్లాక్ కార్యక్రమం కింద మండలంలో చేపట్టిన చర్యలు ఇచ్చిన ఫలితాలను ఈ బృందం పరిశీలించనట్లు జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమం లో ఆర్డీవో బాలకృష్ణ, డి ఎం హెచ్ ఓ ఎం సుహాసిని గ్రామ సర్పంచ్ వేల్పుల పద్మావతి, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. పెనుగంచిప్రోలు తిరుపతమ్మ అమ్మవారిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ లక్ష్మీశా పెనుగంచిప్రోలు పర్యటన సందర్భంగా ప్రఖ్యాత పుణ్యక్షేత్రం పెనుగంచిప్రోలు శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయాన్ని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ సందర్శించుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన అనంతరం పండితులు ఆశీర్వచనాలను అందించారు.

## 20 అంశాల కార్యక్రమ అమలు కమిటీ ఛైర్మన్ లంక దినకర్ జిల్లాకు రాక

జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా



నెల్లూరు, అక్టోబర్ 21, వుదయం న్యూస్: 20 అంశాల కార్యక్రమ అమలు కమిటీ ఛైర్మన్ లంకా దినకర్ ఈనెల 24న జిల్లాకు రానున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 24న ఉదయం 3.30 గంటలకు సింహపురి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలులో బయలుదేరి ఉదయం 7.08 గంటలకు నెల్లూరుకు చేరుకొని గెస్ట్ హౌస్‌లో విశ్రాంతి తీసుకుంటారు. మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 4.00 వరకు స్థానిక కలెక్టర్ కార్యాలయంలో కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో అమలవుతున్న ఆరోగ్య, విద్య రంగాలకు సంబంధించిన ప్రత్యేక పథకాల అమలు అమృత్ పథకం, జల్ జీవన్ మిషన్,ప్రధాన్ మంత్రి సూర్య ఘర్, పీఎం కుసుమ్ పథకాల పురోగతి తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతారు.

# ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ ఆరోవ రోజు యువత నైపుణ్యం



కడప అక్టోబర్ 21 వుదయం న్యూస్ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థినీ విద్యార్థులతో ఆరవ రోజు యువత నైపుణ్యం నైపుణ్యం పైన విద్యార్థిని విద్యార్థులు రైల్వే కాలనీలోని మేరీ నగరం కాలనీవాసులకు అవగాహన కల్పించడం జరిగినదని ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ చెప్పలి రాజారావు తెలిపారు. మంగళవారం సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూత్ ఎంపవర్మెంట్ అంటే యువతకు ఆత్మవిశ్వాసం జ్ఞానం నైపుణ్యం అవకాశాలు కల్పించి వారి సమాజం అభివృద్ధికి దోహదపడే శక్తివంతులుగా తయారు చేయడం యువత దేశ భవిష్యత్తు కాబట్టి వారికి సరైన విద్య ఉపాధి నాయకత్వం నిర్ణయ అధికారంలో భాగస్వామ్యం అవసరం సామాజిక ఆర్థిక రాజకీయ రంగాలలో చురుగ్గా పాల్గొని యువత స్ఫూర్తి అవకాశాలను మార్గదర్శనం ఇస్తే వారు దేశాభివృద్ధికి ప్రధాన శక్తిగా మారగలరన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థినీ విద్యార్థులు మేరీ నగర్ ప్రజలు పాల్గొన్నారు.

# ఇస్కాన్ ఆధ్వర్యంలో నేడు గోవర్ధనగిరి పూజ



ప్రొద్దుటూరు, అక్టోబర్ 21, (వుదయం ప్రతినిధి) స్థానిక కొర్రపాడు రోడ్డులోని రిలయన్స్ మార్ట్ సమీపంలోని ఇస్కాన్ కేంద్రంలో బుధవారం గోవర్ధనగిరి పూజ, శ్రీకృష్ణుని గోవర్ధన లీలా వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఇస్కాన్ ప్రతినిధి నిరంజన్ గోవిందదాస్ తెలిపారు. మంగళవారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గోవర్ధన గిరి పూజలో భాగంగా నేడు వేకువజామున మంళహారతి మంత్ర జపం, గురు పూజ, గోవర్ధన లీలా శ్రవణం, హరినామ సంకీర్తన, శ్రీకృష్ణబలరాముల విగ్రహాలకు ప్రత్యేక పూజలు, హారతి, గోవర్ధన గిరి ప్రదక్షణ, మధ్యాహ్నం 2 వేల మంది భక్తులకు అన్నప్రసాద వినియోగం ఉంటుందని వివరించారు. శ్రీకృష్ణుడు గోవర్ధన పర్వతాన్ని తన చిటికెన వేలుపై ఎత్తిన విధంగా ప్రత్యేక సెట్టింగ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొనాలని ఆయన కోరారు. సమావేశంలో ఇస్కాన్ ప్రతినిధి వసుమన వెంకటేష్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

# వారు వస్తున్నారట...! విక్రయదారులు అన్ని సర్దుకోవాలట...!?

- ■ విత్తనాల సరఫరా దుకాణాల తనిఖీలు నామమాత్రం.
- ■ విజిలెన్స్ అధికారుల వ్యవహార శైలిపై పెదవి విరుస్తున్న రైతులు.



నాయుడుపేట, అక్టోబర్ 21, వు దయంన్యూస్: ఆ...! వాళ్ళు వస్తున్నారట...! మీ వద్ద ఉన్న రికార్డులను మరియు విత్తనాల వ్యవహారాలను అన్ని సరి చేసుకోండి అని ముందస్తు సమాచారం ఇస్తారట...! నామమాత్రంగా తనిఖీలు చేపట్టి వారి పని ముగించుకుని వెళతారట...! ఇలా విత్తన దుకాణాలను తనిఖీ చేసే విజిలెన్స్ అధికారుల పనితీరుపై రైతుల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్న విషయం తిరుపతి జిల్లా నాయుడుపేటలో చోటు చేసుకుంటుంది. నాయుడుపేటలో విత్తనాలు సరఫరా చేసే దుకాణాలలో వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి విజిలెన్స్ అధికారులు నామ మాత్రపు తనిఖీలు చేపడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. విత్తనాలు సరఫరా చేసే దుకాణాలలో నాణ్యత ప్రమాణాల విషయంలో నికార్సుగా వ్యవహరించాల్సిన విజిలెన్స్ అధికారులు నామ మాత్రపు తనిఖీలతో రైతుల నడ్డి విరుస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. గత సీజన్లో నాయుడుపేట పట్టణంలో ఓ దుకాణంలో విత్తనాలు కొనుగోలు చేసిన రైతులు పంట సక్రమంగా పండక పోవడంతో అనేక మంది రైతులు తీవ్రంగా నష్టపోయారనే వాదన వినిపిస్తుంది. నాయుడుపేట లోని విత్తనాలు దుకాణాలను తనిఖీలు చేసేందుకు వచ్చే విజిలెన్స్ అధికారులు ముందస్తు సమాచారంతోనే తనిఖీలు చేపడుతున్నారని అభియోగం బలంగా ఉంది. ఈ నేపథ్యంలోనే నామ మాత్రపు తనిఖీలు చేపట్టి మమా అనిపించుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. నాయుడుపేట పట్టణంలో ఉన్న విత్తనాలు సరఫరా చేసే దుకాణాలలో ఎక్కువ శాతం నాసిరకంగా ఉన్న విత్తనాలను విక్రయిస్తున్నారని రైతులు బాహాటంగా ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలో విత్తనాలు సరఫరా చేసే దుకాణాలను క్షుణ్ణంగా పరిశీలించాల్సిన విజిలెన్స్ అధికారులు నామమాత్రంగా తనిఖీ చేసి చేతులు దులుపుకుంటున్నారనే విమర్శలు ఉన్నాయి. ఈ తంతుకు వ్యవసాయ శాఖ అధికారులు ఆద్యం పోస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. తద్వారా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారనే చర్చ నడుస్తుంది. ఇకనైనా విజిలెన్స్ అధికారులు విత్తనాలు సరఫరా చేసే దుకాణాలను ముందస్తు సమాచారంతో కాకుండా ఆకస్మిక తనిఖీలు చేపట్టి నాశిరికమైన విత్తనాలు విక్రయించే దుకాణాదారులపై చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

# పాఠశాలలో విద్యలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి.

గూడూరు ఉప విద్యాశాఖ అధికారి సనత్ కుమార్.

నాయుడుపేట, అక్టోబర్ 21, వుదయంన్యూస్: ప్రభుత్వ పాఠశాలలో విద్యలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని గూడూరు ఉప విద్యాశాఖ అధికారి డి సనత్ కుమార్ సూచించారు. మంగళవారం తిరుపతి జిల్లా నాయుడుపేట మండలం మేనకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ప్రధానోపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులతో సమావేశమయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పదవ తరగతిలో అత్యధిక శాతం ఉత్తీర్ణత సాధించే దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. మధ్యాహ్న భోజనంలో నాణ్యతను విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందించాలని సూచించారు.

# జాతీయం – అంతర్జాతీయం

## బిహార్ ఎన్నికల్లో పోటీపై జేఎంఎం కీలక నిర్ణయం..



బిహార్: బిహార్ శాసనసభ ఎన్నికల్లో పోటీపై ఇండియా కూటమిలోని ఝార్ఖండ్ ముక్తి మోర్చా (జేఎంఎం) అనూహ్య నిర్ణయం తీసుకుంది. తాము బిహార్‌లో పోటీకి దూరంగా ఉంటామని హేమంత్ సోరెన్ నాయకత్వంలోని జేఎంఎం సోమవారం ప్రకటించింది.ఆరు స్థానాల్లో తాము ఒంటరిగా పోటీచేస్తామని ప్రకటించిన మర్నాడే ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. ఇండియా కూటమిలో మిత్రపక్షంగా ఉన్న జేఎంఎం. ఈ నిర్ణయానికి తేజస్వీ యాదవ్ నాయకత్వంలోని రాష్ట్రీయ జనతా దళ్( ఆర్జేడీ), కాంగ్రెస్ రాజకీయ కుట్ర కారణమని సంచలన వ్యాఖ్యలు చేసింది. ఝార్ఖండ్‌లో పొత్తులపై పునరాలోచిస్తామని, మహా కూటమిలో చీలిక విస్తృత పరిణామాలను కలిగిస్తుందని స్పష్టం చేసింది. అంతేకాదు, బిహార్‌లో తమకు సీట్లు దక్కకుండా చేశారని ఆరోపించింది. ఝార్ఖండ్‌లో కాంగ్రెస్, ఆర్జెడితో పొత్తులను తమ పార్టీ సమీక్షిస్తుందని, అవమానికి తగిన సమాధానం ఇస్తుందని జేఎంఎం సీనియర్ నేత సుదివ్య కుమార్ అన్నారు. "రాజకీయ కుట్రలో భాగంగా జేఎంఎం ఎన్నికల్లో పోటీ చేయకుండా అడ్డుకోవడం వెనుక ఆర్జెడి, కాంగ్రెస్ కుట్ర ఉంది.. దీనికి జేఎంఎం తగిన సమాధానం ఇస్తుంది.. ఆ పార్టీలతో పొత్తుపై పునరాలోచిస్తాం.. మాతో రాజకీయ ఆటలు ఆడుతున్నారు.. బిహార్‌లో మేము ఏ పార్టీకి మద్దతు ఇవ్వం... ఈ ఎన్నికల్లో జేఎంఎం భాగం కాకపోవడంతో మహాకూటమి తీవ్రంగా నష్టపోవడం ఖాయం' ఝూర?ండ్ పర్యాటక మంత్రి అయిన కుమార్ అన్నారు. తమను సంప్రదించకుండానే లాలూ ప్రసాద్ యాదవ్ తన అనుచరులకు సీట్లు కేటాయించడంతో ఆయన కుమారుడు తేజస్వీతో పాటు కాంగ్రెస్ సాక్ తిన్న సంగతి తెలిసిందే. కాగా, రెండు రోజుల కిందట చకాయ్, ధమ్దహా, కటోరియా, మనిహారి, జమై, పిర్పైంట్ స్థానాల్లో తాము పోటీచేస్తామని జేఎంఎం ప్రకటించింది. కాంగ్రెస్, ఆర్జేడీ మధ్య సీట్ల పంపకంపై ఏకాభిప్రాయం కుదరకపోవడంతో ఇరుపార్టీలు పోటీకి సిద్ధమైన నేపథ్యంలో జేఎంఎం ఈ ప్రకటన చేసింది. తత్ఫలితంగా కొన్ని స్థానాల్లో స్నేహపూర్వక పోటీ ఏర్పడే పరిస్థితి నెలకొంది. మరోవైపు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ముగియడానిక కొంది గంటల ముందు ఆర్జేడీ పార్టీ మొత్తం 145 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది.

## మమతా బెనర్జీ ప్రధాని అవుతారని అంటున్న టీఎంసీ నేత



కోల్‌కతా: పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ రాజకీయ భవిష్యత్తుపై తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కునాల్ ఘోష్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 2029లో ఆమె ప్రధానమంత్రి అవుతారని, ఒకవేళ అది జరగకపోతే పశ్చిమ బెంగాల్‌కు అత్యధిక కాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన జ్యోతి బసు రికార్డును బద్దలు కొడతారని జోస్యం చెప్పారు. ఆ తర్వాత మమత మేనల్లుడు అభిషేక్ బెనర్జీ ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహిస్తారని కూడా పేర్కొన్నారు.కాళీ పూజ, దీపావళి పర్వదినాల సందర్భంగా సోమవారం ఆయన సోషల్ మీడియా వేదికగా ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రతిపక్షాలను, పార్టీలోని కొందరు అసమ్మతివాదులను ఉద్దేశించి ఆయన ఈ పోస్ట్ చేశారు. "కొంతమంది అసూయపరులు, నిరాశలో ఉన్న నిందలు వేసేవారికి చెబుతున్నా. మమతా బెనర్జీ జ్యోతి బసు రికార్డును బద్దలు కొడతారు. ఆమె 2036 వరకు ముఖ్యమంత్రిగా కొనసాగుతారు. ఆ తర్వాత ఆమె ఆశీస్సులతో అభిషేక్ బెనర్జీ ముఖ్యమంత్రి అవుతారు" అని కునాల్ ఘోష్ తన 'ఎక్స్' ఖాతాలో స్పష్టం చేశారు.

## స్థిరపడిన భార్యకు భరణం ఇవ్వవలసిన అవసరంలేదు




న్యూఢిల్లీ: భరణం కేసులకు సంబంధించి ఢిల్లీ హైకోర్టు ఒక కీలకమైన తీర్పును వెలువరించింది. ఆర్థికంగా స్వతంత్రంగా, మంచి ఉద్యోగంలో స్థిరపడిన భార్యకు భర్త నుంచి శాశ్వత భరణం పొందే హక్కు లేదని స్పష్టం చేసింది. హిందూ వివాహ చట్టం ప్రకారం భరణం అనేది అవసరంలో ఉన్నవారికి అందించే ఒక సామాజిక న్యాయమని, అంతేకానీ ఆర్థికంగా సమాన స్థాయికి రావడానికి లేదా మరింత సుసంపన్నం కావడానికి కాదని తేల్చి చెప్పింది.ఓ విడాకుల కేసు విచారణ సందర్భంగా జస్టిస్ అనిల్ క్షేత్రపాల్, జస్టిస్ హరీశ్ వైద్యనాథన్ శంకర్‌లతో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. ఈ కేసులో భర్త ఒక న్యాయవాది కాగా, భార్య ఇండియన్ రైల్వే ట్రాఫిక్ సర్వీస్ (ఐఆర్‌టీఎస్)లో గ్రూప్–ఏ అధికారిణి. వీరికి 2010 జనవరిలో వివాహం కాగా, కేవలం 14 నెలల్లోనే విడిపోయారు.తన భార్య తనను మానసికంగా, శారీరకంగా హింసించిందని, దూషణలతో కూడిన సందేశాలు పంపుతూ, సామాజికంగా అవమానించిందని ఆరోపిస్తూ భర్త ఫ్యామిలీ కోర్టును ఆశ్రయించాడు. ఈ ఆరోపణలను భార్య ఖండించింది. విచారణ జరిపిన ఫ్యామిలీ కోర్టు, భర్తపై భార్య క్రూరంగా ప్రవర్తించిందని నిర్ధారించి విడాకులు మంజూరు చేసింది. విడాకులకు అంగీకరించాలంటే రూ. 50 లక్షలు ఇవ్వాలని భార్య డిమాండ్ చేసినట్లు సాక్ష్యాధారాల ద్వారా రుజువైందని కోర్టు పేర్కొంది.ఫ్యామిలీ కోర్టు తీర్పును సవాల్ చేస్తూ భార్య హైకోర్టును ఆశ్రయించగా, ధర్మాసనం కింది కోర్టు తీర్పును సమర్థించింది. భార్యకు మంచి జీతంతో కూడిన ఉన్నత ప్రభుత్వ ఉద్యోగం ఉందని, ఆమె ఆర్థికంగా పూర్తిగా స్వతంత్రంగా ఉందని హైకోర్టు అభిప్రాయపడింది. వీరిద్దరూ కలిసి జీవించింది కొద్ది కాలమేనని, వారికి పిల్లలు కూడా లేరని గుర్తు చేసింది. ఆర్థికంగా అవసరం ఉందని నిరూపించే ఎలాంటి ఆధారాలు లేనందున, శాశ్వత భరణం కోరడాన్ని తిరస్కరిస్తున్నట్లు ధర్మాసనం స్పష్టం చేసింది. భర్తను, అతని తల్లిని దూషిస్తూ, అతను అక్రమ సంతానం అని నిందించడం మానసిక క్రూరత్వం కిందకే వస్తుందని కోర్టు పేర్కొంది.



## బహిరంగ ప్రదేశాల్లో బురఖా, నఖాబ్‌పై నిషేధం

బహిరంగ ప్రదేశాల్లో బురఖా, నఖాబ్ (ముస్లిం మహిళలు కప్పుకునే ముసుగు) ధరించడాన్ని పోర్చుగల్ ప్రభుత్వం నిషేధించింది. దీనికి సంబంధించిన బిల్లును పోర్చుగల్ పార్లమెంట్ ఆమోదించింది. సంప్రదాయ విలువలను పాటించే చెగా పార్టీ ఈ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టింది. బహిరంగ ప్రదేశాల్లో బురఖా, నఖాబ్ ధరిస్తే రూ.20,000 నుంచి నాలుగు లక్షల రూపాయల వరకూ జరిమానా విధిస్తారు. బురఖా ధరించాల్సిందిగా ఒత్తిడి చేస్తే మూడేండ్లు జైలు శిక్ష పడుతుంది. అయితే విమానాలు, మత ప్రదేశాలు, రాయబార కార్యాలయాల్లో బురఖా ధరించడాన్ని అనుమతిస్తారు. ఫ్రాన్స్, ఆస్ట్రియా, బెల్జియం, నెదర్లాండ్స్ వంటి యూరోపియన్ యూనియన్ దేశాల్లో ఇప్పటికే ఈ నిషేధం పూర్తిగానో లేదా పాక్షికంగానో అమలులో ఉంది. బిల్లుపై దేశాధ్యక్షుడు మార్సెలో రెబోలో డి సౌసా ఇంకా సంతకం చేయలేదు. ఆయన ఈ బిల్లును తిరస్కరించవచ్చు లేదా పరిశీలన కోసం న్యాయస్థానానికి నివేదించవచ్చు. బిల్లుపై పార్లమెంటులో చర్చ జరిగిన సందర్భంగా వామపక్ష మహిళా సభ్యులు దాన్ని వ్యతిరేకించారు. చెగా పార్టీ నేత ఆంద్రే వెంటురాతో వారు వాగ్వివాదానికి దిగారు. అయితే ఇతర పార్టీల మద్దతుతో బిల్లు ఆమోదం పొందింది.

## చైనాకి హెచ్చరికలు జారీచేసిన ట్రంప్

అమెరికా, చైనా మధ్య వాణిజ్య యుద్ధం మళ్లీ తీవ్రరూపం దాల్చింది. తమతో సరైన వాణిజ్య ఒప్పందం చేసుకోకపోతే చైనా ఉత్పత్తులపై టారిఫ్‌లను 155 శాతం వరకు పెంచాల్సి వస్తుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోమవారం తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ఈ వ్యాఖ్యలతో ఇరు దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు మరోసారి భగ్గుమన్నాయి.వైట్‌హౌస్‌లో ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్‌తో జరిగిన ద్వైపాక్షిక సమావేశం అనంతరం ట్రంప్ మీడియాతో మాట్లాడారు. "చైనా ఇప్పటివరకు మాతో చాలా గౌరవంగానే ఉంది. టారిఫ్‌ల రూపంలో మాకు భారీ మొత్తంలో డబ్బు చెల్లిస్తోంది. ప్రస్తుతం వారు 55 శాతం చెల్లిస్తున్నారు. ఒకవేళ నవంబర్ 1 లోపు మేం ఒక ఒప్పందానికి రాకపోతే, ఈ టారిఫ్‌లు 155 శాతానికి చేరే అవకాశం ఉంది" అని ట్రంప్ స్పష్టం చేశారు. గతంలో చాలా దేశాలు అమెరికాను తమ స్వార్థానికి వాడుకున్నాయని, కానీ ఆ రోజులు పోయాయని ఆయన వ్యాఖ్యానించారు.ఇప్పటికే చైనా నుంచి దిగుమతి అయ్యే ఉత్పత్తులపై అమెరికా 55 శాతం సుంకాలు విధిస్తోంది. దీనికి అదనంగా మరో 100 శాతం టారిఫ్‌లు, కీలకమైన సాఫ్ట్‌వేర్‌లపై ఎగుమతి ఆంక్షలు నవంబర్ 1 నుంచి అమలు చేయాలని ట్రంప్ యంత్రాంగం యోచిస్తున్నట్లు గతంలోనే వార్తలు వచ్చాయి. ఇప్పుడు ట్రంప్ వ్యాఖ్యలతో ఆ ప్రణాళికలకు మరింత బలం చేకూరింది. చైనా వాణిజ్య విధానాలపై తన వైఖరిని మరింత కఠినతరం చేయాలనే ట్రంప్ ఉద్దేశం ఈ హెచ్చరికలతో స్పష్టమైంది.

## ఉన్నతాధికారుల వేధింపులకు గురై ఓలా ఉద్యోగి ఆత్మహత్య

బెంగళూరు: ఉద్యోగి ఆత్మహత్య చేసుకున్న ఘటనలో ఓలా వ్యవస్థాపకుడు కమ్ సీఈఓ భవిష్ అగర్వాల్, సీనియర్ ఎగ్జిక్యూటివ్ సుబ్రత్ కుమార్ దాస్‌పై బెంగళూరు పోలీసులు కేసు నమోదు చేశారు.ఆత్మహత్యకు ప్రేరేపించిన ఆరోపణలపై ఈ కేసు నమోదైంది. 38 ఏళ్ల మృతుడు కె. అరవింద్ కార్యాలయంలో తనను వేధిస్తున్నారని ఆరోపిస్తూ 28 పేజీల మరణ వాంగ్మూలం రాశారు. అరవింద్ సోదరుడు అశ్విన్ కన్నన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, ఎఫ్ఐఆర్‌లో భవిష్ అగర్వాల్, ఓలాలో వెహికల్ హెూమోలాగేషన్స్ అండ్ రెగ్యులేషన్‌కు నాయకత్వం వహిస్తున్న సుబ్రత్ కుమార్ దాస్, మరికొందరిపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్ 108 కింద కేసు నమోదు చేశారు. అరవింద్ మరణం తర్వాత రూ. 17.46 లక్షల ఆర్థిక అవకతవకలను కూడా ఫిర్యాదులో ప్రస్తావించారు.ఈ విషాదం సెప్టెంబర్ 28న చోటుచేసుకుంది. అరవింద్ తన నివాసంలో విషం తాగడంతో, అతడిని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించామని, కానీ పరిస్థితి విషమించడంతో మృతి చెందాడని సమాచారం. ఆ తర్వాత అరవింద్ కుటుంబానికి మరణ వాంగ్మూలం లభ్యమైంది. అందులో ఉన్నతాధికారులు తనను వేధింపులకు గురి చేశారని ఆరోపించినట్లు తెలుస్తోంది.అరవింద్ బ్యాంకు ఖాతాకు జరిగిన కొన్ని నగదు బదిలీలకు సంబంధించి కంపెనీ హెచ్ఆర్ విభాగం స్పష్టమైన వివరణ ఇవ్వలేకపోయిందని ఆరోపణలు ఉన్నాయి.

## ఆసీస్ ప్రధాని సమక్షంలోనే రడ్‌పై అసహనం వ్యక్తం చేసిన ట్రంప్



అమెరికా అధ్యక్ష భవనం వైట్‌హౌస్‌లో జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ సమక్షంలోనే, అమెరికాలో ఆ దేశ రాయబారిగా ఉన్న కెవిన్ రడ్‌పై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన అసహనాన్ని తీవ్రస్థాయిలో వ్యక్తం చేశారు."నేను నిన్ను ఇష్టపడను. బహుశా ఎప్పటికీ ఇష్టపడకపోవచ్చు" అని ఆయన ముఖం మీదే చెప్పడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.సోమవారం వైట్‌హౌస్‌లో జలాంతర్గాముల ఒప్పందంపై చర్చించేందుకు ట్రంప్, ఆస్ట్రేలియా ప్రధాని అల్బనీస్ సమావేశమయ్యారు. ఈ భేటీ స్నేహపూర్వక వాతావరణంలో జరుగుతున్న సమయంలో, ఒక విలేకరి కెవిన్ రడ్‌ను ఉద్దేశించి ఒక ప్రశ్న అడిగారు. గతంలో రడ్ చేసిన విమర్శలపై మీరెలా భావిస్తున్నారని ట్రంప్‌ను ప్రశ్నించారు. దీనికి ట్రంప్ స్పందిస్తూ, "ఆయనెక్కడ ఇంకా మీ దగ్గరే పనిచేస్తున్నారా అని అల్బనీస్‌ను అడిగారు.ప్రధాని అల్బనీస్ ఇబ్బందిగా నవ్వుతూ ఎదురుగా కూర్చున్న రడ్‌ను చూపించారు. వెంటనే రడ్ వివరణ ఇచ్చేందుకు ప్రయత్నిస్తూ, "అధ్యక్షా, నేను ఈ పదవి చేపట్టక ముందు చేసిన వ్యాఖ్యలవి" అని చెప్పబోయారు. అయితే, ఆయన మాటలకు అడ్డు తగిలిన ట్రంప్, "నువ్వంటే నాకు ఇష్టం లేదు" అని ఘాటుగా బదులిచ్చారు. ఈ అనూహ్య పరిణామంతో అక్కడున్న అధికారులు ఒక్కసారిగా అవాక్కయ్యారు. కొందరు నవ్వడంతో, మరో విలేకరి వెంటనే వేరే ప్రశ్న అడిగి వాతావరణాన్ని తేలికపరిచే ప్రయత్నం చేశారు. కెవిన్ రడ్ గతంలో, ట్రంప్ అధికారంలో లేనప్పుడు, సోషల్ మీడియాలో ఆయనపై తీవ్ర విమర్శలు చేశారు. "చరిత్రలోనే అత్యంత విధ్వంసకర అధ్యక్షుడు" అని, "పశ్చిమ దేశాలకు ద్రోహి" అని రడ్ ఆరోపించారు. 2020 ఎన్నికల ఓటమి తర్వాత ట్రంప్ మద్దతుదారులు క్యాపిటల్‌పై దాడి చేసిన ఘటనను ప్రస్తావిస్తూ అమెరికా ప్రజాస్వామ్యాన్ని ట్రంప్ మంటగలుపుతున్నారని విమర్శించారు. అయితే, ట్రంప్ మళ్లీ అధ్యక్ష ఎన్నికల్లో గెలవగానే రడ్ ఆ పోస్టులను తొలగించారు.ఈ ఘటనపై ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రి పెన్నీ వాంగ్ స్పందిస్తూ, ట్రంప్ వ్యాఖ్యలను తేలిగ్గా తీసుకునే ప్రయత్నం చేశారు.

## లక్ష డాలర్ల హెచ్-1బీ ఫీజుపై స్పష్టతనిచ్చిన అమెరికా




హెచ్-1బీ వీసాలపై అమెరికా వెళ్లే విదేశీ వృత్తి నిపుణులకు భారీ ఊరట లభించింది. వివాదాస్పదంగా మారిన లక్ష డాలర్ల అప్లికేషన్ ఫీజుపై యూఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ హెూమ్‌ల్యాండ్ సెక్యూరిటీ కీలకమైన మార్గదర్శకాలను జారీ చేసింది.ఈ భారీ రుసుము నుంచి పలు వర్గాలకు మినహాయింపు ఇస్తున్నట్లు స్పష్టం చేసింది. ఈ నిర్ణయంతో ఇప్పటికే అమెరికాలో ఉన్న వేలాది మంది భారతీయ టెకీలు ఊపిరి పీల్చుకున్నారు.కొత్త మార్గదర్శకాల ప్రకారం, ఈ లక్ష డాలర్ల ఫీజు నిబంధన కేవలం అమెరికా బయట ఉండి, కొత్తగా హెచ్-1బీ వీసా కోసం దరఖాస్తు చేసుకునే వారికి మాత్రమే వర్తిస్తుంది. ఇప్పటికే హెచ్-1బీ వీసా కలిగి ఉన్నవారు అమెరికాలోకి ప్రవేశించడానికి గానీ, దేశం విడిచి వెళ్లడానికి గానీ ఎలాంటి అడ్డంకులు ఉండవని ప్రభుత్వం స్పష్టం చేసింది.అంతేకాకుండా అమెరికాలో ఉంటూనే ఇతర వీసా కేటగిరీల నుంచి హెచ్-1బీ వీసా స్టేటస్‌కు మారేవారికి ఈ ఫీజు నుంచి మినహాయింపునిచ్చారు. ఉదాహరణకు, ఎఫ్-1 విద్యార్థి వీసాపై ఉండి హెచ్-1బీకి మారాలనుకునే వారికి ఈ నిబంధన వర్తించదు. అలాగే, తమ వీసాను పొడిగించుకోవాలనుకునే వారికి, సవరణలు కోరుకునే వారికి, లేదా స్టేటస్ మార్చుకునే వారికి కూడా ఈ భారీ రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని హెూమ్‌ల్యాండ్ సెక్యూరిటీ విభాగం తన ప్రకటనలో పేర్కొంది. కొత్త దరఖాస్తుల కోసం ఆన్‌లైన్ పేమెంట్ లింక్‌ను కూడా అందుబాటులోకి తెచ్చింది.సెప్టెంబర్‌లో ట్రంప్ ప్రభుత్వం జారీ చేసిన ఈ ప్రకటనపై తీవ్ర గందరగోళం నెలకొంది. అమెరికన్లకే ఉద్యోగాలు దక్కాలనే ఉద్దేశంతో ఈ నిబంధన తెచ్చినట్లు ట్రంప్ అప్పట్లో తెలిపారు. అయితే, ఈ నిబంధన చట్టవిరుద్ధమని, అమెరికా వ్యాపారాలకు తీవ్ర నష్టం కలిగిస్తుందని ఆరోపిస్తూ దేశంలోని అతిపెద్ద వాణిజ్య సంస్థ 'యూఎస్ ఛాంబర్ ఆఫ్ కామర్స్' రెండు రోజుల క్రితమే ప్రభుత్వంపై దావా వేసింది. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం తాజాగా స్పష్టతను ఇచ్చింది. కాగా, 2024లో జారీ అయిన మొత్తం హెచ్-1బీ వీసాలలో 70 శాతానికి పైగా భారతీయులే పొందడం గమనార్హం.

## రష్యా గ్యాస్ ప్లాంట్‌పై ఉక్రెయిన్ దాడి



రష్యాలోని ఓరెన్‌బర్గ్ ప్రాంతాంలోని అతిపెద్ద గ్యాస్ ప్రాసెసింగ్ ప్లాంట్‌ను లక్ష్యంగా చేసుకొని ఉక్రెయిన్ డ్రోన్లు విరుచుకుపడ్డాయి. కీవ్‌కు తూర్పు వైపు 1,700 కిలోమీటర్ల దూరం చొచ్చుకొచ్చి మరీ ఈ దాడి చేయడం గమనార్హం. ఉక్రెయిన్ దీర్ఘశ్రేణి దాడులశక్తిని గణనీయంగా పెంచుకొన్నదనడానికి ఈ దాడి ఉదాహరణగా నిలిచింది. ఈ దాడి కారణంగా ప్లాంట్లలోని ఓ యూనిట్‌లో మంటలు చెలరేగాయి. ఆ తర్వాత వీటిని అదుపులోకి తెచ్చినట్టు ఆ ప్రాంత గవర్నర్ వెల్లడించారు. ఈ ఘటనలో ఎవరూ గాయపడలేదని వెల్లడించారు. దాడి చోటుచేసుకొన్న ప్రదేశం జనావాసాలకు అతి దగ్గరగా ఉందని చెప్పారు. రష్యాలోని సుదూర ప్రాంతాల్లో సైతం ఉక్రెయిన్ దళాలు డ్రోన్ల దాడులు చేస్తున్నాయి. గత నెల దాదాపు 2,000 కిలోమీటర్ల మేరకు లోపలకు చొచ్చుకొచ్చి దాడికి తెగబడ్డ ఘటనలున్నాయి. రష్యా ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలకు ఇది సవాలుగా మారింది. సైబీరియా, ఊరల్ పర్వతాల్లో చమురు క్షేత్రాలను లక్ష్యంగా చేసుకుంటున్నాయి. తాజాగా సమర రీజయన్‌లో కూడా డ్రోన్ దాడి జరిగినట్టు తెలుస్తోంది. అయితే స్థానికులు మాత్రం ఇది చమురు రిఫైనరీని లక్ష్యంగా చేసుకున్నట్టు చెబుతున్నారు. కానీ, ఈ దాడిపై గవర్నర్ మాత్రం ఎటువంటి సమాచారం వెల్లడించలేదు.

# సంపాదకీయం

## వ్యవస్థలో పాతుకపోయిన కుల వివక్ష

అత్యున్నత అధికార పీఠాలు అణగారిన వర్గాలకు అందుబాటులోకి వచ్చినా, సామాజిక వాస్తవికత ఆ పదవులను కూడా వివక్షా క్షేత్రాలుగా మారుస్తోంది. ఈ అధికార-సామాజిక వైరుధ్యం భారత ప్రజాస్వామ్యంలో సామాజిక న్యాయ సాధనకు సవాలుగా పరిణమించి అణగారిన వర్గాల ప్రతీకార ఆవశ్యకతను నొక్కి చెబుతోంది. అణగారిన వర్గాలు కేవలం పదవులను పొందడం మా త్రమే కాకుండా, ఆ పదవుల ద్వారా వ్యవస్థాగతమైన వివ క్షను సమూలంగా ఎదుర్కొనే చట్టబద్ధమైన అధికారా న్ని సాధించాలని. అలాగే వ్యవస్థీకృత వివక్షను ఎదు ర్కొనేం దుకు రాజకీయ అధికారం, ఏకీకృత శక్తి తప్పనిసరి అని ఇటీవల జరిగిన కొన్ని పరిణామాలు తెలియజేస్తున్నాయి. భారతదేశ 52వ ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించిన జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ అణగారిన నేపథ్యం నుంచి ఈ అత్యున్నత పదవికి చేరుకున్నారు. ఆయన స్థానాన్ని అంగీకరించలేని కులతత్వ రాజ్యాధికార ఆధిపత్యం ఇటీవల కోర్టు హాలులోనే ఒక న్యాయవాది దాడి చేసేందుకు ప్రయత్నించడం ద్వారా బహిర్గతమైంది. ఈ దాడి న్యాయవ్యవస్థను ధిక్కరించడమే కాక, దీని వెనుక అణగారిన నేపథ్యం పట్ల ఉన్న తీవ్ర పక్షపాతమే దాగి ఉందని స్పష్టమైంది. ఈ ఘటనపై జరిగిన దేశవ్యాప్త చర్చ, సమాజంలో అట్టడుగున ఉన్న కోట్లాది మంది నిస్సహాయ ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న తిరస్కరణకు, అగౌరవానికి ప్రతీకగా మారింది. ఉన్నత పదవిలో ఉన్నప్పటికీ వివక్ష ఎదురైనప్పుడు, అది నిస్సహాయ ప్రజల గళాన్ని ఏకం చేసి, రాజ్యాంగ విలువలకు రక్షణగా నిలబడాల్సిన స్థానంలో సైతం పోరాడవలసిన ఆవశ్యకతను నొక్కి చెప్పింది. ఈ దాడిని అణగారిన నాయకత్వంపై ఆధిపత్య వర్గం చూపే తిరస్కరణగా, న్యాయవ్యవస్థ రాజ్యాంగ సమగ్రతను బలహీనపరిచేందుకు జరిగిన ధిక్కార చర్యగానే చూడాలి. హర్యానా కేడర్‌కు చెందిన సీనియర్ ఐపీఎస్ అధికారి వై. పురాణ్ కుమార్ ఆత్మహత్య ఘటన, ఉన్నత పదవుల్లోని వ్యవస్థీకృత వివక్షకు తిరుగులేని సాక్ష్యం. అణగారిన వర్గానికి చెందిన పూరన్ కుమార్, సీనియర్ అధికారుల నుంచి కులం పేరుతో వేధింపులు, అవమానాలు, తప్పుడు కేసుల బెదిరింపులు ఎదుర్కొన్నట్లు తన ఆత్మహత్య లేఖలో పేర్కొన్నారు. అత్యున్నత పోలీస్ అధికారిగా ఉన్నా, ఆయనను లక్ష్యంగా చేసుకుని వేధింపులు ఆత్మహత్యకు దారితీయడం.. అధికారం అట్టడుగు వర్గానికి చేరినా, దానిపై వివక్ష నీడ పడుతుందనడానికి నిదర్శనం. ఈ సంఘటన, అణగారిన సమాజంలో తీవ్ర ఆగ్రహాన్ని, అభద్రతా భావాన్ని రేకెత్తించింది. పూరన్ కుమార్ కుటుంబానికి న్యాయం జరగాలంటూ దేశవ్యాప్తంగా అణగారిన సంఘాలు ఏకమై నిరసనలు తెలుపడం, నిస్సహాయ ప్రజల గళం ఏకమవడానికి, అధికార దుర్వినియోగానికి వ్యతిరేకంగా పోరాడటానికి కారణమైంది. ఉన్నత పదవిలో ఉన్న అధికారి ఆత్మహత్య, కేవలం పాలనా వైఫల్యం కాదు. ఇది వ్యవస్థీకృత దౌర్జన్యానికి, రాష్ట్ర నైతిక నిర్మాణానికి జరిగిన ఘోర విఘాతంగా విశ్లేషించబడుతోంది. ఈ విషాదం, ఉన్నత స్థానంలో ఉన్న బహుజనుడికి సైతం రాష్ట్ర యంత్రాంగం రక్షణ కల్పించడంలో వైఫల్యం చెందిందని నిస్సహాయులకు స్పష్టం చేసింది. ఈ అంతర్గత వైఫల్యంపై ఉద్యమం తలెత్తింది.

గతంలో ఒక మంత్రి పరిస్థితి గంజీల ఈగను గుంజేసినట్లు ఉండేది. ఇప్పుడు పీటలపై కుర్చోవడం, కుర్చీ నుంచి లేపడం, ఒక మంత్రిని, తోటి మంత్రి వివక్ష వాఖ్యలు చేయ డం, సదరు మంత్రి చేసిన అనుచిత వ్యాఖ్యలు, మాదిగ వర్గానికి చెందిన నాయకుడైనందునే జరిగాయని అణగారిన సంఘాలు ఆరోపించాయి. ఇలా ఏ కోణంలో చూసినా ఆ వాఖ్యలు మంత్రి పదవిలో ఉన్న తోటి మంత్రిపై చూపిన అగౌరవాన్ని ప్రతిబింబించాయి. అణగారిన సంఘాల ఒత్తిడితో చివరకు తోటి మంత్రి క్షమాపణలు చెప్పవలసి వచ్చింది. ఈ ఘటన, తమ ఆత్మగౌరవాన్ని పరిరక్షించుకోవడానికి, తమ రాజకీయ శక్తిని మరింత పటిష్టం చేసుకోవడానికి నిస్సహాయ ప్రజల గళం ఏకం కావాల్సిన ఆవశ్యకతను మరోసారి గుర్తు చేసింది. ఈ పోరాటంలో వ్యక్తిగత ఆత్మగౌరవం, వర్గ ఆత్మగౌరవంగా రూపాంతరం చెందుతుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అసెం బ్లీలో అక్బరుద్దీన్ ఒవైసీ నుంచి ఎదుర్కొన్న వ్యాఖ్యలు, అధికారంలో ఉన్నప్పటికీ గిరిజన నేపథ్యం పట్ల ఉన్న చిన్నచూపును ప్రతిబింబించాయని విమర్శకులు అరోపించారు. ఒవైసీ, తాను చెప్పేది సీతక్కకు అర్థం కావడం లేదంటూ, 'ఆమెకు ఉర్దూ, ఇంగ్లీష్ రాదు' అని వ్యంగ్యంగా మాట్లాడడం, గిరిజన ప్రాంతం నుంచి వచ్చిన నాయకురాలిని, ఆమె ఆదివాసీ గుర్తింపును, నేపథ్యాన్ని కించపరిచేలా ఉం దంటూ విమర్శలు వెల్లువెత్తాయి. పోరాటాల ద్వారా ప్రజా జీవితంలోకి వచ్చిన సీతక్కను లక్ష్యంగా చేసుకొని భాషా ప్రాతిపదికన అగౌరవపరచడం, కేవలం వివక్షకి నిదర్శనమని విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. ఈ ఘటనలు అణగారిన వర్గాల పట్ల వివక్ష ఇంకా కొనసాగుతుందనడానికి ప్రబలమైన సాక్ష్యాలుగా నిలుస్తున్నాయని వాదిస్తున్నారు. అందుకే వ్యవస్థీకృత వివక్షను ఎదుర్కొనేందుకు రాజకీయ అధికారం, ఏకీకృత శక్తి తప్పనిసరి. కేవలం సంక్షేమం లేదా రిజర్వేషన్లు కాదు. ఇది వ్యవస్థాగత వివక్షను కూలదోసి, రాజ్యాంగ రక్షణను నిజంగా అమలు చేయగలిగే 'బలహీనుల కోసం బలమైన అధికారం' అనే సిద్ధాంతాన్ని భారత రాజకీయాల్లో స్థాపించడం. అణచివేతకు అంతిమ సమాధానంగా, దేశవ్యాప్త సామాజిక ఉద్యమానికి నాంది పలకాలని ఆశిస్తున్నారు. నిస్సహాయ ప్రజల గళం ఏకమై, రాజకీయ అధికారాన్ని తమ రక్షణకు, అభివృద్ధికి వినియోగించుకున్నప్పుడే, రాజ్యాంగ సమానత్వం సంపూర్ణంగా సాకారమవుతుంది.

# విప్లవ జ్వాల అమరజీవి అష్ఫాఖ్



మాతృదేశ విముక్తి పోరాటంలో ప్రాణాలకు తెగించి పోరాడిన యువ విప్లవ కారుల్లో అష్ఫాఖుల్లా ఖాన్ ప్రముఖుడు. వయసుకు మించిన పరిణితితో కేవలం 27 సంవత్సరాలకే నూరేళ్ళ ఖ్యాతినార్జించి, దేశంకోసం ఉరితాడును ముద్దాడిన మేరునగ ధీరుడు. మాతృభూమిని ఆంగ్లేయుల దాస్యశృంఖలాల నుంచి విముక్తం చేయాలనుకున్న క్రమంలో తనత్యాగం వృధా పోదని, మరెందరో త్యాగధనులకు స్ఫూర్తినిస్తుందని నిర్భయంగా ప్రకటించిన సాహస వీరుడు. తనదేశం తప్పకుండా స్వేచ్ఛా వాయువులు పీలుస్తుందని, అతిత్వరలో బానిస సంకెళ్ళు తెగిపోతాయని ధీమాగా పలికిన దేశభక్తుడు. దేశంలోని కోట్లాది మంది ముస్లింలలో దేశ స్వాతంత్ర్యం కోసం ఉరికంబాన్ని ఎక్కబోతున్న మొట్ట మొదటి అదృష్టవంతుడిగా గర్వపడుతున్నానంటూ ఉరితాడును ముద్దాడి తానే మెడలో వేసుకున్నధీశాలి. నా దేశ సోదరులారా.! మీరు మొదట భారతీయులు. ఆ తర్వాతే మీమీ మతధర్మాలు. మీరు ఏమతం వారైనప్పటికీ పరస్పరం కలహించుకోకండి. ఐకమత్యంతో ఆంగ్లేయులను ఎదిరించండి. దేశ విముక్తే మన లక్ష్యం కావాలి '. అంటూ దేశంపట్ల బాధ్యతను గుర్తుచేస్తూ కర్తవ్యబోధ చేసిన దార్శనికుడు. ఆంగ్లేయులకు కంటిమీద కునుకు లేకుండా చేసి ముచ్చెమటలు పట్టించిన అష్ఫాఖుల్లాఖాన్ 1900 సంవత్సరం అక్టోబర్ 22 తేదీన ఉత్తర ప్రదేశ్ లోని షాజహాన్‌పూర్ లో జన్మించాడు. మజ్హారున్నీసా, షఫీఖుల్లాహ్ ఖాన్ తల్లిదండ్రులు. ఆరుగురు సంతానంలో అష్ఫాఖ్ చిన్నవాడు. మిషనరీ స్కూల్ లో చదువుకున్నాడు. తల్లి దండ్రులు విద్యావంతులు. తండ్రి షఫీఖ్ పోలీసు శాఖలో ఉద్యోగం చేశాడు. అష్ఫాఖ్ ప్రాథమిక ఇస్లామీయ పరిజ్ఞానమంతా తల్లి వద్దనే నేర్చుకున్నాడు. అష్ఫాఖ్‌కు ధార్మిక విద్యలో మంచి శిక్షణ ఇప్పించాలనే ఉద్దేశ్యంతో తల్లిదండ్రులు ఒక ధార్మిక గురువును ఏర్పాటు చేశారు. ఆ పండితుడు కూడా గొప్ప దేశభక్తుడు. ఎట్టి పరిస్థితిలోనూ విదేశీ వస్తువులు వాడేవాడుకాదు. ఆంగ్లేయుల అరాచకాలను, వారి ఆధిపత్య ధోరణిని అష్ఫాఖ్ కు విడమరచి చెప్పేవాడు. ఆంగ్లేయులకు వ్యతిరేకంగా పోరాడి దేశానికి విముక్తి కల్పించడం గొప్ప పుణ్యకార్యమని, వారికి సహకరించినా, వారితో స్నేహం చేసినా నరకం రుచి చవిచూడాల్సి ఉంటుందని చెప్పేవాడు. గురువు మాటలు అష్ఫాఖ్ ను అమితంగా ప్రభావితం చేశాయి. స్వయంగా తల్లికూడా విద్యాధికురాలు కావడంతో పిన్న వయసులోనే అతనికి గొప్ప జ్ఞాన సంపద సమకూరింది. కుటుంబ నేపథ్యం రాజకీయాలకు అతీతమైనా, తన ఆలోచనలు మరోలా సాగేవి. దీంతో అష్ఫాఖ్ ఎప్పుడెప్పుడు విప్లవోద్యమంలోకి దూకాలి, ఎప్పుడు బ్రిటిషర్ల ముష్కర పాలన నుండి దేశానికి విముక్తి కల్పించాలి.. అని కలలు కంటూ ఉండేవాడు. సరిగ్గా ఆసమయంలోనే గాంధీజీ సహాయ నిరాకరణోద్యమం కూడా ప్రారంభమైంది. విద్యార్థిగా ఉంటూనే అష్ఫాఖ్ ఆ ఉద్యమంలో పాలు పంచుకున్నాడు. విదేశీ వస్తువులను వాడడం , ఆంగ్ల వస్త్ర ధారణ చేయడం మానేశాడు. విదేశీ వస్తువుల వాడకం ఆంగ్లేయుల బానిసత్వానికి చిహ్నమని, వీటి వాడకం మానేయాలని ప్రచారమే ప్రారంభించాడు. ఈచర్య కుటుంబీకుల్ని కలవర పరిచింది. మిషన్ స్కూల్ ఆయన్ని పాఠశాలనుండి బహిష్కరించింది. అయినా సరే అష్ఫాఖ్ బెదరలేదు, నిరాశ చెందలేదు. ప్రపంచంలోని ప్రభావవంతమైన విప్లవ వీరుల చరిత్రలు చదివి ప్రేరణ పొందేవాడు. తను కుడా వారికి లాగానే మాతృదేశంకోసం పోరాడి చరిత్రలో నిలిచి పోవాలని, దానికోసం తాను ఏమైపోయినా పరవాలేదని దృఢంగా నిర్ణయించుకున్నాడు. మిషన్ స్కూల్లో విప్లవ దళ సభ్యుడు, సహ విద్యార్థి రాజారాం కోసం వెదికాడు. కాని అతని జాడ దొరకలేదు. ఇతర విప్లవ దళ సభ్యులను కలుసుకోడానికి ప్రయత్నించి, చివరికి రాంప్రసాద్ బిస్మిల్ ను కలుసుకోగలిగాడు. తనుకూడా అష్ఫాఖ్‌కు లాగానే దేశ విముక్తికోసం కలలు గంటూ దేనికైనా సిద్ధమని రంగంలోకి దూకిన విప్లవకారుడు. పదహారణాల సనాతనవాది. ఆర్యసమాజీకుడు. ఒకవైపు అష్ఫాఖ్ సాంప్రదాయ కుటుంబానికి చెందిన ముస్లిం. మరోవైపు సనాతన హిందూ కుటుంబానికి చెందిన ఆర్య సమాజ సభ్యుడైన హిందువు. ఉప్పు, నిప్పు లాంటి పరిస్థితి. చాలాకాలం ఇద్దరి మధ్య సఖ్యత కుదరలేదు. కాని ఇద్దరి లక్ష్యం ఒక్కటే.. బానిస బంధనాలనుండి దేశానికి విముక్తి. ఎవరి ధర్మాలను వారు పాటిస్తూనే దేశం కోసం ఒక్కటై భావితరాలకు ఆదర్శంగా నిలిచిపొయ్యారు. ఇప్పుడు వీరికి ఉద్యమ అవసరాలకోసం పైకం కావాలి. దానికోసం ఒక పథకం ఆలోచించి, ప్రభుత్వ ధనాన్ని కొల్లగొట్టాలని నిర్ణయించారు. అందులో భాగంగా 1925 ఆగష్టు 9 వ తేదిన అష్ఫాఖుల్లా ఖాన్, రాంప్రసాద్ బిస్మిల్ , చంద్రశేఖర్ ఆజాద్ , రాజేంద్ర లాహిరి, రోషన్ సింగ్ లాంటి మరికొందరు విప్లవ మిత్రులతో కలిసి కాకోరీ గ్రామం వద్ద ప్రభుత్వ ఖజానాతో వెళుతున్న రైలును దోపిడీ చేశారు. పట్టుమని పదిమంది కూడా లేని యువకులు ఏకంగా బ్రిటిషోడి ఖజానాకే గురి పెట్టి, రైలునే దోచేయడం ఆంగ్లాధికారులకు తల తీసేసినంతపనైతే, ఉద్యమ కారులకు కొత్త ఉత్సాహాన్ని అందించినట్లయింది. దీంతో ఆంగ్లాధికారులు ప్రతిష్టాత్మకంగా తీసుకొని సోదాలు ముమ్మరం చేసి, సెప్టెంబరు 26 న రాంప్రసాద్ బిస్మిల్ ను అరెస్టుచేశారు. అష్ఫాఖ్ ఇంటిపైకూడా పోలీసులు దాడిచేశారు. కాని అష్ఫాఖ్ వారికి దొరక్కుండా తప్పించుకున్నాడు. ఎలాగో బనారస్ చేరుకొని పది నెలలపాటు అక్కడే ఒక కంపెనీలో పనిచేశాడు. తరువాత ఇక ఏమాత్రం అజ్ఞాతంలో ఉండలేక దేశానికి ఉపయోగపడాల్సిందేనని, దానికోసం మార్గాలు అన్వేషిస్తూ ఢిల్లీ చేరుకున్నాడు. అక్కడొక మిత్రుడు చేసిన నమ్మకద్రోహంతో పోలీసులకు పట్టుబడ్డాడు. నయానా భయానా లొంగదీసుకొని మిగతా వారి సమాచారం రాబట్టాలని పోలీసులు ఎంతప్రయత్నించినా అష్ఫాఖ్ ఏమాత్రం భయపడలేదు. చివరికి 1927 డిసెంబర్ 19 వ తేదీన అష్ఫాఖ్ ను ఉరితీయాలని తీర్పు వెలువడింది. ప్రాణత్యాగానికి ఏనాడో సిద్ధపడ్డ అష్ఫాఖ్ , మాతృదేశ విముక్తికోసం ఉరికంబాన్నెక్కబోతున్నందుకు గర్వపడుతున్నానని సగర్వంగా ప్రకటించాడు. ఇంతటి అదృష్టం అందరికీ దక్కదని, ఇన్నికోట్ల మంది ముస్లిం జనాభాలో దేశంకోసం బలిపీఠమెక్కబోతున్న తొలి ముస్లింను తానే అయినందుకు సంతోషంతో పొంగిపోతున్నాని గర్వంగా చెప్పుకున్నాడు. ఉరితాడును పూమాలగా స్వీకరించిన ఈధీశాలి, ' నా మాతృదేశమా.. సదా నీసేవ చేస్తూనే ఉంటా.. ఉరిశిక్షయినా, యావజ్జీవమైనా.. సంకెళ్ళ దరువుతో నీ కీర్తిగానం చేస్తూనే ఉంటా.' అని కవితాత్మకంగా తన దేశభక్తిని చాటిచెప్పాడు. ఆరోజు రానే వచ్చింది. అష్ఫాఖ్ తెల్లవారు ఝామున్నే నిద్రలేచి స్నాన పానాదులు ముగించుకున్నాడు. శుభ్రమైన వస్త్రాలు ధరించాడు. ప్రాతఃకాల ఫజర్ నమాజు (దైవప్రార్థన) ఆచరించాడు. తరువాత ఖురాన్ పారాయణంలో లీనమైపోయాడు. అంతలో జైలు అధికారులు అక్కడికి వచ్చారు. వారిని చూస్తూ పలకరింపుగా, ' ఏర్పాట్లు పూర్తయ్యాయా ? 'అని ప్రశ్నించాడు చిరునవ్వుతో.. 'మన్నించండి, మేము నిమిత్తమాత్రులం' అన్నారు వారు. ' అయ్యో.. ఉద్యోగులుగా మీ ధర్మం మీరు నెరవేర్చారు. ఇందులో మీ తప్పేమీ లేదు.' అంటూ, ఖురాన్ గ్రంథం చేత పట్టుకొని ' దేవా..వచ్చేస్తున్నా..!' అంటూ వధ్యస్థలి వైపుకు కదిలాడు అష్ఫాఖ్ చిరుదరహాసంతో..ప్రాతఃకాల ప్రకృతి మాత ఈతంతంగాన్నంతా చేష్టలుడిగి చూస్తూఉండి పోయింది. అమరజీవి అష్ఫాఖుల్లా ప్రాణాలు అనంత వాయువుల్లో కలిసిపొయ్యాయి. కేవలం 27 సంవత్సరాల అతి పిన్నవయస్కుడైన దేశభక్తుడు నిండునూరేళ్ళ జీవితాన్ని పణంగా పెట్టి భావితరాలకు స్ఫూర్తిగా నిలిచాడు. వందేళ్ళ కీర్తిని మూటగట్టుకున్నాడు. భూప్రపంచం ఉన్నంత వరకు దేశం పట్ల బాధ్యతను గుర్తుచేస్తూ షహీద్ అష్ఫాఖ్ త్యాగం సజీవంగా ఉంటుంది.



యండి. ఉబైద్ ఖాన్

# నత్తి జబ్బు కాదు... ఇబ్బందే

నత్తి అనగా అసంకల్పిత పునరుక్తుల ద్వారా ప్రసంగ ప్రవాహమునకు విఘాతం కలిగించే ప్రసంగ లోపం. దీనిలో శబ్దాలు, పదాంశాలు, పదాలు లేదా పదబంధాల యొక్క పొడిగింపు అలాగే అసంకల్పిత నిశ్శబ్ద అంతరాయాలు లేదా నిరోధాలు ఉంటాయి, అందువలన నత్తి ఉన్న వ్యక్తి ధ్వనులను స్పష్టంగా పలకడం సాధ్యం కాదు. ఎవరైనా మాట్లాడేటప్పుడు మాటలు తడబడటం లేదా ముద్ద ముద్దగా మాట్లాడటం, కొన్ని అక్షరాలు సరిగా పలక లేకపోవడం జరుగు తుంటుంది. ఈ విధంగా తరచుగా జరుగు తున్నట్లయితే వారికి నత్తి ఉందని అర్థం. ప్రపంచ నత్తి నివారణ అవగాహనా దినోత్సవమును ప్రతి సంవత్సరం అక్టోబరు 22న జరుపు కుంటారు. 1998, అక్టోబరు 22న 'ఇంటర్నేషనల్ ఫ్లూయెన్సీ అసోసియేషన్', 'ఇంటర్నేషనల్ స్టట్టెరింగ్ అసోసియేషన్', యూరోపియన్ లీగ్ ఆఫ్ స్టట్టెరింగ్ అసోసియేషన్' సంస్థలు సమావేశమై నత్తిపై ప్రజలకు అవగాహన కలిగించటం ద్వారా దానిని నివారించవచ్చని ఒక నిర్ధరణకు వచ్చాయి. అంతే కాకుండా ప్రతి సంవత్సరం అక్టోబరు 22న అంతర్జాతీయ నత్తి నివారణ అవగాహనా దినోత్సవం నిర్వహించాలని పిలుపు నిచ్చాయి. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం పలు దేశాలు, సంస్థలు "నత్తి" నివారణ పట్ల అవగాహనా కార్య క్రమాలు నిర్వహిస్తున్నాయి. మనం మాట్లాడేటప్పుడు అక్షరాలు ఒక దాని తరువాత మరోటి నిర్దిష్ట సమయంలో ఉచ్చరించడం వలన ఇతరులకు ఆ ధ్వనులు స్పష్టంగా వినిపిస్తాయి. ఊపిరితిత్తుల నుండి బయటకు వచ్చేగాలి, స్వరపేటిక లోని స్వరతంత్రుల ప్రకంపనలతో స్వరంగా మారి బయటకు వచ్చే టప్పుడు నాలుక పలు విధాలుగా కదిలించడం వలన అనేక శబ్దాలు ఉచ్చరించ గలుగుతాము. ఈ ప్రక్రియ మొత్తం మెదడు పర్యవేక్షణలో అతివేగంగా జరుగుతూ కొన్ని సెకండ్ల వ్యవధిలోనే పూర్తవు తుంటుంది. అయితే ఈ ప్రక్రియలో ఒక్కోసారి కొన్ని అసమానతలు తలెత్తి స్వరతంత్రులు సరైన సమయానికి తెరచుకోక పోవడం, నాలుక నిర్దిష్ట సమయంలో కదలక పోవడం లేదా నాలుక ఒకే చోట ఎక్కువ సేపు ఉండిపోవడం వలన శబ్దాలు, పదాలు, వాక్యాలు ఆగి ఆగి రావడం లేదా అవే ధ్వనులు మళ్ళీ మళ్ళీ రావడం జరుగుతుంది. పుట్టుకతో వినికిడి సమస్య ఉన్న వారికి మాటలు నత్తిగా వచ్చే అవకాశాలు ఉన్నాయి. కొంత మందిలో భయం, టెన్షన్, ఇతరులను అనుకరించడం వల్ల, వంశపారంపర్యంగా నత్తి వస్తుంది. కొందరిలో ఒక అక్షరం బదులు ఇంకొక అక్షరం పలుకు తుంటుంది. వీటిని స్పీచ్ థెరపీతో నయం చేయవచ్చు. నేటి రోజుల్లో చిన్న పిల్లలు నత్తినత్తిగా మాట్లాడటం ఒక సాధారణ సమస్యగా మారింది. ముఖ్యంగా ఈ సమస్య 2సంవ త్సరాల నుండి 5ఏళ్ళ మధ్య ఉంటుంది. చిన్న పిల్లలు నత్తి నత్తిగా మాట్లాడటాన్ని ఇంగ్లీష్‌లో స్టామరింగ్ లేదా స్టట్టరింగ్ అంటారు. ఒక పదాన్ని ఉచ్చరించే సమయంలో తొలి అక్షరాన్ని పదే పదే పలుకుతూ ఉండటం, లేదా ఆ పదాన్ని గబుక్కున ఉచ్చరించలేక అదే మాటను మళ్లీ మళ్లీ అంటుం డటం, ఒక్కోసారి మాట ఆగిపోయి ఒక పట్టాన గొంతు పెగిలి బయటకు రాకుండా ఉండటం... ఇవన్నీ స్టామరింగ్ లేదా స్టట్టరింగ్‌లో భాగమే. స్టామరింగ్ అన్నది చాలా సాధారణ సమస్య. నత్తికి చాలా కారణాలు ఉన్నాయి. జన్యుపర మైన, న్యూరో ఫిజియలాజికల్ మార్పుల వల్ల ఒక్కోసారి నత్తి రావచ్చు. నత్తి ఉన్న పిల్లల్లో కొందరికి వినికిడి సమస్య కూడా ఉండవచ్చు. కాబట్టి పై సమస్యలు ఉన్నాయా లేదా అని పరీక్షించడం చాలా ముఖ్యం. పిల్లల మానసిక స్థితిని సరిగ్గా అర్థం చేసుకోకుండా వారిని ఇతరులతో పోల్చిచూడటం, వాళ్లపై ఒత్తిడి పెంచడం వంటి కారణాలతో స్టామరింగ్ ఇంకా ఎక్కువ కావచ్చు. మాటలు నేర్చుకునే వయసు పిల్లల్లో స్టామరింగ్ అన్నది చాలా సాధారణంగా కనిపించే సమస్య. అయితే వాళ్లలో వయసు పెరుగుతున్న కొద్దీ సమస్య తగ్గుతూ ఉంటుంది. పిల్లల్లో ఒకవేళ స్టామరింగ్ ఉంటే... ఐదేళ్లు వచ్చేనాటికి



65 శాతం మంది పిల్లల్లో, యుక్తవయసు వచ్చేదానికి ముందుగా 75 శాతం మందిలో ఈ సమస్య తగ్గిపోతుంది. నత్తి బాలికలంటే బాలురలో నాలుగు రెట్లు అధికంగా ఉంటుందని పరిశోధనలు చెబుతున్నాయి. 15 మిలియన్ల మందికి నత్తి ఉంటే అందులో అధికంగా పిల్లలే ఉన్నారని అంచనా. రెండు నుంచి ఏడు సంవత్సరాల వయస్సు గల పిల్లల్లో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తుంది. కొందరిలో అకస్మికంగా నత్తి మాటలు వస్తాయి. కొంతకాలం కొనసాగుతాయి. నత్తిగా మాట్లాడే వారిని ఎగతాళి చేయకూడదు. ఇతరులు ఎగతాళి చేసిన కొద్దీ వారి సమస్య మరింత పెరగగలదు. నత్తి అనేది రోగం కాదు, వీరిలో శారీరకంగా ఎటువంటి సమస్యలూ ఉండవు. అందువలన మందులు శస్త్ర చికిత్సల వలన ఇది నయం కాదు, కాని వారిలో మానసిక ఒత్తిడిని, భయాన్ని తగ్గించే ప్రత్యేక చికిత్సా విధానం ద్వారా నత్తిని నయం చేయవచ్చు. ఈ ప్రత్యేక చికిత్సా విధానంలో మాట్లాడే క్రమంలో స్వరతంత్రులు, నాలుక, పెదవుల కదలికలు, గాలి సరఫరా లోని అసమానతలు సరిచేయడం, వాటిని సమన్వయంతో పని చేయించ గలడం జరుగుతుంది, తద్వారా నత్తి ఉన్నవారు మామూలుగా మాట్లాడ గలుగుతారు. వాస్తవంగా జబ్బు కాదు. ఇబ్బంది మాత్రమే. మాటలు తడబడుతున్నా, ఆగుతూ, సాగుతూ ముక్కలు ముక్కలుగా వస్తున్నా నిపుణులను సంప్ర దించాలి. స్పీచ్ థెరపీ చేస్తే నత్తి నూరు శాతం తగ్గుతుంది. వయస్సును బట్టి థెరపీ ఉంటుంది. స్పీచ్ ట్రైనింగ్ ద్వారా సాధారణం గానే మాట్లాడేలా చేయవచ్చు. నత్తి ఉన్న పిల్లలు మాట్లాడు తున్నప్పుడు వాళ్లు చెప్పేది పూర్తిగా వినాలి. వాళ్లను తొందర పెట్ట కూడదు. వాళ్లకు మాట మాట్లాడు తున్నప్పుడు నత్తి వస్తుంటే వాళ్ల తరఫున మనమే మాట్లాడ కూడదు. వాళ్లు మాట్లాడు తుండగా మధ్యలోనే అందుకుని మాట్లాడ కూడదు. వాళ్లు చెప్పదలచు కున్నది పూర్తిగా చెప్పే వరకూ ఆగి వినాలి. వాళ్లను పూర్తిగా మాట్లాడ నిచ్చేలా ప్రోత్సహించాలి. స్పీచ్ ఫ్లుయెన్సీ, స్టామరింగ్ మాడిఫికేషన్ వంటి స్పీచ్‌థెరపీ ప్రక్రియల ద్వారా మంచి ప్రయోజనం ఉంటుంది. చాలా మంది భాషావేత్తలు, వక్తలు ప్రాక్టీస్ ద్వారా నత్తిని జయించిన వారు ఉన్నారు. నత్తిని అధిగమించాలి అనుకున్నవారు ఈఎన్‌టీ నిపుణులను, స్పీచ్ థెరపిస్ట్‌లను సంప్రదించాలి. అదే సమయంలో ఈ సమస్యకు ఇంట్లో కూడా కొన్ని సాధారణ విధానాలు మరియు పద్ధతులను ఉపయోగించి సమస్యను అధిగమించవచ్చు.



రామ కిష్టయ్య సంగన భట్ల...

# కార్తీక మాసం పరమ పవిత్రం

బతుకమ్మ పండుగ తర్వాత దసరా సరదాలు కూడా అనుభవించాం. దీపావళి వెలుగుల్లో మన ఇంటికి సంతోష తోరణాలు కట్టాం. అక్టోబర్ 21న ఆశ్వయుజ బహుళ అమావాస్యతో మాసం పూర్తి అవుతున్నది. ఈ రోజు (21 అక్టోబర్ 2025) గుజరాతీల సంవత్సరాదిగా పాటిస్తున్నాం. అక్టోబర్ 21న ఆశ్వయుజ మాసం ముగుస్తూ 22 అక్టోబర్ 2025 రోజున పరమ పవిత్ర కార్తీక మాసం మెదలు అవుతున్నది. "కార్తీక మాసం కన్న పరమ పవిత్ర మాసం లేదని, మహావిష్ణువుకు సమానమైన దేవుడు లేడని, వేదానికి సమానమైన శాస్త్రం ఏదీ లేదని, గంగతో సమానమైన తీర్థం లేదని" స్కంద పురాణం పేర్కొంటున్నది. శివారాధన విశిష్టమైన కార్తీక మాసం 22 అక్టోబర్ నుంచి 20 నవంబర్ 2025 వరకు కొనసాగుతుంది. మహిమాన్వితమైన కార్తీక మాసంలో పరమేశ్వరుడిని విశేష భక్తి శ్రద్ధలతో ఆరాధిస్తాం. దామోదర మాసంగా పిలుచుకునే పండుగగా అశేష భక్తకోటి పారవశ్యంలో మునిగి పూజలు, వ్రతాలు, ఉపవాసాలు, వన భోజనాలతో భక్తి వరదలతో గుడుస్తుంది. కార్తీక మాసంలో సత్యనారాయణ వ్రతాలు, విష్ణుసహస్రనామ పారాయణాలు, లలిత సహస్రనామ పారాయణాలు ఆచరిస్తారు. శివారాధనల శుభ గడియలు: ఏడాదిలో తొమ్మిదవ నెలలో వచ్చే కార్తీక మాసంలో శివాలయాల్లో రుద్రాభిషేకాలు, రుద్రపూజలు, లక్ష బిల్వదళ పూజలు, అమ్మవారికి లక్ష కుంకుమార్చనలు లాంటివని విశేషంగా జరుపుకోవడం అనాదిగా వస్తున్నది. శివున్ని పూజించడంతో మరుజన్మ ఉండదని భక్తులు విశ్వసిస్తారు. అశుతోషుడైన పరమ సదాశివుడు కోరిన కోర్కెలను తీర్చి సకల సౌఖ్యాలను కలిగిస్తున్నాడు. కార్తీక మాసంలో పవిత్ర నదిలో స్నానాలు చేయడంతో పాటు 365 ఒత్తులతో దీపారాధనలు చేస్తారు. పరమ పవిత్రంగా భావించే ఉసిరి చెట్టు కింద ఆవు నెయ్యితో దీపం పడతారు. ఈ మాసం దీప దానం చేస్తే చీకట్లు తొలగుతాయని, లక్ష్మీదేవి అనుగ్రహం కలిగి ఆ ఇల్లు సిరి సంపదలతో నిండిపోతుందని ప్రగాఢ విశ్వాసం. తులసి కోటకు పూజలు నిర్వహిస్తారు. పున్నమి వెలుగుల్లో కార్తీక దీపాలను వెలిగించి నదుల్లో, పారే నీటిలో వదులుతారు. సోమవారం కఠిన ఉపవాస దీక్షలు ఆచరిస్తారు. కార్తీక పూజలతో ఈతని బాధలు తొలిగి జన్మజన్మ పాపాలు తొలగి పోతాయని నమ్మకం. దాన ధర్మాలు చేస్తే ఎంతో పుణ్యం వస్తుందని నమ్ముతారు. కార్తీక మాస విశిష్ట రోజులు:

అక్టోబర్ 22న అన్న కూట్, గోవర్ధన పూజ,

బలి ప్రతిపద పండుగ జరుపుకుంటాం.

# నిర్మల్ జిల్లా బీజేవైఎం కార్యదర్శిగా ముడుగు ప్రవీణ్



ఖానాపూర్, అక్టోబర్ 21(వుదయం విలేకరి) నిర్మల్ జిల్లా బీజేవైఎం కార్యదర్శిగా ముడుగు ప్రవీణ్ నియామకం అయ్యారు. ఈ మేరకు మంగళవారం రోజున నిర్మల్ జిల్లా బీజేపీ అధ్యక్షులు రితేష్ రాథోడ్ ప్రవీణ్ ను భారతీయ జనతా పార్టీ నిర్మల్ జిల్లా యువ మోర్చా కార్యదర్శిగా నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ తనను కార్యదర్శిగా నియమించడంతో తనకు మరింత బాధ్యత పెరిగిందని, తనపై నమ్మకంతో పదవిని అప్పగించినందుకు బీజేపీ పార్టీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ ను పలువురు మండల వాసులు అభినందించారు.

# రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు జరగాలి

- కలెక్టర్ హైమావతి



హుస్నాబాద్ అక్టోబర్21(వుదయం): సిద్దిపేట జిల్లా,అక్కన్నపేట మండలంలోని అంతక్కపేట గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కె. హైమావతి సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రంలోని సౌకర్యాలను, తూకం యంత్రాలను, గన్ని సంచుల నిల్వను సమీక్షించారు.కలెక్టర్ మాట్లాడుతూ... "రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా జరగాలి. తేమశాతం అనుగుణంగా ఉన్న వెంటనే గన్నీల్లో నింపి లారీలలో లోడ్ చేయాలి. తూకంలో ఎటువంటి తేడా ఉండకూడదు" అని సిబ్బందికి సూచించారు.అలాగే ప్రతిరోజూ గన్ని సంచులను తనిఖీ చేసి, డ్యామేజ్ ఉన్న వాటిని అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రంలో తాగునీరు, విశ్రాంతి సదుపాయాలు, తూకం యంత్రాలు, తడి కొలిచే పరికరాలు సమృద్ధిగా ఉండాలని పేర్కొన్నారు. రైతులు ఇబ్బంది పడకుండా, పారదర్శకంగా ధాన్యం కొనుగోలు జరగాలని ఆమె స్పష్టం చేశారు.

# ధర్మపురి లో ఘనంగా పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం

- అమరుల ఆశయాలను నెరవేర్చాలి సీఐ రాంనరసింహా రెడ్డి



ధర్మపురి ,అక్టోబర్ 21 (వుదయం విలేఖరి): విధినిర్వహణలో అమరులైన పోలీ సుల త్యాగాలని గుర్తెరిగి వారి ఆశ యాలను నెరవేర్చాలని వారి కు టుంబాలకు అండగా ఉండాలని ధర్మపురి సీఐ రాం నరసింహా రెడ్డి అన్నారు.మంగళవారం పట్టణంలో పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ధర్మపురి పోలీ స్ సర్కిల్ పరిధి ఆధ్వర్యంలో ధర్మ పురి సీఐ రాం నరసింహా రెడ్డి, ఎస్సై లు ఉదయ్ కుమార్,రవీం దర్,ఫైర్ ఎస్సై శ్రీకాంత్,హెడ్ కానిస్టేబుల్ పులి.రవి ,కానిస్టే బుల్స్,మహిళా కాని స్టేబుల్, హోమ్ గార్డ్స్,అమర వీరుల స్తూపం వద్ద పోలీస్ అమరులకి నివాళులర్పించి,2 నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ విధినిర్వహణలో వీరోచితంగా పోరాడి ప్రాణ త్యాగం చేసిన అమరులనిస్మరించుకోవాలనిఅన్నారు. 1959వ సంవత్సరంలో పంజాబ్ బోర్డర్ వద్ద 25 మంది జవాన్లు విధినిర్వహణలో అమ రులయ్యారని1985 లో కానిస్టే బుల్ కోమల్ రెడ్డిని, కొండపల్లి. సీతారామయ్య ను,మహమ్మద్ ఇబ్రహీం ఖాన్,ఇటీవలే ప్రమోద్ ప్రాణాలు విడిచా రని వారిని స్మరించుకున్నారు.సమా జంలో పోలీసుల పాత్ర అత్యుత్త మమైనది అని దేశానికి ఆర్మీ రక్షణగా ఉంటే సమా జంలో జరుగుతున్న అన్యాయాల ను అక్రమాలకు ఎదురొడ్డి ప్రాణాల ను సైతం పణంగా పెట్టి ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారని అన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మెరుగైన వైద్య సేవలు

- కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్, అక్టోబర్21(వుదయం ప్రతినిధి) ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. మంగళవారం మానకొండూరు మండలంలోని వెల్ది ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు.

ఈ సందర్భంగా ల్యాబ్, మెడిసిన్ స్టోర్స్, వ్యాక్సిన్లు నిల్వ చేసే గది, లేబర్ రూమ్, వార్డులు పరిశీలించారు. ఆసుపత్రిలోని పలు రిజిస్టర్లను పరిశీలించారు.

ఆసుపత్రికి వస్తున్న రోగుల సంఖ్య, అందిస్తున్న వైద్య సేవల గురించి పీహెచ్ సీ వైద్యాధికారి సాయి ప్రసాద్ ను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య మహిళ వైద్య పరీక్షల వివరాలు అడిగారు. నూరు శాతం మందికి వైద్య పరీక్షలు పూర్తిచేయాలని అన్నారు. స్క్రీనింగ్ పూర్తయి ఆరు నెలలు గడిచిన మహిళలకు మరో దఫా వైద్య పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాలు చేయించుకునేలా గర్భిణీలకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. బివి, షుగర్ వ్యాధిగ్రస్తులను గుర్తించి ప్రతినెలా ఉచిత మందులు అందజేయాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని మందులు ఉంటాయని విషయాన్ని వారికి తెలియజేయాలని అన్నారు. ఆవరణలో చెత్తాచెదారం, పిచ్చి మొక్కలు లేకుండా ఆస్పత్రి పరిసరాలను శుభ్రం చేయించాలని ఆదేశించారు. వారి వెంట డీఎంహెచ్ఓ వెంకటరమణ, ప్రోగ్రామ్ ఆఫీసర్ సనా, వైద్యులు సాయి ప్రసాద్, వెంకటేష్,తహసీల్దార్ విజయ్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవం, కరీంనగర్‌లో ఫ్లాగ్ డే నిర్వహణ



కరీంనగర్,అక్టోబర్21(వుదయం ప్రతినిధి): పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కేంద్రంలోని పోలీసు అమరవీరుల స్థూపం వద్ద మంగళవారంనాడు 'ఫ్లాగ్ డే' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఐఏఎస్ హాజరయ్యారు. కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ అధ్యక్షత వహించారు.

ముఖ్య అతిథిగా పాల్గొన్న కలెక్టర్ పమేలా సత్పతి ఐఏఎస్ మాట్లాడుతూ, పోలీసుల త్యాగం మరువలేనిదని కొనియాడారు. దేశమంతా ప్రజలు పండుగలు కుటుంబ సభ్యులతో జరుపుకుంటున్న సమయంలో కూడా పోలీసులు విధుల్లో నిమగ్నమై ప్రజలను రక్షిస్తారని తెలిపారు. అటువంటి చిన్న చిన్న త్యాగాల నుండి మొదలుకొని అవసరమైతే విధి నిర్వహణలో ప్రాణాలను సైతం త్యాగం చేస్తారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరులందరికీ నమస్సుమాంజలి తెలియజేశారు.

పోలీసు కమీషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నక్సల్స్ ప్రభావిత ప్రాంతంగా ఉండేదని, ఎంతో మంది ప్రాణ త్యాగం ఫలితంగానే ఈ రోజు స్వేచ్ఛగా జీవించగలుగుతున్నామని తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా విధి నిర్వహణలో 47 మంది పోలీసు అధికారులు ప్రాణత్యాగం చేశారని గుర్తుచేశారు. ఈ సందర్భంగా దేశ రక్షణకోసం, సమాజంలో శాంతి భద్రతలు కాపాడటంలో భాగంగా విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసులను స్మరించుకుని నివాళులు అర్పించామని తెలిపారు. దేశవ్యాప్తంగా 191 మందికి పైగా అన్ని విభాగాల పోలీసులు అమరులయ్యారని, వారి త్యాగాలు ఎప్పటికీ వృధా కావని కమీషనర్ పేర్కొన్నారు. అమరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజలు ప్రశాంతంగా ఉండేలా, శాంతి భద్రతలు కాపాడే విధంగా విధులు నిర్వహిస్తామని తెలిపారు. అమరవీరుల కుటుంబ సభ్యులకు పోలీసు శాఖ ఎల్లవేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. వారిని స్మరించుకుంటూ ఈ నెల 31 వరకు 10 రోజుల పాటు పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు.అనంతరం అమరవీరుల విగ్రహానికి కరీంనగర్ సాయుధ బలగాలు గౌరవ వందనం సమర్పించాయి. దేశవ్యాప్తంగా అమరులైన పోలీసులను స్మరించుకున్నారు. కరీంనగర్ పోలీస్ కమీషనర్ తో పాటు ఇతర పోలీసు అధికారులు మరియు అమరవీరుల కుటుంబ సభ్యులు పోలీసు అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్చాలు సమర్పించి నివాళులు అర్పించారు. కార్యక్రమానికి హాజరైనవారంతా పోలీసు అమరవీరులను స్మరించుకుంటూ రెండు నిమిషాల మౌనం పాటించారు.అమరుల కుటుంబ సభ్యులతో మాట్లాడిన పోలీస్ కమీషనర్, వారి సేవలను కొనియాడి, వారికి గల సమస్యలను తెలుసుకున్నారు. అట్టి సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీపీలు వెంకటరమణ, భీం రావు లతో పాటు కమీషనరేటులోని పోలీసు అధికారులు, అమరవీరుల కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

# శాంతియుత సమాజమే పోలీసులు లక్ష్యం...

- జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్
- జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్
- పోలీస్ అమరుల త్యాగాన్ని స్మరిస్తూ నివాళులు కుటుంబ సభ్యులకు పరామర్శ..



జగిత్యాల అక్టోబర్ 21 (వుదయం ప్రతినిధి) విధి నిర్వహణలో దేశ రక్షణ కోసం ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరుల సంస్మరణ పోలీస్ ఫ్లాగ్ డే ను జిల్లాలో నిర్వహించారు పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన అమరవీరుల స్తూపం వద్ద జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ పోలీస్ అధికారులు అమరవీరుల కుటుంబ సభ్యులతో కలిసి నివాళులర్పించారు అనంతరం సాయుధ పోలీసులు శోక్ శ్రస్త్ చేసి మరణించిన పోలీసు అమరవీరులకు పోలీసు అధికారులు సిబ్బంది అమరవీరుల కుటుంబ సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించి గత ఏడాది నుండి ఇప్పటి వరకు దేశంలో విధి నిర్వహణలో మరణించిన పోలీస్ అమరవీరుల పేర్లను చదివి వినిపించారు ఈ సందర్భంగా జిల్లా అశోక్ కుమార్ మాట్లాడుతూ ఈ సమాజం కోరుకునేది శాంతి స్థిరత్వం అభివృద్ధి పోలీస్ శాఖ వారి త్యాగాల ద్వారా ఎన్నో దశాబ్దాలుగా సమాజంలో ప్రతి ఒక్కరికి రక్షణ కల్పిస్తూ సామాజిక రుగ్మతలను పారద్రోలడం వరకు పోలీసు వ్యవస్థ ఎల్లప్పుడు కార్యదీక్షతో సేవాతత్పరత తో పని చేస్తుందన్నారు విధి నిర్వహణలో ప్రాణాలర్పించి అమరవీరులైన పోలీసుల త్యాగాలు వెల కట్టలేనివి వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ ప్రభుత్వం క్రమం తప్పకుండా ప్రతి ఏటా అక్టోబరు 21న పోలీసు అమరవీరుల సంస్మరణార్థం పోలీస్ ఫ్లాగ్ డే ను నిర్వహిస్తోంది అమర వీరులైన పోలీసుల యొక్క త్యాగాలను గుర్తు చేసుకుంటూ అక్టోబర్ 21 నుండి అక్టోబర్ 31వ వరకు సంస్మరణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు జిల్లాలో ఉన్న అన్ని పోలీసు స్టేషన్ల లో పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది ఇందులో భాగంగా మంగళవారం నుండి 31 తేదీ వరకు రక్తదాన శిబిరాలు సైకిల్ ర్యాలీ క్యాండిల్ ర్యాలీ 2కే రన్ ఓపెన్ హౌస్ వ్యాసరచన పోటీలు ఫోటో.వీడియో పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు అనంతరం జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ మాట్లాడుతూ పోలీసు అమరుల త్యాగం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని తెలిపారు ప్రజావసరాల కోసం సంరక్షణ కోసం ఏర్పడ్డ వ్యవస్థ పోలీస్ వ్యవస్థ అన్నారు శాంతిభద్రతల పరిరక్షణ లతో పాటు దేశ అంతర్గత భద్రత ప్రజల రక్షణ ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ ఇలా ప్రతి సందర్భాల్లోనూ పోలీస్ వ్యవస్థ చాలా కీలకంగా పని చేస్తుందన్నారు శాంతిభద్రతలు సక్రమంగా ఉంటే మారుమూల గ్రామాలకు కూడా అభివృద్ధి సాధ్యమవుతుందని కలెక్టర్ తెలిపారు అక్టోబర్ 21 నుంచి అక్టోబర్ 31 వరకు ప్రజలకు పోలీసులు మరింత చేరువయ్యేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నారని ఇది అభినందనీయమని కలెక్టర్ బి సత్యప్రసాద్ అన్నారు విధి నిర్వహణలో అమరులైనటువంటి వారికి వారి కుటుంబ సభ్యులకు సహాయ సహకారాలు అందిస్తూనే వారికి ఎల్లప్పుడూ సపోర్టుగా పోలీస్ ఆఫీసర్స్ కావచ్చు జిల్లా అడ్మినిస్ట్రేటివ్ ఎల్లప్పుడూ ఉంటుందన్నారు ఇట్టి కార్యక్రమానికి హాజరైన అమరవీరుల కుటుంబాల సభ్యులతో మాట్లాడి వారి కుటుంబ పరిస్థితులు వారి యొక్క సమస్యలను అడిగి వారు చెప్పిన సమస్యలను సాధ్యమైన%శీ%త తొందరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చి అమరవీరుల కుటుంబాలకు జ్ఞాపికలను అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో డిఎస్పి లు వెంకటరమణ వెంకటరమణ రఘు చంధర్ రాములు రిజర్వ్ ఇన్స్పెక్టర్లు లు కిరణ్ కుమార్ వేణు సైదులు సిఐ లు ఎస్ఐ లు పోలీస్ అమర వీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా పోలీస్ అమరవీరుల దినోత్సవం



హుస్నాబాద్ అక్టోబర్21(వుదయం): హుస్నాబాద్: పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా హుస్నాబాద్ పోలీస్ స్టేషన్ ఆవరణలో 1991లో విధుల్లో ఉండగా వీరమరణం పొందిన ఎస్సై జాన్ విల్సన్, సీఐ యాదగిరి, ఇతర పోలీసు సిబ్బందిని స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ ఎసిపి సదానందం, రాజకీయ ప్రముఖులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, అభిమానులు పాల్గొన్నారు.ఎస్సై జాన్ విల్సన్ విగ్రహానికి, సీఐ యాదగిరి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఎసిపి సదానందం మాట్లాడుతూ...."1991 డిసెంబర్ 19న అక్కన్నపేట మండలం రామవరం గ్రామంలో మావోయిస్టులు ఆర్టీసీ బస్సును దహనం చేసి, కండక్టర్ వద్ద డబ్బులు దోచుకున్న ఘటనపై చర్యలు తీసుకునేందుకు ఎస్సై జాన్ విల్సన్, ఇన్‌చార్జ్ సీఐ యాదగిరి, సిబ్బందితో కలిసి అక్కడికి వెళ్లారు. ఈ క్రమంలో రామవరం శివారులో నక్సలైట్లు అమర్చిన మందు పాతర పేలిపోవడంతో బస్సులో ఉన్న ఎస్సై జాన్ విల్సన్, సీఐ యాదగిరి, సిబ్బందితో సహా 15 మంది మృతి చెందారు" అని తెలిపారు.ప్రజలు శాంతియుతంగా జీవించేందుకు పోలీసులు చేసే త్యాగం అమోఘమని ఆయన పేర్కొన్నారు. ఎస్సై జాన్ విల్సన్ అమరుడై 34 సంవత్సరాలు గడిచినా హుస్నాబాద్ ప్రజలు ఆయనను మరువకపోవడం, ఆయన పేరిట ట్రస్ట్ ఏర్పాటు చేసి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు.

# అన్న ప్రసాద వితరణ...








కోరుట్ల అక్టోబర్ 21 (వుదయం ప్రతినిధి) సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో అన్నపూర్ణ అమావాస్య అన్న ప్రసాద సేవ కార్యక్రమంలో భాగంగా ఆస్వయుజ అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని తేదీ 21 10 2025 మంగళవారం స్థానిక అయ్యప్ప గుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో అన్నప్రసాద వితరణ నిర్వహించారు ముందుగా అన్నపూర్ణ మాతకు అనంతరం గోమాతకు పూజలు నిర్వహించి అన్నప్రసాద వితరణ ప్రారంభించారు ఈ సందర్భంగా సుమారు 1100 మంది భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా పర్యావరణహిత దృక్పథంతో ప్లాస్టిక్ వాడకండి పూర్తిగా నిషేధించి స్టీల్ ప్లేట్స్ క్లాసులు వాడడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి సుమారు 350 మంది సభ్యులు సమిష్టి సహకారం అందించారు ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి అమావాస్య రోజున పట్టణంలోని వివిధ క్రీడలలో ఇట్టి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం కొనసాగుతుందని ఈ సత్కార్యం ద్వారా పితృదేవతల అనుగ్రహం లభించి సమాజంలో శాంతి సౌభ్రాతృత్వం మరింత విస్తరించాలని ఆకాంక్షిస్తున్నామని పేర్కొన్నారు అన్నదానం మహాధనం అనే సూత్రాన్ని ఆచరణలో పెడుతూ భక్తి సేవాభావం పర్యావరణ పరిరక్షణ ల సమ్మిళితంగా ఈ కార్యక్రమం వృక్ష పట్టణంలో ఆదర్శప్రాయంగా నిలిచిందన్నారు ఈ కార్యక్రమంలో సనాతన ధర్మ ప్రచార సమితి అధ్యక్షులు మంచాల జగన్ ప్రధాన కార్యదర్శి బట్టు హరికృష్ణ అన్నపూర్ణ అన్న ప్రసాద సేవ చైర్మన్ వనపర్తి చంద్రమోహన్ కన్వీనర్ గంప శివకుమార్ నిర్వాహకులు మంచాల రమేష్ పల్లెర్ల మహేందర్ కట్కం రంజిత్ సాగిడే మహేష్ మంచాల రాజలింగం శ్రీపతి రమేష్ ఆడెపు నరేష్ దాసరి నరేష్ గ్యాదె సాయి కృష్ణ వనపర్తి లింగయ్య నల్ల లక్ష్మీనారాయణ ఎలిమి శంకర్ వనపర్తి ఆంజనేయులు తాటికొండ కృష్ణ ప్రసాద్ లింగమూర్తి చిన్న రవి తడక రాజు మహేష్ కొత్త గణేష్ లోకేష్ నవీన్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# జీవితంపై విరక్తి చెంది యువకుడు మృతి



ధర్మపురి అక్టోబర్21(వుదయం విలేకరి): ధర్మపురి మండలం దమ్మన్నపేట గ్రామానికి చెందిన జగ్గిశెట్టి సచిన్ (29)అను వ్యక్తికి చిన్నప్పటి నుంచి కుడి చేతికి నరాల సంబంధిత వ్యాధి ఉన్నది. దాని గురించి పలు మార్లు చాలా ఆసుపత్రులు తిరిగి చూపించిన నయం కాలేదు. ఇటీవల హైదరాబాద్ లోని అపోలో జూబ్లీ ఆసుపత్రి నందు శస్త్ర చికిత్స చేయించినారు. అయినా కూడా అతని సమస్య నయం కాలేదు. దీని గురించి ఎల్లప్పుడూ తీవ్రంగా ఆలోచిస్తూ దిగ్భ్రాంతి కి గురి అయ్యేవాడు. అందరి దగ్గర తన సమస్యను చెప్పుకుంటూ బాధపడేవాడు. ఈ సమస్య నయం కాకపోవడంతో ఈ నెల 20 న సాయంత్రం ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి జీవితం పై విరక్తి చెంది తన గదిలో ఉన్న సీలింగ్ ఫ్యాన్ కు పొడవైన తువ్వాలతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఏ విషయమై తన తల్లి అయినా జగ్గిశెట్టి ప్రమీల ధర్మపురి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఉదయ్ కుమార్ తెలిపారు.

# పోలీసు అమరుల త్యాగాలు వెలకట్టలేనివి

- శాంతి భద్రతల కోసం పోలీసులు అహర్నిశలు కృషి,
- విధి నిర్వహణలో అసువులు బాసిన అమరులకు ఘన నివాళులు
- పోలీసు అమరుల త్యాగం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుంది,
- ఘనంగా పోలీస్ అమరుల సంస్మరణ దినోత్సవం,
- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్
- శాంతి భద్రతల పరిరక్షణే పోలీసుల ప్రధాన ధ్యేయం
- జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్
- సంస్మరణ దినోత్సవంలో జిల్లా ఎస్పీ, కలెక్టర్,








నాగర్ కర్నూల్ అక్టోబర్ 21(వుదయం ప్రతినిధి) విధి నిర్వహణలో భాగంగా సంఘ విద్రోహ శక్తులతో పోరాడుతూ, అమరులైన పోలీసులను స్మరించుకోవడం, వారి కుటుంబాల త్యాగాలను గుర్తించడం ప్రతి ఒక్కరి కనీస బాధ్యత అని గుర్తు చేశారు. మంగళవారం పోలీసు అమరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని పోలీస్ హెడ్క్వార్టర్స్‌లో, జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. విధి నిర్వహణలో, దేశ రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన పోలీస్ అమరవీరులకు నివాళి అర్పిస్తూ పోలీస్ అధికారులు, అమరవీరుల కుటుంబ సభ్యులు, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, పోలీస్ పెరేడ్ గ్రౌండ్లోని అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛాలు సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ %ాా% శాంతి భద్రతలు స్థిరంగా ఉంటేనే ప్రజలకు సంక్షేమ కార్యక్రమాల ఫలాలు సమర్ధవంతంగా చేరుతాయని అన్నారు. అహర్నిశలు కృషి చేస్తూ ప్రజల భద్రత కోసం పనిచేస్తున్న పోలీసుల సేవలు, వారి త్యాగాలు అమూల్యమని పేర్కొన్నారు. విపత్తులు, పండుగలు, ఎన్నికలు వంటి అన్ని సందర్భాలలో పోలీసులు ముందుండి సేవలు అందిస్తున్నారని, ఆధునిక సాంకేతికతను వినియోగించి నేరాలను సమర్థవంతంగా ఛేదిస్తున్నారని కలెక్టర్ అభినందించారు. 2025 సంవత్సరంలో దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో 191 మంది పోలీసులు ప్రాణ త్యాగం చేశారని కలెక్టర్ తెలిపారు. పోలీసుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా పోలీసు శాఖ కృషి చేస్తున్నాయని పేర్కొన్నారు. పోలీసు సిబ్బంది ఆరోగ్య రక్షణ కోసం ప్రతి సంవత్సరం వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నందుకు పోలీసు శాఖ ని అభినందించారు.

జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ మాట్లాడుతూ %ాా% శాంతి భద్రతల పరిరక్షణే పోలీసుల ప్రధాన ధ్యేయమని, ప్రజల భద్రత కోసం ఎల్లప్పుడూ పోలీసులు ముందంజలో ఉంటారని తెలిపారు. అమరుల కుటుంబాలకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. దేశ అభివృద్ధికి శాంతి, స్థిరత్వం, సామాజిక సమైక్యత అవసరమని, పోలీసు వ్యవస్థ వాటిని కాపాడేందుకు ఎల్లప్పుడూ కృషి చేస్తోందని అన్నారు. అమరవీరుల త్యాగాలు అమూల్యమని, వారి స్ఫూర్తితో ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీస్ అమరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ డీఎస్పీ బుర్రి శ్రీనివాసులు, అచ్చంపేట డిఎస్పి పల్లె శ్రీనివాసులు, కల్వకుర్తి డి.ఎస్.పి వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా వ్యాప్తంగా ఉన్న అందరూ సిఐలు, ఎస్సైలు, పోలీసులు, వారి కుటుంబాలు అమరుల కుటుంబాలు తదితరులు పాల్గొన్నారు

# పోలీసు అమరవీరుల ప్రాణ త్యాగాలు చిరస్మరణీయం

- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్




హనుమకొండ, అక్టోబర్ 21(వుదయం జిల్లా ప్రతినిధి): శాంతి భద్రతల పరిరక్షణకై ప్రాణత్యాగాలు చేసిన పోలీస్ అమరవీరులు ప్రజల గుండెల్లో చిరస్మరణీయం నిలిచిపోతారని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములోఅమరవీరుల స్థూపం వద్ద పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని (ఫ్లాగ్ డే)ను ఘనంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గత ఏడాది నుండి ఇప్పటి వరకు దేశంలో విధినిర్వహణలో మరణించిన 191మంది పోలీస్ అమరవీరుల పేర్లను అదనపు డీసీపీ రవి చదివి వినిపించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న వరంగల్ పోలీస్ కమిషనర్ తో పాటు శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, నాగరాజు,వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు డా.సత్య శారద , స్నేహ శబరిష్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ చాహాత్ బాజ్ పాయి, ఎన్.డి.పి సి.ఎల్ సి యం డి వరుణ్ రెడ్డి,ఎన్ సి సి గ్రూప్ కమాండర్ కర్నల్ సచిన్ అన్నారావు, కర్నల్ రవి,డిసిపి అంకిత్ కుమార్, అదనపు డిసిపిలు సురేష్ కుమార్, ప్రభాకర్ రావు శ్రీనివాస్, బాలస్వామి,రెడ్ క్రాస్ రాష్ట్ర పాలక మండలి సభ్యుడు ఈ. వి శ్రీనివాస్ రావుతో పాటు ఏ.సి.పిలు, ఇన్స్ స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఎస్. ఐలు పోలీస్ . అమరవీరుల కుటుంబ సభ్యులు, ఇతర పోలీస్ సిబ్బంది పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద పుష్పాగుచ్చాలు వుంచి నివాళులు అర్పించిన పిదప, ఆర్.ఐ స్పర్జన్ సారధ్యంలో సాయుధ పోలీసులు 'శోక్ శ్రస్త్ చేసి మరణించిన పోలీసు అమరవీరులకు పోలీసు అధికారులు, సిబ్బంది, అమరవీరుల కుటుంబ సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల సేవకోసం తమ ప్రాణాలను అర్పించిన పోలీసులు మహనుభావులని, పోలీసు అమరవీరుల చూపిన మార్గదర్శకాన్ని అనుసరిస్తూ, ప్రజల శ్రేయస్సు కోరకు పాటుపడాలని, ప్రజల్లో మంచి పేరు రావాలంటే చిత్తశుద్ధి, నీతి, నీజాయితీతో పనిచేయాల్సి వుంటుందని పోలీసు అమరవీరుల త్యాగాలను మరువలేమని, వారు ఎల్లప్పుడు మన గుండెల్లోనే వుంటారని, వారు మన మధ్య లేనకున్నా మనం వారిని స్మరిస్తునే వుంటామని, అసువులు బాసిన అమరవీరుల కుటుంబాలను కాపాడుకోవల్సిన భాధ్యత మనందరిపై వుందని, వారికి ఎలాంటి సమస్య వున్న వారికి పోలీస్ విభాగం తరుపున పూర్తి సహకారం అందజేయడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు. అనంతరం పోలీస్ కమిషనరేట్ కార్యాలయము నుండి మిషన్ హస్పటల్ వరకు నిర్వహించిన ర్యాలీలో శాసన సభ్యులు, పోలీసులు, అధికారులు, సిబ్బంది పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులతో పాటు పోలీసు జాగృతి కళాబృందంసభ్యులు పాల్గోని పోలీసు అమరవీరులకు జోహర్లు అర్పించారు.

# కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో

## ఉపాధ్యాయులుగా మారిన జిల్లా కలెక్టర్



గద్వాల అక్టోబర్ 21 (వుదయం ప్రతినిధి)గట్టు మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం కళాశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని తరగతి గదులు, వంటగది, మధ్యాహన భోజనం నాణ్యత పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పదవ తరగతి విద్యార్థులతో ఇంటరాక్ట్ విద్యార్థులకు మానవ అభివృద్ధి సూచిక, స్థూల జాతీయోత్పత్తి, రాజ్యాంగ ప్రస్తావన, అయ్యి, పరిశ్రమలు, వ్యవసాయం, సేవా రంగాలు, ఆదాయం, సమానత్వం వంటి సాంఘిక శాస్త్రంలోని ముఖ్యమైన అంశాలను వివరంగా వివరించారు. విద్యార్థులు పాఠ్యాంశాలను అర్థం చేసుకుని సక్రమంగా బంగా చదవాలని సూచించారు. పదవ తరగతి పరీక్షలో వంద శాతం ఫలితాలను సాధించాలన్నారు. ఉపాధ్యాయులు సబ్జెక్టులలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరును సాంకేతికంగా పర్యవేక్షించేందుకు ఫేషియల్ రికగ్నిషన్ వ్యవస్థను నిత్యం వినియోగించాలని అన్నారు. కంప్యూటర్ ల్యాబ్ ను పరిశీలించి,అన్ని కంప్యూటర్లు సక్రమంగా ఉపయోగించుకోవాలని వారంలో ఒకరోజు విద్యార్థులకు ఉపయోగకరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉండేందుకు మెనూ ప్రకారం ప్రతి రోజు పౌష్టికాహారం ఇవ్వాలని, ఆహార పదార్థాలు నాణ్యంగా ఉండేలా చూడాలన్నారు. వంట కోసం తాజా కూరగాయలు, నాణ్యత గల సరుకులు మాత్రమే వినియోగించాలన్నారు. వంటశాల పరిసరాలు, వంట పాత్రలు ఎప్పుడూ శుభ్రంగా ఉండేలా చూడాలని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన బోధన, రుచికరమైన ఆహారం, వారి ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యం తగదని హెచ్చరించారు. పాఠశాల పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ చెన్నయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైజింగ్ - 2047 "సిటిజన్ సర్వే లో అందరూ పాల్గొనాలి

- జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్

నాగర్ కర్నూల్ అక్టోబర్ 21(వుదయం ప్రతినిధి)తెలంగాణా రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన "తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వే కు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోంది. ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వే లో కేవలం తెలంగాణ నుండే వివిధ ప్రాంతాల పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందచేశారు. భారత దేశ స్వాతంత్ర్యానికి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం "తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వేను చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈనెల 25 వతేదీ తో ముగుస్తుంది. ఈ సర్వే రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉన్నందున సందర్శించి ప్రతీ ఒక్కరు తమ అమూల్యమైన సలహాలు , సూచనలను అందించాల్సింగా మంగళవారం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఒక ప్రకటనలో తెలియ చేశారు.

# విధి నిర్వహణలో పోలీసుల త్యాగం స్ఫూర్తిదాయకం

- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేట టౌన్ అక్టోబర్ 20(వుదయం ప్రతినిధి)విధి నిర్వహణలో, దేశ రక్షణ కోసం ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరుల సంస్మరణ (పోలీస్ ఫ్లాగ్ డే) ను జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. పోలీసు పరేడ్ గ్రౌండ్లో అమరవీరుల స్తూపం వద్ద జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎస్పీ డాక్టర్ వినీత్, అదనపు ఎస్పీ ఎండి రియాజ్ హుల్ హక్, డీఎస్పీ నల్లపు లింగయ్య పోలీస్ అధికారులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా సంఘవిద్రోహశక్తులచే పోరాడి చనిపోయిన పోలీస్ అమరుల త్యాగం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పారు. ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా అమరులైన పోలీసులకు శ్రద్ధాంజలి ఘటించడం జరుగుతుందని తెలిపారు. ప్రపంచమంతా నిద్రలో ఉంటే పోలీసు మేల్కొని, శాంతిభద్రతల పరిరక్షణ నిమిత్తం నిరంతరం కాపలా కాస్తుంటారాని ఎండ, వాన, పగలు, రాత్రి అనే తేడా లేకుండా కుటుంబంతో కలిసి జరుపుకునే పండగల్ని కూడా త్యజించి, ప్రజల కోసం శాంతి భద్రతల పరిరక్షణలో ప్రాణాలని సైతం పణంగా పెట్టి ప్రజల కోసం సంఘ విద్రోహశక్తులచే పోరాడి వీర మరణం పొందిన పోలీసులు చేసిన త్యాగానికి సానుభూతి, గౌరవం చూపించడం మనందరి బాధ్యత అని తెలిపారు. పరేడ్ కమాండర్ ఆర్ఐ నరసింహ, సిఐలు శివశంకర్, రామ్ లాల్,రాజేందర్ రెడ్డి, సైదులు, ఎస్.ఐ లు వెంకటేశ్వర్లు, నరేష్, ఎస్ ఎం నవీద్, బాలరాజు, భాగ్యలక్ష్మి రెడ్డి, రమేష్, సునిత, అశోక్ బాబు, ఆర్ఎస్ఐ లు శివశంకర్ శిరీష, మద్దయ్య శ్వేత, ఆర్ముడు రిజర్వు పోలీస్ సిబ్బంది తదిరులు పాల్గొన్నారు.

# పాగుంట లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే

గద్వాల అక్టోబర్ 21 (వుదయం ప్రతినిధి)జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల నియోజకవర్గం కె.టి దొడ్డి మండలంలోని వెంకటాపురం గ్రామంలోని పాగుంట వెంకటాపురం స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు(జాతర) సందర్భంగా గద్వాల శాసనసభ్యుడు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కురువ హనుమంతు స్వామి వారికి సాంప్రదాయం ప్రకారం పట్టు వస్త్రాలను సమర్పించారు. అలయ అర్చకులు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి, బ్రహ్మోత్సవాలు సందర్భంగా హెూమం కార్యక్రమంలో పాల్గొని, అదేవిధంగా లక్ష్మీదేవి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ ఈఓ.ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. అనంతరం దేవాలయంలో ఆవరణంలో ఎమ్మెల్యే మొక్కలు నాటడం జరిగినది ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు (పాగుంట జాతర) ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా అంగరంగ వైభవంగా నిర్వహించాలని అని తెలిపారు. జాతరకు వచ్చే కర్ణాటక మహారాష్ట్ర ఆంధ్ర ప్రదేశ్ తెలంగాణ వివిధ ప్రాంతాలలోని భక్తులకు, ప్రజలకు అన్ని వసతులను కల్పించాలి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల సౌకర్యాలను కల్పించాలి ఎలాంటి అవాంఛిత సంఘటన జరగకుండా బ్రహ్మోత్సవాలు జాతరను విజయవంతంగా ప్రతి ఒక్కరు కలిసికట్టుగా పూర్తి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆంజనేయులు,సింగిల్ విండో డైరెక్టర్ రఘు కుమార్ శెట్టి వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కురువ హనుమంతు , మాజీ వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ శ్రీధర్ గౌడ్ జెడ్పిటిసి రాజశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు పార్టీ నాయకులు ఉరుకుందు, యుగంధర్ గౌడ్,వెంకటన్న గౌడ్, శేఖర్ రెడ్డి, నవీన్ రెడ్డి, శ్రీధర్ , చంద్రశేఖర్ , రాజేష్, గోపాల్ రెడ్డి, అమరేష్, తిక్కన , గోపి , తిమ్మప్ప, సత్యనారాయణ, భగవంతు జంగలప్ప,శేఖర్ రెడ్డి, పవన్ రెడ్డి,నర్సింహులు, ఈవో పురేందర్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర షూటింగ్ బాల్ టీంకు కెప్టెన్ నందిన్నె విద్యార్థిని ఎంపిక

గద్వాల అక్టోబర్ 21 (వుదయం ప్రతినిధి)తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల్ టీంకు కెప్టెన్ గా జోగుళాంబ గద్వాల జిల్లా కేటీదొడ్డి మండలంలోని నందిన్నె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని మహేశ్వరి ఎన్నికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయభాస్కర్, పీఈటీ అమ్రేష్ లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుమూల గ్రామం నుండి ఈ స్థాయికి రావడంతో ఎంతో సంతోషంగా ఉందని భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాదించాలని కేటీ దొడ్డి మండల ప్రజలు అభినందరలు తెలిపారు.

# అయోడిన్ కలిగిన ఉప్పు వాడాలి జిల్లావైద్య ఆరోగ్య శాఖ అధికారి

గద్వాల అక్టోబర్ 21 (వుదయం ప్రతినిధి)జోగులాంబ గద్వాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో మంగళవారం రోజు ఉదయం 10 గంటలకు ఎంఎల్హెచ్‌పి సిబ్బందికి గ్లోబల్ డెఫిషియన్సీ అయోడిన్ డిజార్డర్స్ ప్రివెన్షన్ డే అక్టోబర్ 21 సందర్భంగా డిఎంహెచ్వో డాక్టర్ ఎస్ కే సిద్ధప్ప మాట్లాడుతూ అయోడిన్ లోపం వల్ల కలిగే సమస్యలు గ్రామాలలో అందరికీ వివరించాలని అయోడిన్ ఉప్పు వాడడం వలన లాభాలు తెలుపాలని సూచించారు... వాడకపోయినచో గొయిటర్ మెడ ఉబ్బరం మానసిక మందగమనము బుద్ధి తగ్గిపోవడం బలహీనత, అలసట గర్భిణీ స్త్రీలలో మృతశిశువు జననం లేదా పిల్లల్లో వికలాంగతఅయోడిన్ కలిగి ఉంటారని తెలిపారు వాడడం వలన ప్రయోజనాలు తెలుపుతూ మెదడు అభివృద్ధికి అవసరమని శారీరక ఎదుగుదలకు తోడ్పడుతుందని రోగనిరోధక శక్తిని పెంచుతుందని గర్భిణీ స్త్రీలు మరియు పిల్లల ఆరోగ్యాన్ని కాపాడుతుందని ప్రజలకు అందరికీ విస్తృతంగా ప్రచారం చేయాలని ఈ సందర్భంగా జాగ్రత్తలు కూడా తెలిపారు ముఖ్యగా ఎప్పుడూ అయోడిన్ కలిగిన ప్యాక్ ఉప్పు 15 పిపిఎమ్ మాత్రమే వాడండి ఉప్పు ప్యాకెట్‌పై అయోడైజ్డ్ ఉప్పు అని ఉన్నదో చూడండి ఉప్పును కప్పి పెట్టండి తడి లేదా సూర్యరశ్మిలో ఉంచకండి వంట చివరిలో ఉప్పు వేయడం ద్వారా అయోడిన్ నిల్వ ఉంటుంది ఇట్టి సమావేశంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జె సంధ్యా కిరణ్ వై డాక్టర్ ప్రసూన రాణి, డాక్టర్ జి రాజు, డాక్టర్ రిజ్వానా తనివిర్, డిపిహెచ్ఎన్ఓ వరలక్ష్మి, ఇన్సిడి జిల్లా కోఆర్డినేటర్ శ్యాంసుందర్ శ్యాం సుందర్, డిడిఎమ్ రామాంజనేయులు, అందరూ పాల్గొన్నారు...



# జిల్లా కేంద్రంలో ఘనంగా దీపావళి పండుగ వేడుకలు...



టపాసులు కాల్చడంలో యువత చిన్నారుల ఉత్సాహం.నాగర్ కర్నూల్ అక్టోబర్ 21(వుదయం ప్రతినిధి)జిల్లా కేంద్రంలో దీపావళి పండుగ ఘనంగా జరిగాయి. భోగి మరియు నోములు, వ్రతాలు భక్తిశ్రద్ధలతో ఇంటింటా జరిగాయి. దీపావళి ఉత్సవాలు కుటుంబ సభ్యులు చిన్నారులు పెద్దలు సంయుక్తంగా సంతోషకరంగా జరుపుకున్నారు. పలు దేవాలయంలో దీపారాధన, ఇంటింటా కుటుంబ సభ్యుల దీపారాధన జరిగాయి. కేదారేశ్వర నోములు, మొక్కులు,నోముల అనంతరం మహిళలు వాయనాలు ఒకరికి ఒకరు ఇచ్చారు. సౌభాగ్యం కుటుంబ ఐశ్వర్యం అభివృద్ధికి అమ్మవారికి నోములు నోచుకోవడం జరిగింది. హౌసింగ్ బోర్డ్ వినోద్ నగర్ కాలనీ, శ్రీనగర్ కాలనీ, రాఘవేంద్ర కాలనీ, రామ్ నగర్ కాలనీ ఈదమ్మ గుడి, మార్కెట్ యార్డ్ ,సంత బజార్,పలు కాలనీలలో సంబరాలు ఘనంగా జరిగాయి.

టపాకాయలు కాల్చడంలో యువత చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల దినోస్సవం






గద్వాల అక్టోబర్ 21 (వుదయం ప్రతినిధి)జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రములోని పోలీసు పరేడ్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన పోలీసు అమరవీరుల దినోసావాన్ని పోలీసులు కావాతు నిర్వహించి దేశం కోసం ప్రాణాలను అర్పించిన 1959 సంవస్సరము నుండి 45 వేల మంది పోలీసులు అసువులు బారిన పడి ఈ సంవత్సరంలో 191 మంది పోలీసులకు పోలీసుకు నివాళులు అర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని జోగులాంబ గద్వాల జిల్లా ఎస్ పి శ్రీనివాసులు, అడిషన్ ఎస్పీ శంకర్, కలెక్టర్ బి ఎమ్ సంతోష్, అల్లంపూరు శ్యాసన సభ్యులు విజేయుడు, గద్వాల శ్యాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, నివాళులు అర్పించడం జరిగింది, తధనంతరం పోలీసులు ఏర్పాటు చేసిన స్టాల్స్ లో ఏర్పాటు చేసిన వివిధ బాగాలను పరిశీలించి రక్తదాన శిభిరాన్ని ప్రారంభించడమ్ జరిగింధి. ఈ కార్యక్రమములో డి ఎస్పీ మొగలయ్య, సిఐ లు ఎస్సైలు, తదితర పోలీసులు అధికారులు అనధికారులు, రావడం జరిగింది.

# పండగల విశిష్టతను భావితరాలకు అందించాలి



నారాయణపేట టౌన్ అక్టోబర్ 20(వుదయం ప్రతినిధి) హిందూ సంస్కృతి సంప్రదాయాలు పండగల విశిష్టతను భావితరాలకు అందజేద్దామని ఆర్ఎస్ఎస్ జిల్లా సహా కార్యవాహ ప్రభాకర్ అన్నారు. మంగళవారం నారాయణపేట మండల పరిధిలోని జాజాపూర్ లో బజరంగ్దళ్ ఆధ్వర్యంలో నరకాచతుర్దశి సందర్భంగా నరకాసురుని దహన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. జాజాపూర్ హనుమాన్ దేవాలయం నుంచి గ్రామం పురవీధుల గుండా భజన సంకీర్తనలతో పాఠశాల మైదానానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో పండుగలకు, ప్రజలకు విడదీయలేనిబంధంఉందన్నారు. ప్రతి పండుగ వెనుక సనాతన ధర్మం, ఆచారంవ్యవహారం సంస్కృతి,దాగి ఉందన్నారు. ప్రతి పండగ విశిష్టతను భావితరాలకు పిల్లలకు తెలిసేలాచూడాలని అన్నారు. పండగల విశిష్టత తెలిపేందుకు ఆర్ఎస్ఎస్ కృషి చేస్తుందని ప్రతి ఒక్కరూ విదేశీ వస్తువులను విడనాడి స్వదేశీ వస్తువులను వాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బజరంగ్దళ్ కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని నరకాసురుని దహన కార్యక్రమాన్ని వీక్షించారు.

# మహాసభల కరపత్రమును ఆవిష్కరించిన బొట్ల చక్రపాణి

హనుమకొండ, అక్టోబర్ 21(వుదయం జిల్లా ప్రతినిధి): అయినవోలు మండలంలోని పలు గ్రామాలలో పర్యటించి ఒంటిమామిడిపల్లి హమాలి కార్మికులతో కలిసి జిల్లా మహాసభల కరపత్రాన్ని బోట్ల చక్రపాణి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ హమాలి కార్మికులు ఎగుమతి దిగుమతి చేసే సందర్భంలో ప్రమాదాలు జరిగి కాళ్లు చేతులు విరిగిన వీరిని ఆదుకునే నాధుడే లేడని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎగమతి దిగుమతుల ద్వారా ప్రభుత్వానికి కోట్ల రూపాయలు వస్తున్న వీరి సంక్షేమానికి నయా పైసా ఖర్చు చేయడం లేదని ఆయన తెలిపారు. అందుకే ప్రభుత్వం సంక్షేమబోర్డ్ ఏర్పాటు చేసి సెస్ ద్వారా వచ్చే డబ్బులును వీరి సంక్షేమానికి ఖర్చు పెట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# పోలీసు అమరవీరుల త్యాగాలు ఎప్పటికీ మరువలేనివి : ఎమ్మెల్యే నాగరాజు

♦ ప్రజలందరూ పోలీసుల పట్ల గౌరవభావం కలిగి, సమాజ శాంతి భద్రతల పరిరక్షణలో భాగస్వాములు కావాలి



హసన్ పర్తి, అక్టోబర్ 21(వుదయం ప్రతి నిధి):సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం అనుక్షణం అలుపెరగని కృషి చేస్తున్న పోలీసుల సేవలు వెలకట్టలేనివని, పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా హన్మకొండ జిల్లా హసన్పర్తి మండల పరిధిలోని నాగారం గ్రామానికి చెందిన అమరవీరుడు గ్రేహౌండ్స్ జూనియర్ కమాండర్ పెరుగు రవి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ మన సమాజంలో శాంతి భద్రతలు కాపాడటానికి ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరుల త్యాగాలు ఎప్పటికీ మరువలేనివన్నారు. వారు దేశం కోసం, ప్రజల కోసం తమ ప్రాణాలను అర్పించి అపారమైన ధైర్యసాహసానికి నిదర్శనంగా నిలిచారు. అమరవీరులు చూపిన త్యాగమార్గం ప్రస్తుత పోలీసు సిబ్బందికి, యువతకు స్ఫూర్తిదాయకంగా ఉండాలి. ప్రజలందరూ పోలీసుల పట్ల గౌరవభావం కలిగి, సమాజ శాంతి భద్రతల పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హసన్పర్తి మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు గౌరు రాజి రెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు నక్క రవి, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎం.డి అన్వర్ కాంగ్రెస్ నాయకులు బండారి మొగిలి, చాందరాజు సంతోష్, మల్లాడి తిరుపతి రెడ్డి, వీరబోయిన రవి, బైరి సునీల్, లింగారెడ్డి, రవి, స్వర్ణలత, రావుల శ్రీకాంత్ తో హసన్పర్తి పోలీస్ స్టేషన్ సిఐ చేరాలు, ఎస్సై రవి, సిబ్బంది తో పాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పోరు కన్నా.. ఊరు మిన్న!

- జన ప్రవంతిలో కలవండి..
- ములుగు జిల్లా ఎస్పీ శబరీష్



ములుగు అక్టోబర్ 21 (వుదయం ప్రతినిధి) వనం వీడి జనంలోకి రండి అన్న తెలంగాణ ప్రభుత్వ పిలుపుకు మావోయిస్టు లు లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిసి ప్రశాంత జీవనంగడపాలనిమావోయిస్టులకు ములుగు ఎస్పి డాక్టర్ పి శబరిష్ పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ ములుగు జిల్లా పోలీసులు ఆదివాసీ ప్రజల అభివృద్ధి , సంక్షేమం కోసం చేపట్టిన పోరు కన్నా ఊరు మిన్న మన ఊరికి తిరిగి రండి అనే అవగాహన కార్యక్రమం ఫలితంగాతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం , పోలీసు శాఖ అందిస్తున్న పునరావాస సదుపాయాల గురించి తెలుసుకొని, నక్సలిజాన్ని విడిచిపెట్టి ప్రశాంతమైన జీవితాన్ని గడపాలనే ఉద్దేశ్యంతో నిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన నలుగురు అజ్ఞాత సాయుధ దళ సభ్యులు (ఇందులో ఇద్దరు మహిళలు) ములుగు జిల్లా పోలీస్ సమక్షంలో జనజీవన స్రవంతిలో కలవడం జరిగింది అని తెలిపారు.వీరిలో ముగ్గురు పార్టీ సభ్యులు , ఒకరు మిలీషియా కమాండర్గా పనిచేశారు. జనజీవన స్రవంతిలో కలిసిన ఈ నలుగురు అజ్ఞాత మావోయిస్టులకు సరెండర్ పాలసీలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం నుండి ప్రతి ఒక్కరికీ రూ.25,000 చొపున పునరావాస నిమిత్తం నగదు రివార్డు అందజేశామన్నారు.ఈ సంవత్సరం జనవరి 2025 నుండి ఇప్పటివరకు ములుగు జిల్లాలో మొత్తం 84 మంది నిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన వివిధ హొదాల్లో ఉన్న సభ్యులు స్వచ్ఛందంగా ములుగు పోలీసుల సమక్షంలో జనజీవన స్రవంతిలో కలిశారు అని తెలిపారు. వీరందరికీ ప్రభుత్వ పునరావాస పథకం ప్రకారం తగిన సదుపాయాలు ఆర్థికసహాయం అందించబడుతోంది అని పేర్కొన్నారు.మావోయిస్టు పార్టీ బలహీనపడుతున్న నేపథ్యంలో క్రింది స్థాయి క్యాడర్లు పై నాయకత్వంపై అసంతృప్తితో రహస్య జీవితం వదిలి కుటుంబాలతో కలిసి శాంతియుత జీవితాన్ని ఎంచుకుంటున్నారు అని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భారతదేశంలో అత్యుత్తమ సరెండర్ పాలసీని అమలు చేస్తోంది అని అన్నారు. జనజీవన స్రవంతిలో కలిసిన అజ్ఞాత మావోయిస్టులకు నగదు రివార్డు, వైద్య సేవలు, పునరావాస సహాయం సమాజంలో తిరిగి స్థిరపడేందుకు పూర్తి మద్దతు అందిస్తుందన్నారు.మావోయిస్టులను జనజీవన స్రవంతిలో కలవమంటూ విజ్ఞప్తి చేస్తూ వివిధ పద్ధతుల్లో మాధ్యమాల ద్వారా అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులకు సమాచారం అందించడం జరుగుతుంది అని పేర్కొన్నారు. లొంగిపోయిన మావోయిస్టులు మిలీషియా కమాండర్ మడకం బంద్ది, పార్టీ సభ్యులు మడవి కౌసి, మడవి ఈడుమి, ముచకి దేవా లొంగిపోయారు.కార్యక్రమంలో వెంకటాపురం సి ఐ. ముత్యాల రమేష్,ఎస్ ఐ కొప్పుల తిరుపతిరావు,

# ఆసక్తి ఉన్నవారు దరఖాస్తు చేసుకోండి

మహబూబ్ నగర్ అక్టోబర్ 20(వుదయం ప్రతినిధి) తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ తెలంగాణ ప్రభుత్వంలో పని చేయుటకు ఆసక్తిగలవారు దరఖాస్తు చేసుకోవాలని కార్మిక ఉపాధి శిక్షణ ఫ్యాక్టరీల శాఖ రిజిస్టర్ రిక్రూట్మెంట్ ఏజెన్సీ జపాన్ ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపారు. ఇష్టమైన పుణ్యం కలిగిన కార్మికులు ఎస్ఎస్ డబ్ల్యూ పథకం కింద జపాన్లో పనిచేయుటకు టిఓఎంసిఓఎం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎస్ఎస్ డబ్ల్యూ జపాన్ ప్రభుత్వ పథకం ఈనెల 23న పాలమూరు జిల్లా కేంద్రంలోని బాలికల ఐటిఐ కాలేజీలో నిర్వహించినట్లు తెలిపారు. కాగా ఉదయం 10 గంటల నుండి మూడు గంటల వరకు ఎన్రోల్మెంట్ మెంట్ నిర్వహిస్తుందని ఈ కార్యక్రమానికి 23 నుండి 35 సంవత్సరాల వయసుగల వారు నమోదు కళాశాల సంస్థల నుండి జీఎన్ జీఎం డిప్లమా చేసిన వారు దరఖాస్తు చేసుకోవాలనికోరారు.కాగా జపాన్ శిక్షణ జపాన్లో పనిచేయుటకు అవసరమైన అదనపు వృత్తిపరమైన శిక్షణ హైదరాబాదులో అందించనున్నట్లు వారు తెలిపారు. విజయవంతంగా స్థానం పొందిన అభ్యర్థులకు సంవత్సరానికి 14 నుండి 16 లక్షల వేతలు అన్ని అలమనుసులను అందజేయనున్నట్టు వారు తెలిపారు. మిగతా వివరాల కొరకై 9440049520 గల నెంబర్ సంప్రదించాలని వారు కోరారు.

# రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై రైజింగ్ - 2047 సిటిజన్ సర్వే లో అందరూ పాల్గొనాలి

గద్వాల అక్టోబర్ 21 (వుదయం ప్రతినిధి)తెలంగాణా రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన ఈనెల 25 తో ముగియనున్న సర్వే తెలంగాణ రైజింగ్ – 2047 సిటిజన్ సర్వేకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోంది. ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వే లో కేవలం తెలంగాణ నుండే వివిధ ప్రాంతాల పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందచేశారు.భారత దేశ స్వాతంత్ర్యానికి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ – 2047 సిటిజన్ సర్వేను చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈనెల 25 వతేదీ తో ముగుస్తుంది. ఈ సర్వే రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ



అందుబాటులో ఉన్నందున సందర్శించి ప్రతీ ఒక్కరు తమ అమూల్యమైన సలహాలు సూచనలను అందించాల్సింగా జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ సంతోష్ ఒక ప్రకటనలో తెలియ చేశారు

# ఒకటవ వార్డు లో మున్సిపల్ సిబ్బంది నిర్లక్ష్యంపై కమిషనర్ కు మొరపెట్టుకున్న దేవోజు.



నర్సంపేట అక్టోబర్ 21 వుదయం ప్రతినిధి.నర్సంపేట పట్టణంలోని ఒకటవ వార్డు లోని గల్లీలో మున్సిపల్ సిబ్బంది నిర్లక్ష్యంతో డ్రైనేజీలో పారిశుధ్యం వేరుకపోవడాన్ని వార్డ్ మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. గత కొంతకాలంగా ఎక్కడి చెత్త అక్కడే వేరకపోతుందని రోడ్డు కు ఇరువైపులా పిచ్చి మొక్కలు పెరిగి గల్లీలు ఆడవిలా తలపిస్తున్నాయని, డ్రైనేజీ కాలువలు తీయక మురికితో నిండిపోయి ఎక్కడి నీరు అక్కడే నిలిచిపోయి దుర్వాసన వెదజల్లుతున్న డ్రైనేజ్ కాలువలను మున్సిపల్ సిబ్బంది కనీసం పట్టించు కోవడం లేదని అపరిశుభ్రతతో దోమలు తయారయ్యి ప్రజలు అనారోగ్యం పాలవుతున్నరని వాపోయారు. వర్షానికి మట్టి రోడ్లన్నీ బురదమయయి కనీసం నడవడానికి కూడా వీలు లేకుండా కాలు వేస్తే కాలు తీయలేని పరిస్థితి నెలకొందని గత 2 సంవత్సరల నుండి కనీసం మొరమైన పొయకొండ పోయండని నడవటానికి తగిన మరమతులైనా చేయండి అని మొరపెట్టుకున్న ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేదని మున్సిపల్ సిబ్బంది లోపమా లేక అధికారుల నిర్లక్ష్యమా అంటూ విమర్శించారు. ఒకరోజు తప్పి ఒక రోజు రావాల్సిన చెత్త బండి వారానికి ఒకసారి వస్తుందని చెత్త ఎక్కడ పోయాలో చెప్పగలరని కమిషనర్ ని ప్రశ్నించినారు. డ్రైనేజ్ కాలువ పక్కనే వేసిన మిషన్ భగీరథ పైపులైన్లు లీకేజై మిషన్ భగీరథ వాటర్ వదిలినప్పుడల్లా డ్రైనేజీ నీటిలో కలిసి కలుషితం అవడం జరుగుతుందని కమిషనర్ దృష్టికి తీసుకువచ్చిన ఇప్పటివరకు మరమ్మతులు మాత్రం జరగలేదని, వార్డులో పలుచోట్ల వీధి దీపాలు కాలిపోయి గత కొన్ని నెలలు అవుతుందని ఇప్పటివరకు కొత్త దీపాలు అమరచలేదని, ఈ చెత్తాచెదారానికి పిచ్చి మొక్కలు పెరిగి ప్రజలు బయటికి రావడానికి కూడా ఇబ్బందులు పడుతున్నారని ఇప్పటికైన వార్డులో పెరిగిన పిచ్చి మొక్కలను మున్సిపల్ సిబ్బంది చేత తొలగించి డ్రైనేజ్ కాలువల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని పూర్తిగా శుభ్రం చేయించి, డ్రైనేజ్ కాలువల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లించి వార్డులో ప్రతి గల్లీకి ఫాగింగ్ కొట్టించగలరని కమిషనర్ను వేడుకొన్నారు.

# తెలంగాణ రైజింగ్ - 2047 సిటిజన్ సర్వే లో పాల్గొనండి

25 తో ముగియనున్న సర్వే – జిల్లా కలెక్టర్



హనుమకొండ, అక్టోబర్ 21(వుదయం జిల్లా ప్రతినిధి) : తెలంగాణా రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన "తెలంగాణ రైజింగ్ – 2047 " సిటిజన్ సర్వే కు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందని,ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వే లో కేవలం తెలంగాణ నుండే వివిధ ప్రాంతాల నుండి పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అండిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.భారత దేశ స్వాతంత్ర్యం వచ్చి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం "తెలంగాణ రైజింగ్ – 2047 " సిటిజన్ సర్వేను చేపట్టిందని ఆ ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈనెల 25 వతేదీ తో ముగుస్తుందని, ఈ సర్వే రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉన్నందున అనే వెబ్సైట్ లో సందర్శించి ప్రతీ ఒక్కరు తమ సలహాలు ,సూచనలను అందించాల్సింగా కోరారు.

# జిల్లా కలెక్టర్ కు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన టిజీవో నాయకులు

హనుమకొండ, అక్టోబర్ 21(వుదయం జిల్లా ప్రతినిధి) : తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్నమనేని జగన్ మోహన్ రావు ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ను టీ.జీ.ఓ. నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు లో క్రియాశీలక పాత్ర పోషించే గెజిటెడ్ అధికారులు జిల్లా ను ముందు వరుసలో ఉంచే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీజీఓ అధ్యక్షులు శ్రీనివాస్ కుమార్, కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ కుమార్, వెంకటేశ్వరరావు, మేన శ్రీను, సంజీవరెడ్డి, భాను ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి కోల రాజేష్ కుమార్, బాలరాజు, రవీందర్ సింగ్, నవీన్, కోశాధికారి రాజేష్ కుమార్, మాధవరెడ్డి, రఘుపతి రెడ్డి మరియు జయంతి హాజరు అయ్యారు

# వరి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి..

డివిజన్ ప్రాజెక్టు మేనేజర్ అనిల్



రాయపర్తి అక్టోబర్ 21 (వుదయం ప్రతినిధి): వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు రైతులు సద్వినియోగం చేసుకోవాలని డివిజన్ ప్రాజెక్ట్ మేనేజర్ అనిల్ అన్నారు. మంగళవారం మండలంలోని మైలారం పేర్కవేడు రాయపర్తి గ్రామాలలో ఇందిరా క్రాంతి పథకం ఆధ్వర్యంలో పి పి సి సెంటర్స్ కొనుగోలు చేసే కేంద్రాలను డివిజన్ ప్రాజెక్ట్ మేనేజర్ అనిల్ సందర్శించి ఆ రైతు తో తేమశాతం తగ్గించి కొనుగోలు కేంద్రానికి తెచ్చినట్లయితే వెంటనే కంటాలు వేసి రైతులకి ఎలాంటి సమన్య లేకుండా అధికారులు దగ్గర ఉండి కొనుగోలు చేయాలని పాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఐ బి ఏ పి యం రాజు , ఏపీఎం రవీందర్ , సీసీ స్వామి సమ్మయ్య, సుధాకర్, సిఏలు కమిటీ మెంబెర్స్ తదితరులు పాల్గొన్నారు.

# పిడుగుపాటుకు రైతు మృతి



అలంపూర్ అక్టోబర్ 21 (వుదయం ప్రతినిధి)జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ తాలూకా రాజోలి మండలం ముండ్లదీన్నె గ్రామానికి చెందిన కుర్వ మద్దిలేటి (42) పొలము పనులు చేసుకుంటుండగా అకస్మాత్తుగా కురిసిన వర్షానికి పిడుగు పడి అక్కడి కక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య, ఒక కుమారుడు ఒక కూతురు ఉన్నారు మద్దిలేటి ఆకస్మిక మృతి పట్ల ముండ్లదీన్నె గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి.

# ఎస్పీని కలిసిన బిజెపి నాయకులు



నారాయణపేట అక్టోబర్ 20(వుదయం ప్రతినిధి) జిల్లా ఎస్పీగా వచ్చిన డాక్టర్ జి.వినీత్ ను మంగళవారం రాష్ట్ర బిజెపి సీనియర్ నేత,రాష్ట్ర క్రమశిక్షణా సంఘం సభ్యుడు నాగురావు నామాజి ,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రతంగ పాండు రెడ్డి మర్యాదపూర్వకంగా కలసి సన్మానించి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.ఈసందర్భంగా జిల్లాలోని పలు అంశాలపై ఎస్పీ తో చర్చించారు. వారితో పాటు బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు పగడాకుల శ్రీనివాసులు ,జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీ శ్యామ్ సుందర్ గౌడ్,మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి రఘు రామయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# దీపావళి శుభాకాంక్షలు బిజెపి రాష్ట్ర నాయకుడు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి



ఊర్కొండ న్యూస్ 21వుదయం ప్రతినిధినాగర్ కర్నూల్ జిల్లా కబడ్డీ మరియు కరాటే అసోసియేషన్ అధ్యక్షులు బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు ముచర్ల జనార్దన్ రెడ్డి దీపావళి పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారుభక్తి, శ్రద్ధలతో సుఖ-సంతోషాలతో ఇంటిల్లిపాది దీపావళి పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. అందరి బతుకుల్లో అలుముకున్న అజ్ఞానపు చీకట్లు వైదొలగాలని కోరారు. అందరి కుటుంబాల్లో దీపావళి దివ్య కాంతులు వెలగాలని కోరారు. మంచిపై చెడు సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను జరుపుకుంటారని అన్నారు. ప్రతీ ఒక్కరూ ఆయుర్ ఆరోగ్యాలతో, సుఖ సంతోషాలతో, సిరిసంపదలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. దీపాన్ని పరబ్రహ్మ స్వరూపంగా, మనో వికాసానికి, ఆనందానికి, సద్గుణానికి నిదర్శనంగా భావిస్తారని అన్నారు. అందుకే, దీపావళి రోజున లక్ష్మీ దేవిని ఆరాధిస్తారని అన్నారు. దీపావళి అంటే దీపాల వరుస అని, దీన్ని రెండు రోజుల పాటు నిర్వహించుకుంటారని చెప్పారు. ఆశ్వయుజ అమావాస్య రోజున దీపావళి..ఆశ్వయుజ బహుళ చతుర్దశిని నరాక చతుర్దశిగా నిర్వహించుకోవడం ఆనవాయితీగా మారిందన్నారు. ప్రతి శుభకార్యంలో ముందుగా జ్యోతిని వెలిగించి ప్రారంభిస్తారని ఆయన తెలిపారు.

# గ్రీన్ స్టార్ హాస్పిటల్ లో ఆప్తమాలజీ యూనిట్ ప్రారంభం.



నర్సంపేట అక్టోబర్ 21 వుదయం ప్రతినిధి. నర్సంపేట పట్టణంలో గ్రీన్ స్టార్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో ఆప్తమాలజీ కంటి వైద్య యూనిట్ ను ప్రారంభించినట్లు గ్రీన్ స్టార్ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ లెక్కల విద్యాసాగర్ రెడ్డి తెలిపారు. నేటి నుండి హాస్పిటల్ లో కంటి వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని కంటి ఆపరేషన్లు కంటిలో పోరా, లెన్స్ లాంటి ఆపరేషన్లు కూడా చేయబడుని డయాబెటిక్ పేషెంట్లకు కంటి పరీక్షలు ఉచితంగా నిర్వహించబడును అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకతీయ మెడికల్ కాలేజ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డెర్మటాలజిస్ట్ డాక్టర్ విద్య కంటి, వైద్య నిపుణులు నామాల అనిల్, గ్రీన్ స్టార్ హాస్పిటల్ డైరెక్టర్లు బీరం నాగిరెడ్డి, నాయుడు శ్రీనివాస్, అనంతగిరి రవి ,గోనె యువరాజు, రవి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కోడి పందాల స్థావరాలపై ఆకస్మిక దాడులు..

వెంకటాపురం అక్టోబర్ 21 (వుదయం ప్రతినిది )ఈరోజు సాయంత్రం అందాజ 5 గంటల సమయం లో నమ్మదగిన సమాచారంతో తిప్పాపురం గ్రామ సమీపంలో కోడిపందాలు ఆడుతున్నారనే సమాచారం మేరకు వెంకటాపురం సిఐ ముత్యం రమేష్ , ఎస్సై తిరుపతి రావు పోలీస్ స్టేషన్ సిబ్బందితో కలిసి రైడ్ నిర్వహించగా సంఘటన స్థలంలో నలుగురు వ్యక్తులు పట్టుబడటం జరిగింది. వారివద్ద నుండి రూ.4000 మూడు కోడిపుంజులు, 8 కత్తులు ,26 ద్విచక్ర వాహనాలు లభించినాయి. వీటిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలపడం జరిగింది.చట్ట వ్యతిరేక సంఘటనలకు పాల్పడితే ఎంతటివారికైనా శిక్ష తప్పదని హెచ్చరించడం జరిగింది.




# బిజినెస్



## రికార్డు స్థాయుల నుంచి కిందకు జారిన బంగారం, వెండి ధరలు



రికార్డు స్థాయికి చేరిన బంగారం, వెండి ధరలు ఒక్కసారిగా నేలచూపులు చూస్తున్నాయి. ధనత్రయోదశి సందర్భంగా భారీగా నగల అమ్మకాలు జరిగిన మరుసటి రోజే, మంగళవారం ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడంతో వెండి, పసిడి ధరలు గణనీయంగా పతనమయ్యాయి. సోమవారం చారిత్రక గరిష్ఠాలను తాకిన బంగారం, వెండి.. ఈరోజు అమ్మకాల ఒత్తిడికి గురయ్యాయి.దేశీయ మార్కెట్లో వెండి ధరలో భారీ పతనం కనిపించింది. ఇండియా బులియన్ అండ్ జువెలర్స్ అసోసియేషన్ ప్రకారం, నిన్న కిలో వెండి ధర ఏకంగా 7 శాతం పడిపోయింది. దీంతో కిలో వెండి ధర రూ. 1,71,275 నుంచి రూ. 1,60,100కి తగ్గింది. ఈ ప్రభావం సిల్వర్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్ కూడా తీవ్రంగా పడింది. గత ఏడాదిలో 65-70 శాతం రాబడినిచ్చిన ఈ ఫండ్స్, ఒక్కరోజే 7 శాతం వరకు నష్టపోయాయి. అంతర్జాతీయంగా వెండి సరఫరా మెరుగుపడటం,

ల సురక్షిత పెట్టుబడిగా డిమాండ్ తగ్గడంతో ధరలు తగ్గుముఖం పట్టాయి.మరోవైపు అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధర కూడా తగ్గింది. సోమవారం ఆల్-టైమ్ గరిష్ఠ స్థాయి $4,381.21 డాలర్లను తాకిన స్పాట్ గోల్డ్, మంగళవారం 0.3 శాతం తగ్గి ఔన్సుకు $4,340.29 డాలర్ల వద్ద ట్రేడ్ అయింది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను మరింత తగ్గించవచ్చన్న అంచనాలతో ఇన్వెస్టర్లు లాభాలను స్వీకరించారు. కాగా, మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ ఈరోజు మధ్యాహ్నం 1:45 నుంచి 2:45 గంటల వరకు ప్రత్యేక ముహూరత్ ట్రేడింగ్ జరగనుంది.అయితే, ధరలు తగ్గినప్పటికీ పండుగ డిమాండ్ మాత్రం బలంగానే ఉంది. ఆల్ ఇండియా జెమ్ అండ్ జువెలరీ ప్రమోషన్ కౌన్సిల్ వెల్లడించిన వివరాల ప్రకారం, ధనత్రయోదశి రెండు రోజుల్లో దేశవ్యాప్తంగా దాదాపు 50 నుంచి 60 టన్నుల నగల అమ్మకాలు జరిగాయి. వీటి విలువ సుమారు రూ. 85 కోట్లుగా నమోదైంది. గతేడాదితో పోలిస్తే అమ్మకాల పరిమాణం ఒకేలా ఉన్నా, ధరలు పెరగడంతో మొత్తం విలువలో 35-40 శాతం వృద్ధి కనిపించిందని ఆ సంస్థ తెలిపింది. ముఖ్యంగా వెండి అమ్మకాలు ఈ సీజన్‌లో రెట్టింపు అయ్యాయని పేర్కొంది. దీపావళి, భాయ్ దూజ్‌తో కలిపి ఐదు రోజుల పండుగ సీజన్‌లో మొత్తం అమ్మకాలు 100 నుంచి 120 టన్నులకు చేరవచ్చని అంచనా వేస్తున్నారు.

## చౌకగా లభించే సిఎన్‌జి కార్లు ఇవే!




మార్కెట్లో తక్కువ ధరకి లభించే కార్లలో చాలా వాటిలో సీఎన్‌జీ వేరియంట్లు అందుబాటులో ఉన్నాయి. పెట్రోల్ ధరలు భరించలేం అనుకునేవాళ్ల కోసం మార్కెట్లో ఎలక్ట్రిక్ కార్లు, సీఎన్‌జీ కార్ల వంటి ఆప్షన్స్ ఉన్నాయి. అయితే ఇందులో ఎలక్ట్రిక్ కార్ల ధరలు కాస్త ఎక్కువగా ఉంటాయి. ఇక మిగిలింది సీఎన్‌జీ ఒక్కటే. పెట్రోల్‌తో పోలిస్తే సీఎన్‌జీ ధరలు తక్కువ. పైగా సీఎన్‌జీ ఇచ్చే మైలేజ్ చాలా ఎక్కువ. అందుకే చాలామంది సీఎన్‌జీ ఆప్షన్ ఉన్న కార్లను ఎంచుకుంటున్నారు. ప్రస్తుతం మార్కెట్లో తక్కువ ధరకు లభిస్తున్న బెస్ట్ సీఎన్‌జీ కార్స్‌పై లుక్కేస్తే.. ప్రస్తుతం మార్కెట్లో ఉన్న బెస్ట్ బడ్జెట్ ఫ్యామిలీ సీఎన్‌జీ కారుగా మారుతి వ్యాగన్ ఆర్‌ని చెప్పుకోవచ్చు. ఈ కారు సీఎన్ జీ మోడల్ ధర రూ. 5.89 లక్షల నుంచి ప్రారంభమవుతుంది. 998 సీసీ ఇంజిన్ తో వస్తుంది. 56 పిఎస్ పవర్, 92.1 ఎన్ఎమ్ టార్క్ జనరేట్ చేస్తుంది. ఇది కిలోకు 34.05 కిలోమీటర్ల మైలేజీని అందిస్తుంది. ఆరు ఎయిర్‌బ్యాగులు, ఎబిఎస్, ఇఎస్‌పి మొదలైన సేఫ్టీ ఫీచర్స్ ఉన్నాయి. విశాలమైన క్యాబిన్ తో ఫ్యామిలీకి అనుకూలంగా ఉంటుంది. బెస్ట్ బడ్జెట్ కారుగా పేరు పొందిన ఆల్టో కె10 లో కూడా సిఎన్‌జి ఆప్షన్ ఉంది. దీని ధర రూ. 4.82 లక్షల నుంచి ప్రారంభమవుతుంది. ఇందులో కూడా వ్యాగన్ ఆర్ లో ఉన్న 998సీసీ ఇంజిన్ ఉంటుంది. ఇది 56 పీఎస్ పవర్, 82.1 ఎన్ఎం టార్క్‌ను జనరేట్ చేస్తుంది. ఇది కిలోకు 33.85 కిలోమీటర్ల మైలేజీని అందిస్తుంది. ఇందులో కూడా ఆరు ఎయిర్‌బ్యాగులు, బ్యాక్ సెన్సార్ల వంటి ఫీచర్లు ఉన్నాయి. మినీ ఎస్‌యూవీగా పిలిచే మారుతి ఎస్-ప్రెస్సో సిఎన్‌జి మోడల్ ధర రూ. 4.62 లక్షల నుంచి ప్రారంభమవుతుంది. ఇది 1.0 -లీటర్ మారుతి కె సిరీస్ ఇంజిన్‌ను కలిగి ఉంది. ఇది 56పీఎస్ పవర్, 82.1 ఎన్ఎం టార్క్‌ను జనరేట్ చేస్తుంది. ఇది కిలోకు 32.73 కిలోమీటర్ల మైలేజీని ఇస్తుంది. డ్యుయల్ ఎయిర్‌బ్యాగులు, ఏబీఎస్, పార్కింగ్ సెన్సార్ల వంటి ఫీచర్లతో వస్తుంది. బడ్జెట్ లో ప్రీమియం లుక్ కావాలనుకునేవారికి మారుతి సెలెరియో సూట్ అవుతుంది. దీని సిఎన్‌జి వేరియంట్ ధర రూ. 5.98 లక్షల నుంచి ప్రారంభమవుతుంది. ఇందులో 998 సీసీ ఇంజిన్ ఉంటుంది. ఇది 56 పీఎస్ పవర్, 82.1 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఇది కిలోకు 34.43 కిలోమీటర్ల మైలేజ్ ఇస్తుంది. ఆరు ఎయిర్‌బ్యాగులు, ఏబీఎస్ వంటి సేఫ్టీ ఫీఛర్లు ఉన్నాయి. ఇక టాటా నుంచి బడ్జెట్ లో మరో సిఎన్‌జి ఆప్షన్ ఉంది. అదే టియాగో సీఎన్‌జీ. దీని ధర రూ. 5.49 లక్షల నుంచి ప్రారంభమవుతుంది. 1.2-లీటర్ ఇంజిన్.. 72 పీఎస్ పవర్, 95 ఎన్ఎం టార్క్ ఉత్పత్తి చేస్తుంది. కిలోకి 28.06 కిలోమీటర్ల మైలేజీ ఇస్తుంది. 4 స్టార్ గ్లోబల్ సేఫ్టీ రేటింగ్ కలిగిన కారు.

## ఆర్‌బీఎల్ బ్యాంక్ వృద్ధికి భారీ అవకాశాలు




ఆర్‌బీఎల్ బ్యాంకులో ఎమిరేట్స్ ఎన్‌బీడీ బ్యాంక్ వచ్చే జూన్ కల్లా 3 బిలియన్ డాలర్ల (సుమారు రూ.26,400 కోట్ల) పెట్టుబడి పెడుతుందని ఆర్‌బీఎల్ ఎండీ, సీఈఓ ఆర్.సుబ్రమణ్యకుమార్ చెప్పారు. ఆర్థిక సేవల రంగంలో ఇంత భారీ విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి (ఎఫ్‌డీఐ) రావడం ఇదేనని వివరించారు. ఈ పెట్టుబడికి నియంత్రణ సంస్థలు, ప్రభుత్వ అనుమతులు లభించాల్సి ఉందని చెప్పారు. 'ఎన్‌బీడీ పూర్తిస్థాయి అనుబంధ సంస్థగా ఆర్‌బీఎల్ బ్యాంక్ మారుతుంది. భారత్‌లో కార్యకలాపాలు సాగించే, నమోదిత విదేశీ బ్యాంక్ సబ్సిడరీ'గా ఉందని పేర్కొన్నారు. 'ప్రస్తుతం కంటే కొన్ని రెట్లు అభివృద్ధి చెందేందుకు ఈ భారీ పెట్టుబడి ఉపయోగ పడుతుంది. దేశంలోని పెద్ద బ్యాంకుల్లో ఒకటిగా మారాలన్న మా ఆకాంక్ష నెరవేరుతుంద'ని తెలిపారు. సంపద నిర్వహణ సేవల్లోకి ప్రవేశించేందుకు, కార్పొరేట్ సంస్థలకు భారీమొత్తం రుణాలిచ్చేందుకు ఎన్‌బీడీ పెట్టుబడి ఉపకరిస్తుందన్నారు. ఎఫ్‌డీఐ వస్తే, తమ బ్యాంక్ మూలధన నిష్పత్తి ప్రస్తుత 15% నుంచి ఒక్కసారిగా 40 శాతానికి పెరుగుతుందని చెప్పారు. తమ బ్యాంకులో ఎన్‌బీడీ వాటా కొనుగోలు ప్రతిపాదనపై, నవంబరు 19న వాటాదార్ల అసాధారణ సర్వసభ్య సమావేశాన్ని కొల్హాపూర్‌లో నిర్వహిస్తున్నట్లు సుబ్రమణ్య కుమార్ వెల్లడించారు. ఎఫ్‌డీఐ వల్ల ఎన్‌బీడీకి ఆర్‌బీఎల్‌లో 60% వాటా లభిస్తుందని, మరో 26% వాటా కోసం ఓపెన్ ఆఫర్ ఇస్తుందని వివరించారు. సెబీ నిబంధనలను అనుసరించి, ఆర్‌బీఎల్ బ్యాంకులో ఎన్‌బీడీ వాటా 74 శాతానికి మించకుండా చూస్తామన్నారు. దేశీయంగా ప్రస్తుతం ఆర్‌బీఎల్ బ్యాంకుకు 564 శాఖలుండగా, టోకుగా రుణాలిచ్చే ఎన్‌బీడీకి చెందిన డబ్ల్యూఓఎన్‌కు 3 శాఖలున్నాయి. జపాన్‌కు చెందిన ఎస్ఎంబీసీ సంస్థ యెస్ బ్యాంకులో 24% వాటాను రూ.16,300 కోట్లకు కొనుగోలు చేసిన కొద్ది కాలంలోనే, ఆర్‌బీఎల్ బ్యాంకులో ఎన్‌బీడీ పెట్టుబడి ప్రకటన రావడం గమనార్హం.


## ట్రంప్‌నకు ఎదురుదెబ్బ! భారత ఎజెండాకు యూరోపియన్ కౌన్సిల్ ఆమోదం



భద్రత, రక్షణ భాగస్వామ్యాన్ని స్థాపించే దిశగా పనిచేయాలనే ఉద్దేశ్యాన్ని కౌన్సిల్ గుర్తించింది. ఇది సముచితమైతే, రక్షణ పారిశ్రామిక సహకారానికి కూడా దారితీస్తుందని యూరోపియన్ కౌన్సిల్ ప్రకటన పేర్కొంది. ఉక్రెయిన్‌పై రష్యా దూకుడుగా చేస్తున్న యుద్ధం అన్ని అంశాలపై ఇయు భారతదేశంతో సంభాషణను కొనసాగిస్తుందని పేర్కొంది. యూరోపియన్ కమిషన్ గతంలో ప్రకటించిన కొత్త వ్యూహాత్మక ఇయు భారత్ ఎజెండా తీర్మానాలను సోమవారం (అక్టోబర్ 20, 2025) యూరోపియన్ కౌన్సిల్ ఆమోదించింది. ఇయు- భారతదేశం మధ్య సంబంధాలను మరింతగా పెంచుకోవడానికి బలమైన ప్రోత్సాహాన్ని కూడా ఇది స్వాగతించింది. సుంకాల ద్వారా వ్యాపారం చేయాలని భారతదేశంపై నిరంతరం ఒత్తిడి తెస్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఇది ఎదురుదెబ్బ. బెల్జియంకు చెందిన కౌన్సిల్, 27 సభ్య దేశాల ఆర్థిక కూటమి మొత్తం రాజకీయ దిశ, ప్రాధాన్యతలకు బాధ్యత వహిస్తుంది. ఈ సంవత్సరం చివరి నాటికి భారతదేశం- ఇయు స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్నిముగించడానికి రెండు వైపులా చేసిన ప్రయత్నాలు ఫలించాయి. ఈ వారం ఎజెండా ముగింపులు ఇయు- భారతదేశం సంబంధాలను మరింతగా పెంచే దాని లక్ష్యాన్ని సమర్థించాయి. ఇందులో ఉమ్మడి కమ్యూనికేషన్, శ్రేయస్సు, స్థిరత్వం, సాంకేతికత, ఆవిష్కరణలు, భద్రత, రక్షణ, కనెక్టివిటీ, ప్రపంచ సమస్యలు ఉన్నాయి. యూరోపియన్ కమిషన్-భారత ప్రభుత్వం ఈ సంవత్సరం చివరి నాటికి తుది నిర్ణయం తీసుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్న సమతుల్య, ప్రతిష్టాత్మకమైన, పరస్పర ప్రయోజనకరమైన, ఆర్థికంగా అర్థవంతమైన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని ఖరారు చేసే ప్రయత్నాలను కౌన్సిల్ ప్రత్యేకంగా స్వాగతిస్తుంది అని యూరోపియన్ కౌన్సిల్ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ ఒప్పందంలో మార్కెట్ యాక్సెస్‌ను విస్తరించడం, వాణిజ్య అడ్డంకులను తొలగించడం, స్థిరమైన అభివృద్ధిని ప్రోత్సహించడం వంటి నిబంధనలు ఉండాలి అని ప్రకటన పేర్కొంది. పరస్పర విశ్వాసం, గౌరవం సూత్రాల ఆధారంగా భద్రత, రక్షణ విషయాలలో ఇయు - భారతదేశం మధ్య సన్నిహిత సహకారం చాలా ముఖ్యమైనదని యూరోపియన్ కౌన్సిల్ వెల్లడించింది.

## ఏఐ వల్ల ఉద్యోగాల కోత ఉండదు

కృత్రిమ మేధ (ఏఐ) వినియోగం వల్ల తమ బ్యాంకులో ఉద్యోగుల కోత ఉండదని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ సీఈఓ, ఎండీ శశిధర్ జగదీశన్ ప్రకటించారు. అయితే బ్యాకెండ్‌లో ఉన్నవారు సాంకేతికత పైపు రావడానికి ఇది మంచి అవకాశాన్ని అందిస్తుందని వివరించారు. జెనరేటివ్ ఏఐతో పాటు మరికొన్ని సాంకేతిక విభాగాల్లో బ్యాంక్ నుంచి పరిశోధనలు జరుగుతున్నాయని, దీని వల్ల ప్రయోజనాలు వచ్చే 18-24 నెలల్లో కనిపిస్తాయని శశిధర్ వెల్లడించారు. గత 6 నెలల్లో కొత్తగా నియమించుకున్న 5,000 మందితో కలిపి ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబరు చివరికి బ్యాంకులో మొత్తం 2.20 లక్షల మంది సిబ్బంది ఉన్నారు. కొత్త సాంకేతికతల వల్ల ఉద్యోగులు పనిచేసే విధానాలు, స్థానాలు మారతాయి కానీ, వారిని తొలగించేది ఉండదని స్పష్టం చేశారు. ఉద్యోగుల వలసలు కొనసాగుతాయని పేర్కొన్నారు.



## టాటా గ్రూప్‌నకు ఈ వారం చాలా కీలకం..

బోర్డు నియామకాల్లో.. పాలనా అంశాల్లో టాటా గ్రూప్‌లో వివాదం ఏర్పడిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో టాటా ట్రస్ట్స్‌కు, గ్రూప్ ప్రధాన సంస్థ టాటా సన్స్‌కు ఈ వారం కీలకంగా మారవచ్చు. ట్రస్టీలు వేణు శ్రీనివాసన్, మెహ్లీ మిస్త్రీ పదవీకాలం టాటా సన్స్‌లో ఈ వారం ముగియనుండగా.. వీరి పునర్నియామకాలపై ఉత్కంఠ నెలకొంది. బోర్డు ఆమోదం లభించిన వెంటనే ఈ పదవులు జీవితకాల నియామకాలుగా మారతాయి. సర్ దోరాబ్‌జీ టాటా ట్రస్ట్ బోర్డు వైస్ ఛైర్మన్, ట్రస్టీగా వేణు శ్రీనివాసన్ పదవీ కాలాన్ని మరోసారి కొనసాగించాలన్న తీర్మానాన్ని టాటా ట్రస్టులు పంపిణీ చేశాయి. ఆయన పదవీకాలం సోమవారంతో ముగుస్తుంది. ఎస్‌డీటీటీ బోర్డులో నోయెల్ టాటా, శ్రీనివాసన్, విజయ్‌సింగ్, ప్రమిత్ జవేరి, మిస్త్రీ, డేరియస్ ఖంబాటా ఉన్నారు. మెహ్లీ మిస్త్రీ పదవీకాలం కూడా మరికొన్ని రోజుల్లో ముగియనుంది. ఇప్పటికే అభిప్రాయభేదాలతో టాటాసన్స్ నుంచి విజయ్ సింగ్‌ను తప్పించడం సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. టాటా సన్స్ బోర్డులో కొత్త డైరెక్టర్ల నియామకాల అంశంలో టాటా ట్రస్టీలు, మిస్త్రీ కుటుంబానికి మధ్య భిన్నాభిప్రాయాలు తలెత్తాయి. నోయల్ కొంతమంది పేర్లను సూచించగా, మెహ్లీ మిస్త్రీ వర్గీయులు ఇందుకు మద్దతు పలికారా, లేదా అన్నది తెలియరాలేదు. విజయ్‌సింగ్‌ను నామినీ డైరెక్టర్‌గా తిరిగి నియమించడాన్ని సెప్టెంబరు 11న జరిగిన ఓటింగ్‌ను నలుగురు ట్రస్టీలు వ్యతిరేకించారు. గతంలో కీలక నిర్ణయాలకు సంబంధించిన సమావేశాల సమాచారం టాటా సన్స్ బోర్డు నుంచి తమకు రాలేదన్నది వారి ఆరోపణ.





# చక్కని ఆరోగ్యం



## వంటకు ఏ నూనె మంచిది..?

పండుగలైనా, రోజువారీ వంటకమైనా... నూనె లేకుండా ఆహారం తయారు చేయలేము. చాలా ఇళ్లలో వంట కోసం ఆవ నూనె లేదా శుద్ధి చేసిన డాల్డా నూనెను ఉపయోగిస్తారు. అయితే వీటిని ఆరోగ్యానికి అంత మంచివిగా భావించరు. అందుకే ఏ నూనెలు వాడితే మన గుండె ఆరోగ్యంగా ఉంటుంది.. బరువు పెరగకుండా ఉంటాము అనే దానిపై నిపుణుల కీలక విషయాలు చెప్పారు. ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజిస్టుల ప్రకారం.. సరైన వంట నూనెను ఎంచుకోవడం వల్ల మన ఆరోగ్యానికి ఎప్పుడూ హాని జరగదు. కొబ్బరి నూనె: కొబ్బరి నూనెను మనం చాలా సంవత్సరాలుగా వాడుతున్నాం. కానీ చాలా మంది వంట కోసం దీన్ని ఉపయోగించరు. ఈ నూనెతో వండిన ఆహారం త్వరగా చెడిపోదు లేదా కాలిపోదు. ఇది తక్కువ జిడ్డుగలది. కొబ్బరి నూనె శరీరానికి తక్షణ శక్తిని అందిస్తుంది. వేరుశెనగ నూనె: వంట కోసం వేరుశెనగ నూనెను కూడా ఉపయోగించవచ్చు. ఇందులో ఆరోగ్యానికి మేలు చేసే అనేక పోషకాలు ఉన్నాయి. ఈ నూనెలో వండిన ఆహారం కూడా ఎక్కువ కాలం చెడిపోకుండా ఉంటుంది. నెయ్యి: భారతీయ వంటశాలలలో నెయ్యిని శతాబ్దాలుగా వాడుతున్నారు. నెయ్యి కొంచెం ఖరీదైనది అయినప్పటికీ.. దీన్ని వంటకు ఉపయోగించవచ్చు. అయితే, దీన్ని మితంగా వాడటం చాలా ముఖ్యం. అవకాడో నూనె: అవకాడో నూనెను కూడా ఉత్తమ నూనెలలో ఒకటిగా పరిగణిస్తారు. ఇది ఆహ్లాదకరమైన వాసన కలిగి ఉంటుంది. ఇందులో తయారుచేసిన ఆహారాలు బాగా నిల్వ ఉంటాయి. ముఖ్యంగా ఇందులో వేయించిన ఆహారాన్ని తినడం వల్ల కూడా ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం తక్కువ.

మీరు ఈ నూనెలలో దేనిని ఉపయోగించినా దానిని మితంగా వాడండి. ఎందుకంటే ఏదైనా అధికంగా తినడం హానికరం. అందుకే మితంగా వాడటం వల్ల ఖచ్చితంగా ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి.

## రోజూ నాలుగు ఈ పండ్లు తిన్నారంటే..!



ఈ రోజుల్లో చాలా మంది బొడ్డు కొవ్వు సమస్యతో పోరాడుతున్నారు. పరిష్కారంగా వారంతా జిమ్ లేదా మార్కెట్లో లభించే ఖరీదైన, రసాయనాలతో నిండిన ఉత్పత్తుల వైపు చూస్తున్నారు. దీని ప్రభావం నెమ్మదిగా లేదా శాశ్వతంగా ఉండదు. కానీ, ఆయుర్వేద పద్ధతులను ఉపయోగించడం వల్ల బొడ్డు కొవ్వు తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు. నేటి వేగవంతమైన,ఒత్తిడితో కూడిన జీవితం అన్ని వయసుల వారిని ఏదో ఒక విధంగా ప్రభావితం చేసింది. ఆహారపు అలవాట్లు క్షీణించాయి. నిద్రలేమి వెంటాడుతోంది. శరీర కార్యకలాపాలు దాదాపు సున్నా అయ్యాయి. అటువంటి పరిస్థితిలో మన శరీరంలో మనం తక్కువ శ్రద్ధ చూపే భాగం అంటే కడుపు ఎక్కువగా ప్రభావితమవుతుంది. సాధారణంగా బొడ్డు కొవ్వు అని పిలువబడే ఉదర కొవ్వు ఆరోగ్యానికి ప్రమాదకరం. ఇది క్రమంగా మధుమేహం, అధిక రక్తపోటు, గుండె సంబంధిత వ్యాధులకు దారితీస్తుంది. ఈ రోజుల్లో చాలా మంది ప్రజలు ఈ సమస్యతో పోరాడుతున్నారు. పరిష్కారంగా వారంతా జిమ్ లేదా మార్కెట్లో లభించే ఖరీదైన, రసాయనాలతో నిండిన ఉత్పత్తుల వైపు చూస్తున్నారు. దీని ప్రభావం నెమ్మదిగా లేదా శాశ్వతంగా ఉండదు. కానీ, ఆయుర్వేద పద్ధతులను ఉపయోగించడం వల్ల బొడ్డు కొవ్వు తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు. టమాటాలను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల శరీరంలో వాత, పిత్త, కఫ సమతుల్యతను కాపాడుకోవడానికి సహాయపడతాయి. అవి సహజమైన డిటాక్స్‌గా పనిచేస్తాయి. శరీరాన్ని తేలికగా, శుభ్రంగా, శక్తివంతంగా ఉంచుతాయి. ముఖ్యంగా, వీటిని ఏ వయసు వారైనా ఆహారంలో చేర్చుకోవచ్చు. ఎటువంటి దుష్ప్రభావాలు ఉండవు. రోజుకు రెండుసార్లు భోజనానికి ముందు 3 నుండి 4 పండిన టమోటాలు తినడం వల్ల బొడ్డు కొవ్వు క్రమంగా తగ్గుతుంది. టమాటాలలోని పోషకాలు శరీర జీవక్రియను పెంచుతాయి. ఇది కొవ్వును వేగంగా కాల్చడానికి సహాయపడుతుంది. టమోటాలలో లైకోపీన్ అనే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్ ఉంటుంది, ఇది శరీరం నుండి హానికరమైన విషాన్ని బయటకు పంపడంలో సహాయపడుతుంది. శరీరం లోపలి నుండి శుభ్రంగా ఉన్నప్పుడు, జీవక్రియ కూడా మెరుగ్గా పనిచేస్తుంది. టమాటాలలో విటమిన్లు ఎ, సి, పొటాషియం, ఫైబర్ కూడా పుష్కలంగా ఉంటాయి. ఫైబర్ మిమ్మల్ని ఎక్కువసేపు కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తుంది. ఇది అతిగా తినకుండా నిరోధిస్తుంది. కేలరీలను నెమ్మదిగా బర్న్ చేయడంలో సహాయపడుతుంది. టమోటాలను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ మెరుగుపడుతుంది. గ్యాస్, అజీర్ణం, కడుపు ఉబ్బరం వంటి సాధారణ కడుపు సమస్యలను తగ్గిస్తుంది. అల్పాహారం, రాత్రి భోజనానికి ముందు టమాటాలు తినడం వల్ల వేగవంతమైన ఫలితాలు కనిపిస్తాయి. కొంతమంది రుచి కోసం కొద్దిగా రాతి ఉప్పు, నల్ల మిరియాలు కూడా కలుపుకుంటారు. ఇది మరింత రుచికరమైనదిగా చేస్తుంది. శరీరంలో మంట లేదా వేడిని నివారిస్తుంది.

## గోళ్లు కొరికే అలవాటు ఉందా!



చాలా మందికి గోళ్లు కొరికే అలవాటు ఉంటుంది. పనిలో బిజీగా ఉన్నప్పుడు, ఆందోళన చెందుతున్నప్పుడు లేదా ఆలోచిస్తున్నప్పుడు తెలియకుండానే గోళ్లు కొరుకుతారు. కానీ అది వారి ఆరోగ్యానికి తీవ్ర హాని కలిగిస్తుంది. ఇది వ్యాధులకు కూడా కారణమవుతుంది. చాలా మందిలో తరచుగా కనిపించే ఒక అలవాటు గోళ్లు కొరకడం. ఆలోచిస్తున్నప్పుడు, టీవీ చూస్తున్నప్పుడు లేదా ఒత్తిడికి గురైనప్పుడు తెలియకుండానే చాలా మంది తమ గోళ్లను కొరుకుతూ ఉంటారు. ఇది పిల్లల నుండి పెద్దల వరకు అందరిలోనూ సాధారణమే అయినా ఈ అలవాటు ఆరోగ్యానికి, దంతాలకు చాలా హానికరం. గోళ్లు కొరకడానికి గల కారణాలు ఒక్కొక్కరికి ఒక్కోలా ఉంటాయి. అయితే ఒత్తిడి లేదా ఆందోళన వంటి భావోద్వేగాలను నియంత్రించుకోవడానికి ఈ అలవాటు కొంతమందికి సహాయపడుతుందని ఒక సిద్ధాంతం చెబుతోంది. ఏదేమైనా ఇది అనారోగ్యకరమైన అలవాటు. ఇది మీ ఆరోగ్యంపై చెడు ప్రభావాన్ని చూపుతుంది. అమెరికన్ డెంటల్ అసోసియేషన్ ప్రకారం.. గోళ్లు కొరకడం వల్ల దంతాలు త్వరగా అరిగిపోతాయి. ముఖ్యంగా బ్రేస్‌లు ఉన్నవారిలో ఇది దంతక్షయానికి దారి స్తుంది. ఈ అలవాటు దంతాల పైపొర అయిన ఎనామిల్‌ను కూడా దెబ్బతీస్తుంది. గోళ్లు కొరికే వారికి బ్రక్సిజం అనే పరిస్థితి వచ్చే ప్రమాదం ఎక్కువ.

నిద్రలో లేదా తెలియకుండానే దంతాలను ఒకదానిపై ఒకటి గట్టిగా గ్రైండ్ చేయడాన్ని బ్రక్సిజం అంటారు. ఈ అలవాటు వల్ల తలనొప్పి, ముఖ నొప్పి, దంతాల సున్నితత్వం పెరగడం వంటి సమస్యలు వస్తాయి. గోళ్ల కింద ప్రమాదకరమైన బాక్టీరియా ఉంటుంది. గోళ్లు కొరికినప్పుడు, ఈ బ్యాక్టీరియా వేళ్ల నుండి నేరుగా నోటిలోకి, ఆపై ప్రేగులలోకి ప్రయాణించి తీవ్రమైన అనారోగ్యాలకు దారి తీస్తుంది. ఈ అలవాటు ఉన్నవారికి పరోనిచియా అనే ఇన్ఫెక్షన్ వచ్చే ప్రమాదం కూడా ఎక్కువ. దీని వల్ల వేళ్ల చుట్టూ వాపు, చీము పేరుకుపోవడం జరుగుతుంది. ఈ హానికరమైన అలవాటును మానుకోవడానికి నిపుణులు చెప్పిన సులభమైన మార్గాలు ఇక్కడ ఉన్నాయి. గోళ్లను చిన్నగా ఉంచండి: గోళ్లను తరచుగా కత్తిరించి, చిన్నగా ఉండేలా చూసుకుంటే కొరకడానికి వీలుండదు. నెయిల్ పాలిష్ : మహిళలైతే నెయిల్ పాలిష్ వేయడం వల్ల గోళ్లు కొరకకుండా సహాయపడుతుంది. దృష్టి మరల్చండి: గోళ్లు కొరకాలని అనిపించిన ప్రతిసారీ, వెంటనే మీ మనస్సును వేరే దానిపైకి మళ్లించండి. అప్పుడు ఈ ఆలోచన పోతుంది. ఈ చిన్నపాటి జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా గోళ్లు కొరికే అలవాటును పూర్తిగా మానుకోవచ్చు. తద్వారా అనారోగ్య సమస్యల నుండి రక్షణ పొందవచ్చు.



## యాలకులు నోట్లో వేసుకున్నారంటే..

యాలకులను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ముఖ్యంగా యాలకులను తీపి వంటకాలు, కారంగా ఉండే వంటకాల తయారీలో ఉపయోగిస్తారు. భోజనం తర్వాత యాలకులను నమలడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడటంతోపాటు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. సుగంధ ద్రవ్యాల రాణిగా పిలిచే యాలకులు దాదాపు ప్రతి ఇంటి కిచెన్‌లో ఉంటాయి. ఇవి వంటకాలకు అత్యంత ముఖ్యమైన సుగంధ ద్రవ్యాలలో ఒకటి. ఈ యాలకులను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ముఖ్యంగా యాలకులను తీపి వంటకాలు, కారంగా ఉండే వంటకాల తయారీలో ఉపయోగిస్తారు. భోజనం తర్వాత యాలకులను నమలడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడటంతోపాటు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. యాలకులు సహజమైన మౌత్ ఫ్రెషనర్‌గా వాడవచ్చు. యాలకులు నమలడం వల్ల లాలాజల ఉత్పత్తిని ప్రేరేపిస్తుంది. దీని లక్షణాలు బ్యాక్టీరియాతో పోరాడటానికి సహాయపడతాయి. యాలకులు సహజమైన తీపి, కొద్దిగా కారంగా ఉండే రుచిని కలిగి ఉంటాయి. భోజనం తర్వాత యాలకులు తినడం వల్ల స్వీట్లు, చక్కెర స్నాక్స్ తినాలనే కోరిక తగ్గుతుంది. యాలకులలో సినోల్ వంటి సమ్మేళనాలు ఉంటాయి. ఇవి జీర్ణ ఎంజైమ్‌లను ప్రేరేపిస్తాయి. భోజనం తర్వాత యాలకులను నమలడం వల్ల గ్యాస్, అసిడిటీ వంటి ఎన్నో కడుపు సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. యాలకులలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి కాలేయం, మూత్రపిండాల ఆరోగ్యాన్ని పెంచుతాయి. ఇది శరీరం నుంచి విషాన్ని తొలగించడంలో సహాయపడుతుంది. భోజనం తర్వాత యాలకులను నమలడం వల్ల జీవక్రియ మెరుగుపడుతుంది. యాలకులు నోటి పరిశుభ్రతను కాపాడుకోవడానికి సహాయపడుతుంది. క్రమం తప్పకుండా వాడటం వల్ల నోటి ఇన్ఫెక్షన్లను నివారించవచ్చు. చిగుళ్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.

## నల్లఉప్పుతో బెల్లీని కరిగించవచ్చా!



అధిక బరువు మనకి తెలియకుండానే ఎన్నో సమస్యల్ని తీసుకొస్తుంది. కొన్ని సార్లు మనం ఏం తినకపోయినా బరువు పెరుగుతాం. అధికబరువుతో బాధపడేవారికి మన ఆహారంలోనే కొన్ని అద్భుతమైన పదార్థాలు ఉన్నాయి. అవి మన బాడీలో ఎన్నో ఆశ్చర్యకరమైన మార్పుల్నీ తీసుకొస్తాయి. అలాంటి వాటిలో నల్ల ఉప్పు కూడా ఒకటి. నల్ల ఉప్పు వాడడం వల్ల కడుపు సమస్యలు తగ్గడం దగ్గర్నుంచీ బెల్లీ ఫ్యాట్ కరగడం వరకూ ఎన్నో విధాలుగా హెల్ప్ చేస్తుంది. దీని కోసం నల్ల ఉప్పుని సరైన విధంగా వాడాలి. చూడ్డానికి నల్లగా ఉండే ఈ సాల్ట్ మన బాడీలో ఎన్నో మార్పుల్ని తీసుకొస్తుందని, బరువు తగ్గేందుకుసరైన విధంగా పనిచేస్తుందని చెబుతున్నారు. నల్ల ఉప్పు సహజ ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇది ముదురు గోధుమ రంగు, ఊదారంగులో ఉంటుంది. ఇందులో ఐరన్, కాల్షియం, పొటాషియం వంటి ముఖ్య ఖనిజాలు ఉంటాయి. నల్ల ఉప్పు కొద్దిగా సల్ఫరస్ వాసన వస్తుంటుంది. ఇది సాధారణ ఉప్పు కంటే భిన్నంగా ఉంటుంది. సాధారణ ఉప్పులా కాకుండా ఆరోగ్యానికి ఎంతగానో మంచి చేసే కొన్ని గుణాలను కలిగి ఉంటుంది. ఆయుర్వేదంలో నల్ల ఉప్పుని జీర్ణక్రియని మెరుగుపరచడం దగ్గర్నుంచీ గ్యాస్, ఆమ్లతని తగ్గించి జీవక్రియని పెంచడానికి వాడతారు.నల్ల ఉప్పు జీర్ణక్రియకి పిత్త ఉత్పత్తిని ప్రేరేపిస్తుంది. దీంతో ఉబ్బరం, అసిడిటీని తగ్గిస్తుంది. ఎప్పుడైతే మనం తీసుకున్న ఆహారం చక్కగా జీర్ణమవుతుందో అప్పుడే అధికబరువు, ఇతర సమస్యలు దూరమవుతాయి. నల్ల ఉప్పుని తీసుకుంటే హైడ్రేషన్, ఎలక్ట్రోలైట్స్ బ్యాలెన్స్‌కి హెల్ప్ చేస్తాయి. నీటి నిలుపుదలని తగ్గించడం ద్వారా బరువు కంట్రోల్‌కి హెల్ప చేస్తుంది. అంతేకాకుండా చర్మం, జుట్టు, హెల్త్‌పై పాజిటీవ్ ఎఫెక్ట్స్ చూపిస్తుంది. సాంప్రదాయవైద్యంలో ఎన్నో సమస్యలకి దీనిని సహజ నివారణగా వాడతారు. నల్ల ఉప్పులో సోడియం క్లోరైడ్ ఉంటుంది. దీని వల్ల ఉప్పు రుచి వేరుగా ఉంటుంది. నల్ల ఉప్పులోని ఖనిజాలు యాంటీ బ్యాక్టీరియల్ ఏజెంట్స్‌గా కూడా పనిచేస్తాయి. అనేక వ్యాధుల నుండి కాపాడతాయి. ఇది జీవక్రియని పెంచి, జీర్ణక్రియని మెరుగ్గా మారుస్తుంది. ఊబకాయాన్ని తగ్గించడంలో సాయపడత్నుంది. ఇంకా ఇది నీటి నిలుపుదలని తగ్గిస్తుంది. దీంతో ఉబ్బరాన్ని తగ్గించి బరువు పెరగకుండా చూస్తుంది. బరువు తగ్గాలనుకునేవారు తెల్ల ఉప్పు బదులుగా నల్ల ఉప్పు వాడడం మంచిది. నల్ల ఉప్పు తీసుకుంటే బరువు తగ్గుతారు. నిజానికీ వాడాల్సిన దానికంటే ఎక్కువ పరిమాణంలో ఉప్పు తీసుకుంటే బరువు పెరుగుతారు. అయితే, నల్ల ఉప్పులో సోడియం తక్కువగా ఉంటుంది. నల్ల ఉప్పులోని యాంటీ ఒబెసిటీ గుణాలు ఊబకాయం, బరువు రెండింటిని తగ్గిస్తాయి. ఎక్కువగా ఆహారం తిన్న తర్వాత కడుపులో భారంగా అనిపిస్తుంటుంది. అప్పుడు గోరువెచ్చని నీటిలో నల్ల ఉప్పు కలిపి టీలా చేసి తాగండి. దీంతో ఆహారం ఈజీగా జీర్ణమవుతుంది. దీంతో బాడీలోని అదనపు కొలెస్ట్రాల్ బర్న్ అవుతుంది.

## వైన్ తాగడం గుండెకు మంచిదా?

రెడ్ వైన్ పండ్ల నుంచి తయారవుతుంది కాబట్టి, దానిని తాగడం ఆరోగ్యానికి మంచిదని చాలా మంది అనుకుంటారు. వైన్ నిపుణురాలు సోనాల్ హాలండ్ మాట్లాడుతూ ఆల్కహాలిక్ పానీయాల గురించి అపోహల గురించి వివరించారు. వైన్ తాగేవారు ఎప్పుడూ రెడ్ వైన్ ఆరోగ్యానికి మంచిదని చెబుతారు.రెడ్ వైన్ పండ్ల నుంచి తయారవుతుంది కాబట్టి, దానిని తాగడం ఆరోగ్యానికి మంచిదని చాలా మంది అనుకుంటారు. వైన్ నిపుణురాలు సోనాల్ హాలండ్ మాట్లాడుతూ ఆల్కహాలిక్ పానీయాల గురించి అపోహల గురించి వివరించారు.రెడ్ వైన్ పండ్ల నుంచి తయారవుతుంది కాబట్టి, దానిని తాగడం ఆరోగ్యానికి మంచిదని చాలా మంది అనుకుంటారు. వైన్ నిపుణురాలు సోనాల్ హాలండ్ మాట్లాడుతూ ఆల్కహాలిక్ పానీయాల గురించి అపోహల గురించి వివరించారు.

వైన్ తాగేవారు ఎప్పుడూ రెడ్ వైన్ ఆరోగ్యానికి మంచిదని చెబుతారు. ఇది గుండెకు ఆరోగ్యకరమైనదని, కాబట్టి ప్రతిరోజూ కొద్దిగా తాగడం మంచిదని అనుకుంటారు. కానీ ఇది గుండె ఆరోగ్యానికి మంచిదని అందరూ అనుకుంటారు. కానీ రెస్వెరాట్రాల్ సప్లిమెంటేషన్‌కు రెడ్ వైన్ మాత్రమే ఎంపిక కాదు. ఆల్కహాల్ ఆరోగ్యకరమైన పానియం కాదు. వైన్ నిపుణురాలు సోనాల్ హాలండ్ రెస్వెరాట్రాల్ మాట్లాడుతూ వైన్ గుండెకు మంచిదని అంటుంటారు. కానీ రెడ్ వైన్ తాగడం అంత మంచిది కాదు. బెర్రీలు, ద్రాక్ష, గింజలను ఆహారంలో చేర్చుకోవడం ద్వారా రెస్వెరాట్రాల్ పొందవచ్చు. అయితే ఆల్కహాల్ ఆరోగ్యకరమైన పానీయం అని ఎప్పుడూ నిరూపించబడలేదు. కాబట్టి దీనిని పరిమిత పరిమాణంలో తీసుకోవడం సరైందే. దీనిని శాశ్వత ఎంపికగా చేసుకోకూడదు. అలాగే మద్యం తాగేవారిలో ఒక సాధారణ అపోహ ఏమిటంటే తీపి వైన్ చౌకగా లభిస్తుందని అనుకుంటారు. కానీ ఇది అస్సలు నిజం కాదు. ప్రపంచంలో చాలా తీపి వైన్లు ఉన్నాయి. అవి చాలా ఖరీదైనవి. ఫ్రాన్స్, హంగేరీ నుండి వచ్చే వైన్లు ఖరీదైనవి. ఫ్రాన్స్, హంగేరీలలో ఉత్పత్తి అయ్యే వైన్లు వాటి నాణ్యత కారణంగా ఖరీదైనవిగా పరిగణింపబడతాయి. షాంపైన్ పార్టీలకు మాత్రమే అనే అభిప్రాయం కూడా ఉంది. కానీ అది నిజం కాదు. ఇలాంటి మెరిసే వైన్ వాడకం పార్టీలకు మాత్రమే పరిమితం కాదు. ఎక్కడైనా తాగొచ్చు. కానీ వైన్ నిపుణుల అభిప్రాయం ప్రకారం ఏ ఆల్కహాలిక్ డ్రింక్ అయినా పరిమిత పరిమాణంలో తాగడం సముచితం.



# సినిమా



## ఈ దీపావళికి ఇదే పెద్ద సర్ప్రైజ్



ఈ దీపావళికి మూడు రోజుల వ్యవధిలో నాలుగు సినిమాలు రిలీజయ్యాయి. అన్ని సినిమాలూ ప్రామిసింగ్‌గా కనిపించడంతో గత దీపావళి లాగే ఈసారి కూడా 100 పర్సంట్ సక్సెస్ రేట్ చూస్తామా అన్న ఆశలు కలిగాయి. కానీ పండుగ రేసులో ముందుగా వచ్చిన 'మిత్రమండలి' అంచనాలకు చాలా దూరంలో ఆగిపోయింది. డిజాస్టర్ టాక్ తెచ్చుకుని వీకెండ్లోనే సినిమా చతికిలపడిపోయింది. మిగతా మూడు చిత్రాలకు అలాంటి రిజెక్షన్ కనిపించలేదు. అన్నింట్లోకి తమిళ అనువాదమైన 'డ్యూడ్' బెటర్ టాక్, రివ్యూలు తెచ్చుకుంది. సిద్ధు జొన్నలగడ్డ సినిమా 'తెలుసు కదా'కు మోడరేట్ రివ్యూలు వచ్చాయి. కిరణ్ అబ్బవరం మూవీ 'కే ర్యాంప్' బిలో యావరేజ్ రివ్యూలు, టాక్‌తో మొదలైంది. ఐతే వీకెండ్ అయ్యేసరికి బాక్సాఫీస్ పెర్ఫామెన్స్ చూస్తే 'కే ర్యాంప్' పైచేయి సాధించడం విశేషం. దీనికి యుఎస్ ప్రిమియర్స్ నుంచి వచ్చిన రివ్యూలు, టాక్ చూస్తే డిజాస్టర్ అవుతుందేమో అనిపించింది. కానీ ఏపీ, తెలంగాణల్లో షోలకు బెటర్ టాక్ వచ్చింది. ఇక్కడి రివ్యూలు కూడా కాస్త మెరుగ్గా వచ్చాయి. బాక్సాఫీస్ పెర్ఫామెన్స్ మాత్రం అందరి అంచనాలను మించిపోయింది. శని, ఆదివారాల్లో ఈ సినిమాకు హౌస్ ఫుల్ షోలు పడ్డాయి. సోమవారం దీపావళి పండుగ రోజు కూడా సినిమా బాగా పెర్ఫామ్ చేస్తోంది. తొలి రోజు ఈ మూవీ 4 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్లు రాబట్టింది. రెండో రోజు అందుకు దీటుగా వసూళ్లున్నాయి. సోమవారం కూడా వసూళ్లకు ఢోకా లేదు కాబట్టి పది కోట్ల వసూళ్ల మార్కును 'కే ర్యాంప్' దాటేయబోతోంది. మరోవైపు 'డ్యూడ్' మూవీకి వసూళ్లు నిలకడగానే ఉన్నాయి. కానీ మాస్ సెంటర్లలో 'కే ర్యాంప్' ఎఫెక్ట్ దాని మీద పడుతున్న సంకేతాలు కనిపిస్తున్నాయి. 'తెలుసు కదా' క్లాస్ మూవీ కావడంతో మల్టీప్లెక్సుల్లో రెస్పాన్స్ బాగుంది. బి, సి సెంటర్లలో కష్టపడుతోంది. ఓవరాల్‌గా చూస్తే 'కే ర్యాంప్', 'డ్యూడ్' దాదాపు సమాన స్థాయిలో సాగుతున్నప్పటికీ.. బ్యాడ్ టాక్, రివ్యూలతో మొదలైన 'కే ర్యాంప్' అంచనాలకు మించిన వసూళ్లను సాధించడం దీపావళికి అతి పెద్ద సర్ప్రైజ్ అని చెప్పొచ్చు.

## బ్రేకప్ పై రష్మిక రియాక్షన్!

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ రష్మిక మందాన గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. కన్నడ నుంచి తెలుగులో అడుగుపెట్టిన ఈ బ్యూటీ స్టార్ హీరోయిన్ గా ఎదిగారు. ముఖ్యంగా పుష్ప, యానిమల్ సినిమాలు చేసిన తర్వాత రష్మిక స్టార్ డం మొత్తం మారిపోయింది. ఇప్పుడు బాలీవుడ్ లోనే వరుసగా సినిమాలు చేస్తోంది ఈ అందాల తార రష్మిక. ప్రస్తుతం ది గర్ల్ ఫ్రెండ్ సినిమా ప్రమోషన్స్ లో హీరోయిన్ రష్మిక కూడా పాల్గొంటున్నారు. ఈ సినిమా నవంబర్ 7వ తేదీన రిలీజ్ కానుంది. రాహుల్ రవీంద్రన్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. రష్మికకు జోడిగా దీక్షిత్ శెట్టి మెరుస్తున్నారు. అయితే ఈ సినిమా గురించి పలు విషయాలు పంచుకున్న రష్మిక.. రిలేషన్ షిప్ బ్రేకప్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ప్రేమలో బ్రేకప్ అయితే, అబ్బాయిల కంటే ఎక్కువగా అమ్మాయిలు బాధపడతారని ఆమె పేర్కొన్నారు. ఇది తన పర్సనల్ అభిప్రాయం అంటూ ఎమోషనల్ అయ్యారు. బ్రేకప్ విషయంలో అమ్మాయిలతో పోలిస్తే అబ్బాయిలు బాధపడతారని ప్రచారం చేస్తున్నారు.. కానీ అందులో చాలా తప్పు ఉందని ఆమె పేర్కొన్నారు. ఆ విషయాన్ని ఖండిస్తున్నట్లు వెల్లడించారు. బాధను వ్యక్తపరిచేందుకు తాము గడ్డం పెంచలేము అని, మందు తాగలేమని ఆమె సెటైర్లు కూడా పేల్చారు. లోలోపల అమ్మాయిలకే బాధ ఎక్కువగా ఉంటుందన్నారు. కానీ ఆ బాధ బయటకు చూపించబోరని తెలిపారు. లవ్ ఫెల్యూర్ అయితే, గుండె పగిలిపోతుందంటూ పేర్కొన్నారు. దీంతో రష్మిక చేసిన వ్యాఖ్యలు వైరల్ గా మారాయి. కాగా విజయ్




దేవరకొండ, రష్మిక ఇద్దరు ఎంగేజ్మెంట్ చేసుకున్నట్లు మొన్న దసరా నుంచి వార్తలు వస్తున్న సంగతి తెలిసిందే.

## తరుణ భాస్కర్‌తో ఈషా రెబ్బ దీపావళి వేడుకలు



తెలుగు అమ్మాయి ఈషా రెబ్బ గురించి తెలియని వారు ఉండరు. 2012 సంవత్సరంలో లైఫ్ ఈజ్ బ్యూటీ ఫుల్ సినిమాతో మెరిసిన ఈ అందాల తార పలు సినిమాల్లో హీరోయిన్ గా కూడా ఛాన్స్ కొట్టేసింది. పెద్ద హీరోయిన్ గా పేరు సక్సెస్ కాలేకపోతున్న ఈశా రెబ్బ, చిన్న పాత్రలు వచ్చినా చేస్తోంది. మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్, అరవింద సమేత వీర రాఘవ లాంటి సినిమాలలో సైడ్ హీరోయిన్ పాత్రలు చేసి మెప్పించింది. అయితే అలాంటి ఈషా రెబ్బ ఈ మధ్యకాలంలో పిట్టకథలు, 3రోజెస్ లాంటి వెబ్ సిరీస్ లో కూడా నటించింది. ఇది ఇలా ఉండగా తాజాగా ఈషా రెబ్బ గురించి ఓ సంచలన విషయం బయటకు వచ్చింది. దీపావళి సందర్భంగా దర్శకుడు తరుణ్ భాస్కర్ తో ఈషా రెబ్బ మెరిశారు. దీపావళి టపాకాయలు పేల్చుతూ సందడి చేశారు. విశ్వక్ సేన్ ఇంట్లో ఈ దీపావళి వేడుకలు జరిగినట్లు తెలుస్తోంది. దీంతో విశ్వక్ సేన్ ఇంటికి తరుణ్ భాస్కర్, ఈషా రెబ్బ కలిసి వెళ్లారు. దీంతో వీళ్లిద్దరూ క్లోజ్ గా కనిపించిన ఫోటోలు వైరల్ గా మారాయి. ఈ నేపథ్యంలోనే తరుణ్, ఈషా రెబ్బ మధ్య రిలేషన్ ఉందని సోషల్ మీడియాలో జోరుగా చర్చ జరుగుతోంది. అయితే ఇందులో ఏమాత్రం వాస్తవం లేదని మరికొందరు అంటున్నారు. తరుణ్ భాస్కర్ దర్శకత్వంలో ఈషా రెబ్బ త్వరలో కొత్త సినిమా చేయబోతున్నారని, అందుకే అతనితో వెళ్ళినట్లు చెబుతున్నారు.

## రామ్ జీవితంలో కష్టనష్టాలు...



ఫిలిం బ్యాగ్రౌండ్ ఉన్న సెలబ్రెటీల జీవితాల్లో కష్టాలు, కన్నీళు ఏముంటాయి అనుకుంటాం. కానీ వాళ్ల జీవితాల్లో జనాలకు తెలియని కోణాలుంటాయి. లెజెండరీ ప్రొడ్యూసర్ స్రవంతి రవికిషోర్ అన్న కొడుకైన రామ్ టీనేజీలోనే, తొలి సినిమా 'దేవదాసు'తోనే స్టార్ ఇమేజ్ సంపాదించేశాడు. ఆ తర్వాత అతను వెనుదిరిగి చూసుకోవాల్సిన అవసరం రాలేదు. ఐతే చిన్నప్పట్నుంచి రిచ్‌గా బతికిన అతడి కుటుంబం.. ఒక దశలో సంక్షోభం చూసిందట. ఏమీ లేని స్థితిలో ఫ్యామిలీ రోడ్డు మీదికి వచ్చేసిందట. ఆ స్థితి నుంచి తాము ఎలా కష్టపడి ఎదిగామో రామ్.. జగపతి బాబు నిర్వహిస్తున్న టీవీ షోలో వెల్లడించాడు. "నా గురించి చాలామందికి కొన్ని విషయాలు తెలియవు. అమ్మ వాళ్లది హైదారబాద్ కావడంతో నేను ఇక్కడే పుట్టాను. తర్వాత కుటుంబంతో కలిసి విజయవాడ వెళ్లాం. మాది కలిగిన కుటుంబమే. కానీ 1988లో విజయవాడలో కుల ఘర్షణలు జరిగాయి. వాటి వల్ల ఒక రాత్రిలో మేమంతా జీరో అయిపోయాం. అప్పటి వరకు మేం సంపాదించిందంతా కోల్పోయాం. విజయవాడలో ఉండలేక చెన్నైకి వెళ్లిపోయాం. మేం ఎంత దెబ్బ తిన్నాం, మా జీవితాలు ఎలా మారిపోయాయి అనడానికి ఒక ఉదాహరణ చెబుతా. విజయవాడలో ఉన్నపుడు నా బొమ్మల కోసమే ఒక పెద్ద గది ఉండేది. చెన్నైకి మారినపుడు ఆ బొమ్మల గదితో పోలిస్తే మా ఇల్లు సగం కూడా లేదు. పెద్ద ఇంటి నుంచి చిన్న ఇంటికి వెళ్లి సర్దుకున్నాం. నాన్న మళ్లీ జీరో నుంచి మొదలుపెట్టారు. కానీ కింది నుంచి కష్టపడి ఒక స్థాయికి రావడం వేరు. కష్టపడి పైకి వచ్చాక మొత్తం కోల్పోయి, మళ్లీ కింది నుంచి మొదలుపెట్టడం వేరు. మా నాన్న ఎన్నో అప్ అండ్ డౌన్స్ చూశారు. అందుకే ఆయనంటే నాకు చాలా గౌరవం" అని రామ్ వెల్లడించాడు

## దీపావళి వేళ క్యూట్ ఫోటోలు వైరల్

టాలీవుడ్ ఇండస్ట్రీలో హీరోయిన్ సమంత గురించి ఎంత చెప్పినా తక్కువే అవుతుంది. అక్కినేని నాగచైతన్యకు విడాకులు ఇచ్చిన తర్వాత సమంత బ్రాండ్ మరింత పెరిగింది. మొదట్లో అనారోగ్యంతో బాధపడిన సమంత, ఆ తర్వాత ఆ క్రమక్రమంగా కోలుకుంది. అదే సమయంలో తన కెరీర్ పై ప్రత్యేక దృష్టి పెట్టి సక్సెస్ అవుతోంది సమంత. హీరోయిన్ గానే కాకుండా నిర్మాతగా కూడా ప్రస్తుతం హీరోయిన్ సమంత దూసుకు వెళ్తున్నారు. అటు వ్యాపారాలు కూడా లాభాల్లో దూసుకు వెళ్తున్నాయి. చేతినిండా సంపాదిస్తున్న సమంత తాజాగా దీపావళి వేడుకల్లో పాల్గొన్నారు. ఇటీవల హీరోయిన్ సమంత కొత్త ఇంటిని కొనుగోలు చేసినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. దీంతో తన కొత్త ఇంట్లోనే తాజాగా దీపావళి చేసుకున్నారట సమంత. అయితే ఈ వేడుకల్లో రాజ్ నిడిమోరు కూడా పాల్గొన్నారు. దీంతో సమంత దీపావళి వేడుకల ఫోటోలు సోషల్ మీడియాను దున్నేస్తున్నాయి. రాజ్ నిడిమోరుతో హీరోయిన్ సమంత రిలేషన్ పెట్టుకుందని గత కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. అతన్నే హీరోయిన్ సమంత త్వరలో రెండో పెళ్లి చేసుకోబోతున్నట్లు కూడా వార్తలు వైరల్ చేశారు.

## ఏం జరిగినా తల ఎత్తుకుని ఉండు..

టాలీవుడ్ స్టార్ ప్రొడ్యూసర్ బండ్ల గణేష్ గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన పనిలేదు. సినిమాలతో పాటు సోషల్ మీడియాలోనూ యాక్టీవ్‌గా కనిపిస్తారు. రోజూ ఉదయం ఎక్స్ వేదికగా మోటివేషన్ కొటేషన్స్ పోస్టు చేస్తుంటారు. తాజాగా ఇవాళ కూడా ఓ ఆసక్తికరమైన ట్వీట్ పెట్టారు. "ఏం జరిగినా తల ఎత్తి ఉండు.. ఆత్మవిశ్వాసం కోల్పోకు. నొప్పిగా ఉన్నా సరే భరించు.. ఈ క్షణం నీ జీవితాన్ని నిర్ణయించదు.. ఏమి సాధించగలమో దానిపై దృష్టి పెట్టు.. నీ కలల్ని నమ్ము, నీ ప్రయాణాన్ని నమ్ము.. ఒక్క రోజు వస్తుంది.. నువ్వు తప్పకుండా గెలుస్తావు" అని బండ్ల గణేష్ ట్వీట్‌లో పేర్కొన్నారు. ఇదిలా ఉంటే.. నటుడిగా అనేక సినిమాలు చేసి సక్సెస్ అయిన బండ్ల గణేష్ ఇటీవల దీపావళి సందర్భంగా ఘన పార్టీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సినీ పరిశ్రమ ప్రముఖులు, కొంతమంది రాజకీయ నేతలు హాజరయ్యారు. మెగాస్టార్ చిరంజీవి , శ్రీకాంత్, వెంకటేష్ వంటి సీనియర్లతో పాటు తేజ సజ్జా, సిద్దు జొన్నలగడ్డ, బెల్లంకొండ సాయి శ్రీనివాస్ యంగ్ హీరోలు, ప్రముఖ నిర్మాతలు, దర్శకులు ఈ పార్టీకి హాజరయ్యారు. దీపావళి పండగ సందర్భంగా ఆయన తన ఇంట్లో ఇచ్చిన పార్టీ టాక్ ఆఫ్ ద ఇండస్ట్రీగా మారింది.

# ప్రభుత్వ సాఫల్యంతో..... ప్రజల సంతోషం

**♦ టీడీపీ యువ నాయకులు గద్దె క్రాంతి కుమార్**



విజయవాడ అక్టోబర్ 21 వుదయం న్యూస్ బ్యూరో : ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజల జీవితాల్లో గణనీయమైన మార్పు చోటుచేసుకున్నాయని, ప్రభుత్వం సాఫల్యంతో ప్రజలు సంతోషంగా పండుగలు జరుపుకుంటున్నారని టిడిపి యువనేత గద్దె క్రాంతి కుమార్ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం 9వ డివిజన్ పటమటలంకకు చెందిన జక్కా లక్ష్మి ఆమె గృహానికి పైకప్పు లేక ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ను కలిసి చెప్పగా సొంత నిధులు రూ.15 వేలతో రేకులు కొనుగోలు చేసి రేకులు అమర్చడం పూర్తి కావడంతో ఇంటికి వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా జక్కా లక్ష్మి గద్దె క్రాంతికి, ఎమ్మెల్యే గద్దె రామమోహన్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా గద్దె క్రాంతి కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ఉపాధి అవకాశాల పెంపు, సంక్షేమ పథకాలు అమలు ఫలితంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు ఆర్థికంగా బలపడుతున్నారని ఆయన తెలిపారు. కూటమి ప్రభుత్వం పారదర్శకతతో, ప్రజల మద్దతుతో ముందుకు సాగుతూ ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుందన్నారు. ఉపాధి అవకాశాలు పెరగడంతో యువతలో నూతన ఆత్మవిశ్వాసం నెలకొన్నదని, రైతులకు సరైన మద్దతు ధరలు, మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించే పథకాలు, చిన్న వ్యాపారులకు రుణ సౌకర్యాలు ఇవన్నీ కూటమి ప్రభుత్వం సంకల్పబలాన్ని ప్రతిబింబిస్తున్నాయన్నారు. ఫలితంగా ప్రజల కొనుగోలు శక్తి పెరగడంతో రాష్ట్రంలో ఆర్థిక చైతన్యం నెలకొనిందని, చిన్న వ్యాపారాల నుండి పెద్ద వ్యాపారాల వరకు ప్రతి రంగంలో చురుకుదనం కనిపిస్తోందని అన్నారు. వివరించారు. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా జరిగిన విజయదశమి ఉత్సవాలు, ఇప్పుడు జరిగిన దీపావళి వేడుకలే నిదర్శనం అన్నారు. ప్రతి ఇంటిలో ఆనందోత్సాహాల నడుమ పండుగలు అంగరంగ వైభవంగా జరిగాయని, ప్రజల సంతోషం, ఆర్థిక స్థితి మెరుగుపడినందునే ఇది సాధ్యమైందని గద్దె క్రాంతి తెలియజేశారు. కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజాకేంద్రీకృత నిర్ణయాలు, అభివృద్ధి దిశగా వేస్తున్న ప్రతి అడుగు రాష్ట్ర భవిష్యత్తును ప్రకాశవంతం చేస్తున్నాయని ఆయన తెలిపారు. చంద్రబాబు నాయకత్వంలోని చక్కటి పరిపాలనతో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని గద్దె క్రాంతి అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి చెన్నుపాటి గాంధీ, యలమంచిలి దేవేంద్ర, అన్నాబత్తుల బాబీ, చిలకలపూడి లక్ష్మి నరసింహా, మల్లా గోవింద్, సైకం సుధీర్ వర్మ తదితరులు పాల్గొన్నారు..

# ఆపదలో అండగా.. సీఎంఆర్ఎఫ్ తోడుగా

**♦ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్**
**♦ నిడదవోలులోని క్యాంపు కార్యాలయంలో 49 మంది బాధితులకు రూ. 22.44 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి దుర్గేష్**
**♦ ఇప్పటివరకు నిడదవోలు నియోజకవర్గంలో సీఎం సహాయ నిధి క్రింద 437 మందికి రూ.3.32 కోట్ల లబ్ధి చేకూర్చామని మంత్రి దుర్గేష్ వెల్లడి**



నిడదవోలు అక్టోబర్ 21 వుదయం న్యూస్ ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్యంగా సీఎం చంద్రబాబునాయుడు పని చేస్తున్నారని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. మంగళవారం నిడదవోలులోని క్యాంపు కార్యాలయంలో మంత్రి కందుల దుర్గేష్ స్వయంగా నిడదవోలు నియోజకవర్గంలో అనారోగ్యం బారిన పడిన 49 మంది బాధితులకు రూ. 22,44,616 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ పంపిణీ చేశారు. బాధితులతో మంత్రి దుర్గేష్ మాట్లాడి వారి ఆరోగ్య వివరాలపై ఆరా తీశారు. సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం అని,పేదల ఆరోగ్యానికి సిఎంఆర్ఎఫ్ భరోసా ఇస్తుందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఇప్పటివరకు నిడదవోలు నియోజకవర్గంలో సీఎం సహాయ నిధి క్రింద 437 మందికి రూ. 3,32,45,453 మేర లబ్ధి చేకూర్చామని వెల్లడించారు. ఎన్డీఏ ప్రభుత్వం ప్రతి పేదవానికి అండగా నిలుస్తోందని, ఆర్థికంగా ఇబ్బందులున్న వారికి సీఎంఆర్ఎఫ్ కొండంత అండగా ఉ ఒటుందని తెలిపారు. సీఎంఆర్ఎఫ్ ల విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారన్నారు. ఏ చిన్న అప్లికేషన్ వచ్చినా కూడా వెంటనే ఆమోదిస్తూ సీఎం తన ఔదార్యాన్ని చాటుకుంటున్నారని తెలిపారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లకు మంత్రి దుర్గేష్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందుకున్న అనంతరం బాధిత లబ్ధిదారులు సీఎం చంద్రబాబు నాయుడుకు, మంత్రి కందుల దుర్గేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం, అత్యవసర వైద్య చికిత్స అవసరమైతే సాయం అందించడంలో మంత్రి కందుల దుర్గేష్ ఎప్పుడు ముందుంటారని లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు.గత ప్రభుత్వం ఖజానాను ఖాళీ చేసి వెళ్లిందని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేనప్పటికీ ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలతో పాటు ఇవ్వని హామీలను కూడా కూటమి ప్రభుత్వం నెరవేరుస్తోందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఇటీవలే ఆటో కార్మికులకు అందించిన సాయాన్ని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ గుర్తుచేశారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లతో పాటు దీపం -2 ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్లు, అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, స్త్రీ శక్తి ద్వారా ఉచిత బస్సు ప్రయాణం తదితర హామీల ద్వారా ప్రజలకు అందించిన లబ్ధిని మంత్రి కందుల దుర్గేష్ వివరించారు. మెగా డీఎస్సీ ద్వారా వేలాది మందికి ఉద్యోగాలు కల్పించామన్నారు.ఈ సీజన్ లో ధాన్యం సేకరణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామని మంత్రి దుర్గేష్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం తూర్పుగోదావరి జిల్లాలో 5.29 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అవుతుందని అంచనా వేశామని, ఇప్పటికే 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ యంత్రాంగాన్ని సిద్ధం చేశారని పేర్కొన్నారు. మిల్లర్లతో చర్చించి ప్రతి గోనె సంచికి రూ.4కు పైగానే చెల్లిస్తున్నామన్నారు. గోనె సంచులకు చిల్లులు లేకుండా నాణ్యతతో కూడినవి అందజేయాలని ఆదేశించామన్నారు. రైతుకు కనీస మద్దతు ధరను రూ.69కి పెంచిందని గుర్తుచేశారు.డొక్కా సీతమ్మ పేరుతో ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజనం విషయంలో ప్రభుత్వం విప్లవాత్మక చర్యలు చేపట్టిందని, ఈ ఏడాది నుండి సన్నబియ్యంతోనే విద్యార్థులకు భోజనం పెట్టనున్నామని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. అందుకు సంబంధించి ప్రత్యేకంగా ధాన్యం కొనుగోలుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. మధ్యాహ్న భోజనానికి డొక్కా సీతమ్మ పేరును ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చంద్రబాబునాయుడు అమలు చేశారని మంత్రి కందుల దుర్గేష్ గుర్తుచేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు

# ప్రభుత్వ హాస్పిటల్ లో పనిచేస్తున్న శానిటేషన్ వర్కర్స్ కి పెండింగ్ లో ఉన్న 3 నెలల పూర్తి అయినా అందని వేతనాలు

**♦ కాంట్రాక్టర్ , సబ్ కాంట్రాక్టర్ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలి.**
**♦ సిఐటియు పట్టణ ఉపాధ్యక్షుడు ఏ.వినయ్ కుమార్.**



జమ్మలమడుగు, అక్టోబర్ 21,(వుదయం ప్రతినిధి) జమ్మలమడుగు ప్రభుత్వ హాస్పిటల్ లో పనిచేస్తున్న శానిటేషన్ కార్మికులకు , జిల్లా వ్యాప్తంగా ఉన్న శానిటేషన్ వర్కర్లకు పెండింగ్లో ఉన్న 3 నెలల గడిచిన ఇంకా వేతనాలు ఇవ్వలేదని సిఐటియు పట్టణ ఉపాధ్యక్షుడు ఏ వినయ్ కుమార్ ఓ ప్రకటన ద్వారా తెలిపారు.జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్నటువంటి శానిటేషన్ వర్కర్స్ కి ఇంకా మూడు నెలలు గడిచిన వేతనాలు అందరిని ద్రాక్ష లాగా మారింది. జిల్లా వ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉన్నదని ఆరోపించారు. జమ్మలమడుగు ప్రభుత్వ హాస్పిటల్లో శానిటేషన్ కార్మికులకు 3 నెలలు దాటి 4 నెలలు అవుతున్న వేతనాలు రాకపోవడం అన్యాయం అని తెలిపారు. అప్పులు తెచ్చుకున్న సరిపోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకు సంబంధించిన కాంట్రాక్టర్ల వారికి నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఇందుకు సంబంధించిన సబ్ కాంట్రాక్టర్ మరియు యాజమాన్యం పై ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జీవో నెంబర్ 549 ప్రకారం 16,000 వేతన ఇవ్వాల్సి ఉండగా, కేవలం 11800 /మాత్రమే ఇస్తున్నారని ఆరోపించారు. అడిగితే బెదిరించడం దుర్మార్గం అని తెలిపారు. అంతేకాకుండా 16000, ఇవ్వాల్సినటువంటి డబ్బులు 11800 ఇవ్వడంలో అంతర్యం ఏమిటని తెలిపారు. ఈ డబ్బులు కాంట్రాక్టర్ కాజేసి కొల్లగొట్టడం సరైనది కాదని తెలిపారు. 3నెలలు దాటిన వేతనాలురాక కుటుంబ పోషణ ఎలా సాగించాలని ఎలా బ్రతకాలని శానిటేషన్ వర్కర్లు తల్లడిల్లి పోతున్నారు.మేము ఎంతోమంది పేదల వైద్యం కోసం,ఆరోగ్యాల కోసం ప్రభుత్వ ఆసుపత్రికి నిత్యం పరిశుభ్రత పరిచి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చాలా పరిశుభ్రంగా ఉంచే మాకు ఇలాంటి పరిస్థితి రావడం చాలా దారుణం ఉన్నారు. ఈ కాంట్రాక్టర్ యాజమాన్యం జీతాలు ప్రతి నెల వేయకపోగా ఈఎస్ఐ , పీఎఫ్ అప్డేట్ కట్టడం లేదని ఆరోపించారు.ముఖ్యంగా వీక్లీ ఆఫ్ లు ఇవ్వకపోవడం, క్యాజువల్ సెలవులు ఇవ్వ కపోవడం సరైనది కాదని తెలిపారు. 100 పడకల ఆసుపత్రికి కేవలం 14 మంది మాత్రమే పనిచేయడం వల్ల కార్మికులకు అదనపు భారం పడుతుందన్నారు.కనుక అధికారులు ప్రజా ప్రతినిధులు జోక్యం చేసుకొని కార్మికుల సంఖ్యను పెంచాలని కోరారు. అంతేకాకుండా పెండింగ్లో ఉన్న వేతనాలు ఇవ్వాలని , కార్మికులతో వెట్టి చాకిరి చేయించుకుంటూ, వేతనంలో కోత కోస్తున్న కాంట్రాక్టర్ల పై చర్యలు తీసుకోవాలని , కాంట్రాక్టర్లు కార్మికుల బాధలు పట్టించుకోకుండా,కార్మికుల సొమ్మును దోచుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేస్తామన్నారు.

# పోలీసుల సేవలు అజరామరం..స్ఫూర్తిదాయకం

**♦ దేశరక్షణలో సైనికులు, ప్రజాస్వామ్య శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల సేవలు అభినందనీయం**
**♦ ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్**



కడప, అక్టోబర్ 21, (వుదయం ప్రతినిధి)శాంతిభద్రతల పరిరక్షణలో నిరంతరం విధుల్లో ఉండే పోలీసు అధికారులు, సిబ్బంది సేవలు వెలకట్టలేనివని జిల్లా రెండవ అదనపు న్యాయమూర్తి సత్యకుమారి కొనియాడారు. ప్రజల ధన,మాన,ప్రాణాలను రక్షించే క్రమంలో ప్రాణాలు సైతం అర్పించారని, ప్రాణ త్యాగం చేసిన అమరులైన పోలీసులకు నివాళి అర్పించారు. ప్రజల క్షేమం కోసం త్యాగాలు చేసిన వారిని ఎప్పటికీ మరువలేమన్నారు. మంగళవారం నగరంలోని పోలీసు పెరేడ్ మైదానంలో నిర్వహించిన స్మృతి పెరేడ్ కు జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ తో పాటు జిల్లా రెండవ అదనపు న్యాయమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసు అమరవీరుల స్థూపం వద్ద జిల్లా రెండవ అదనపు న్యాయమూర్తి, ఎస్.పి పుష్పగుచ్ఛాలుంచి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జిల్లా రెండవ అదనపు న్యాయమూర్తి సత్యకుమారి మాట్లాడుతూ పోలీసు యూనిఫార్మ్ కు సమాజంలో అత్యంత గౌరవం ఉందన్నారు. పోలీసు శాఖలో విధులు సంక్లిష్టంగా ఉంటాయన్నారు.దేశానికి సైనికులు, పోలీసు వ్యవస్థ రెండు కళ్ళు వంటివని, కళ్ళు బాగున్నపుడే సమాజం సురక్షితంగా ఉంటుందన్నారు. సైనికులు దేశ సరిహద్దుల్లో, పోలీసులు దేశంలోని అంతర్గత శాంతిభద్రతల సంరక్షణకై విధి నిర్వహణ చేస్తూ ప్రజలు ప్రశాంతంగా జీవించేలా కృషి చేస్తున్నారన్నారు. ఐ.టి.బి.పి, బి.ఎస్.ఎఫ్ దళాలు ఏర్పాటు చేయకముందు పోలీసులే సరిహద్దుల వద్ద భద్రతను పర్యవేక్షించే వారని, అనంతర కాలంలో ఐ.టి.బి.పి, బి.ఎస్.ఎఫ్ తదితర పారా మిలిటరీ బలగాలు ఏర్పాటు చేశారన్నారు.అనంతరంజిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ మాట్లాడుతూ అక్టోబర్ 21 న పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని, 1959 , అక్టోబర్ 21 న లడఖ్ లో హాట్ స్ప్రింగ్స్ వద్ద పది మంది సి.ఆర్.పి.ఎఫ్ జవానులను అక్రమంగా భారత దేశ భూభాగంలోకి వచ్చిన చైనా దేశపు దళాలు బలిగొన్నాయని తెలిపారు. అమర వీరులైన వారి ప్రాణ త్యాగాన్ని స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21 న పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం గా జరుపుకుంటున్నామని వివరించారు. ప్రజలు సాధారణంగా ఆర్మీ, పారా మిలిటరీ లలో అంతిమ త్యాగం ఉంటుందని అనుకుంటారని కానీ వాస్తవంగా పోలీసులే ఎక్కువ సంఖ్యలో అమరులవుతారని పేర్కొన్నారు. ప్రతి రోజు పోలీసులు తమ విధుల్లో పడే కష్టాన్ని గుర్తిస్తూ ఈ రోజు అమరవీరుల దినం రోజు స్మరించుకుంటున్నామన్నారు. ఎన్నో సంక్షోభ, ఇతరత్రా విపత్కర పరిస్థితులను సమర్థంగా ఎదుర్కోగలిగామన్నారు. పండుగల సమయాల్లో అందరు ఇళ్లలో ఉంటే పోలీసులు రోడ్లపై బందోబస్తు విధుల్లో ఉంటారని, నిరంతరం ప్రజల పరిరక్షణకు అంకితమవుతారన్నారు. ప్రజలు కూడా లోతుగా అలోచించి పోలీస్ శాఖకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించాలని జిల్లా ఎస్.పి కోరారు. ఈ ఏడాది కాలంలో జిల్లాలో 10 మంది సిబ్బంది, ముగ్గురు హోమ్ గార్డులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. వారు అందించిన సేవలకు పోలీసు శాఖ ఎప్పటికి రుణపడి ఉంటుందన్నారు. వారి కుటుంబ సభ్యులకు పోలీసు శాఖ తరపున ధన్యవాదాలు తెలిపారు. పోలీసు శాఖ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా లో విధినిర్వహణలో అమరులైన పోలీసు, హోమ్ గార్డుల కుటుంబ సభ్యులకు జ్ఞాపికలు అందచేశారు.వారి కుటుంబ యోగక్షేమాలను జిల్లా ఎస్.పి అడిగి తెలుసుకున్నారు. ఎప్పుడు ఎలాంటి సమస్య ఎదురైనా అండగా ఉంటామని, ఎప్పుడైనా తమను సంప్రదించవచ్చన్నారు. ఛాయా చిత్ర ప్రదర్శనను ప్రారంభించి తిలకించిన. జిల్లా రెండవ అదనపు న్యాయమూర్తిపోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవం లో భాగంగా పెరేడ్ గ్రౌండ్ లో జిల్లా పోలీసు శాఖ చేపట్టిన కార్యక్రమాలు, సాధించిన విజయాలకు సంబంధించిన ఛాయా చిత్రాలతో కూడిన ప్రదర్శనను ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ దగ్గరుండి ఒక్కో ఛాయా చిత్రంకు సంబంధించి వివరాలను విశదీకరించారు.పోలీసులు వినియోగించే ఆయుధాల ప్రదర్శన ఓపెన్ హౌస్ ను తిలకించిన జిల్లా రెండవ అదనపు న్యాయమూర్తి. పోలీసులు వినియోగించే ఆయుధాలు, సామాగ్రి ప్రదర్శన 'ఓపెన్ హౌస్' ఏర్పాటు చేశారు. బాంబుడిస్పోజబుల్ టీం, ఫింగర్ ప్రింట్, పోలీసు కంట్రోల్ రూమ్, కమ్యూనికేషన్స్,, ఆయుధాల %-% విడి భాగాల సమాచారం గురించి ( ఎకె 47 , విల్ పిస్టల్, గ్లో 17, కార్బన్ , ఇన్సాస్ రైఫిల్, గ్యాస్ గన్, గ్రేనేడ్, ఫోరెన్సిక్ , ఆర్ ఎఫ్ ఎస్ ఎల్ తదితర విషయాల గురించి జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ వివరించారు. బాడీ వర్న్ కెమెరాలు, డ్రోన్ కెమెరా, వి. హెచ్. ఎఫ్ సెట్, రోబో డ్రెస్, లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్, ను ప్రదర్శనలో ఉంచారు. బాంబ్ డిస్పో జల్ టీం వినియోగించే డీప్ సెర్చ్ మెటల్ డిటెక్టర్ ( డి ఎస్ ఎమ్ డి ), టెలిస్కోప్ మ్యానిపులేటర్, రిమోట్ వైర్ కట్టర్ లను ప్రదర్శనలో ఉంచారు.ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన పోలీసు జాగిలాలు రూబీ, డయానా, లూసీ, జిమ్మీ, సోను ప్రదర్శనలో నేర పరిశోధనలో ఉపయోగించే డాగ్ స్క్వాడ్ బృందంలోని డయానా, రూబీ, లూసీ, జిమ్మీ, సోను లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ జాగిలాల గురించి జిల్లా రెండవ అదనపు న్యాయమూర్తికి వివరించారు. నేర పరిశోధనలో, వి.ఐ.పి ల రక్షణలో కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్.పి(అడ్మిన్) కె.ప్రకాష్ బాబు, ఏ.ఆర్ అదనపు ఎస్.పి బి.రమణయ్య, స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి ఎన్.సుధాకర్, ఏ.ఆర్ డి.ఎస్.పి నాగేశ్వర రావు, కడప డి.ఎస్.పి ఎ.వెంకటేశ్వర్లు, మైదుకూరు డి.ఎస్.పి రాజేంద్ర ప్రసాద్, ప్రొద్దుటూరు డి.ఎస్.పి పి.భావన, జమ్మలమడుగు డి.ఎస్.పి వెంకటేశ్వర రావు, డి.టి.సి డి.ఎస్.పి అబ్దుల్ కరీమ్, మహిళా పి.ఎస్ డి.ఎస్.పి బాలస్వామి రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ దారెడ్డి భాస్కర్ రెడ్డి, డి.టి.సి ఇన్స్పెక్టర్ ఎస్.వినయ్ కుమార్ రెడ్డి, ఆర్.ఐ లు శివరాముడు, శ్రీశైల రెడ్డి, టైటస్, సోమశేఖర్ నాయక్, ఎ.ఓ వెంకటరమణ, నగరంలోని సి.ఐ లు, ఎస్.ఐ లు, పోలీసు అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, అమరులైన పోలీసు సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.


# మాలేపాటి సుబ్బానాయుడు కి ప్రభుత్వ లాంఛనాలతో అంతిమ సంస్కారం

కావలి, అక్టోబరు 21, వుదయం న్యూస్:టీడీపీ సీనియర్ నాయకులు, ఏపీ ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ ఛైర్మన్ మాలేపాటి సుబ్బానాయుడు భౌతికకాయానికి ప్రభుత్వ లాంఛనాలతో అంతిమ సంస్కారం సోమవారం జరిగింది. మాలేపాటి సుబ్బానాయుడు స్వగ్రామం అయిన దగదర్తి మండల కేంద్రంలో జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, వినుకొండ ఎమ్మెల్యే ప్రభుత్వ చీఫ్ విప్ జివి ఆంజనేయులు, ఎమ్మెల్సీ విప్ కంచర్ల శ్రీకాంత్, మాజీ మంత్రి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు, పార్లమెంట్ పార్టీ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ అజీజ్, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ హిమాన్ను శుక్లా, మాజీ ఎమ్మెల్యేలు కంభం విజయరామిరెడ్డి, బొల్లినేని వెంకట రామారావు, కొమ్మి లక్ష్మయ్య నాయుడు, ఇన్లాండ్ వాటర్ వేస్ అథారిటీ చైర్మన్ శివ ప్రసాద్, టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గూటూరు కన్నబాబు మరియు తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు, ప్రజలు లతో కలిసి నివాళులు అర్పించారు. ముందుగా సుబ్బానాయుడు గౌరవార్థం వారి భౌతిక కాయానికి తెలుగుదేశం పార్టీ జెండా కప్పడం జరిగింది. అనంతరం ప్రభుత్వ అధికారక లాంఛనాల నడుమ సాగిన వారి అంతిమయాత్రలో శోకతప్త హృదయంతో పాల్గొని తుది వీడ్కోలు పలికారు. పెద్ద ఎత్తున అభిమానులు, నేతలు, ప్రజలు తల్లడిల్లిపోయారు.

# వెంకన్న ఆలయ అభివృద్ధి పనులు కోసం కమిషనర్ ను కలిసిన బండారు

**దేవాదాయశాఖ కమిషనర్ కె రామచంద్ర మోహన్ తో చర్చించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.....**

ఆత్రేయపురం అక్టోబర్ 21 వుదయం న్యూస్కోనసీమ తిరమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయానికి భక్తుల తాకిడి రోజురోజుకు పెరుగుతుండడం, శనివారం రోజు స్వామివారి దర్శనానికి వివిధ రాష్ట్రాల నుండి లక్షలాదిమంది భక్తులు వస్తున్న నేపథ్యంలో భక్తులకు ఇబ్బందులు లేకుండా మరిన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడంతో పాటు అభివృద్ధి పనులు కూడా అదే రీతిలో జరిగేలా వెంటనే అనుమతులు ఇవ్వాలని దేవాదాయ కమిషనర్ రామచంద్ర మోహన్ ను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కోరారు.విజయవాడ గొల్లపూడిలో దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్రన్ మోహన్‌ను ఎమ్మెల్యే బండారు సత్యానందరరావు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. కోనసీమ తిరుమల ఏడువారాల వెంకన్న ఆలయం వద్ద చేపట్టాల్సిన పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి ఆయనతో చర్చించారు. అదేవిధంగా అభివృద్ధి పనులకు సంబంధించి అనుమతులను వెంటనే మంజూరు చేసి సహకరించాలని ఎమ్మెల్యే కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు,ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధరావు పాల్గొన్నారు



# కూటమి పార్టీలలో విభేదాలు వార్తకు దుర్గేష్ ఖండన

**♦ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్**



నిడదవోలు అక్టోబర్ 21 వుదయం న్యూస్ నిడదవోలులో కూటమి మధ్య ఎలాంటి తారతమ్య బేధాలు లేవని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. కూటమి అంతా ఒకేతాటిపై నిలబడి ఉందని ఘంటాపథంగా తెలిపారు. నామినేటెడ్ పోస్టుల విషయంలో ప్రతి మండలంలోని కూటమి నాయకులు చర్చించుకున్న అనంతరమే లోతుగా అధ్యయనం చేసి అందరికీ సముచితమని అనుకున్నాకే ఎంపిక చేస్తున్నామని పేర్కొన్నారు. కూటమిలో విభేధాలు సృష్టించేలా కొన్ని ఛానళ్లు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నాయన్నారు. కూటమిలో వైషమ్యాలు సృష్టిస్తూ వక్రీకరిస్తున్నారని అన్నారు. కూటమిలో విభేదాలు సృష్టించాలనుకుంటే సహించేది లేదని హెచ్చరించారు. కూటమి కలిసే ఉంటుంది..కలిసే ఉండి బుద్ధి చెప్తామని స్పష్టతనిచ్చిన మంత్రి దుర్గేష్ ఈ సందర్భంగా కూటమిలో విబేధాలు అన్న వార్తలకు చెక్ పెట్టారు. కొందరు వ్యక్తులు, కొన్ని సంస్థలు వాస్తవాలు తెలుసుకోకుండా అనవసర దుష్ప్రచారాలకు తెరతీయడం మంచి పద్ధతి కాదని, సామాజిక బాధ్యతతో కథనాలు రాస్తే, ప్రసారాలు ప్లే చేస్తే ఎవరైనా హర్షిస్తారని పేర్కొన్నారు. వ్యక్తిగత విద్వేషాలు రెచ్చగొట్టేలా, పార్టీల మధ్య వైషమ్యాలు సృష్టించేలా కుట్ర పూరితంగా అక్కసుతో వార్తా కథనాలు రాయడం జర్నలిజం అనిపించుకోదన్నారు.

# రామవరం రాజుపాలెం రహదారి బతుకు గోదారేనా.

జగ్గంపేట.అక్టోబరు21.వుదయం న్యూస్ కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గం రామవరం గ్రామం నుండి రాజుపాలెం గ్రామం వరకు గత ప్రభుత్వములో రహదారి విస్తరించి ఉన్న రహదారిని వెడల్పు చేసి తగినన్ని వంతెనలు నిర్మించి పక్కా రహదారి ప్రణాళికను తయారుచేసి గత ప్రభుత్వములో శంకుస్థాపనలు చేసి నిర్మాణ పనులు శరవేగముగా ఆరంభించారు కానీ గత ప్రభుత్వములో ఉన్న ఎమ్మెల్యే ఈ రోడ్డుపై పూర్తి శ్రద్ధ చూపించినప్పటికీ ప్రభుత్వ నిధులు రోడ్డు కాంట్రాక్టర్కు బకాయిలే ఎక్కువ ఉండిపోవడం వల్ల కాంట్రాక్టర్ మధ్యస్థ విడిచిపెట్టి పనులు ఆపు చేయడం వల్ల ఎక్కడ వేసిన గొంగలి అక్కడే ఉన్నట్లు పని ముందుకు పోవడం లేదు దీనికి కూటమి ప్రభుత్వం ఒక ఛాలెంజ్గా తీసుకుని పనులు వెంట వెంటనే పూర్తి చేస్తామని ఆ రహదారి పడవ నా ఉన్న గ్రామాల వారికి భరోసా ఇచ్చి ప్రజలను ఏమార్చి అధికార పగ్గాలు చేపట్టారని పలువురు ప్రతిపక్ష నాయకులతోపాటు ప్రజలు కూడా విమర్శిస్తున్నారు.

# శాంతిభద్రతలు ఉంటేనే పెట్టుబడులు సాధ్యం





మొదటి పేజీ తరువాయి భాగం

ఉపయోగించాల్సిన అవసరం ఉంది. రాష్ట్రంలో ప్రతీ 50 మీటర్లకి ఒక సీసీ కెమేరా ఏర్పాటు చేస్తున్నాం. ఇది పోలీస్ యంత్రాంగానికి మూడో కన్నులా పనిచేస్తుంది. ఎవరు ఎక్కడ ఏ తప్పు చేసినా రికార్డెడ్‌గా పట్టుకునే వీలు కలుగుతుంది. టెక్నాలజీకి అనుగుణంగా శిక్షణ, అధునాతన పోలీస్ స్టేషన్లు, ఈగల్ , శక్తి బృందాల ఏర్పాటుతో రాష్ట్ర పోలీస్ వ్యవస్థ ఆదర్శంగా నిలిచింది. డ్రోన్లతో గంజాయి పంటను గుర్తించి ధ్వంస చేస్తున్నారు. స్మగ్లింగ్‌ను అరికడుతున్నారు. అడవుల్లో డ్రోన్లు ఎగరేసి ఎర్ర చందనం దొంగలను కట్టడి చేస్తున్నారు. ఈ విషయంలో పోలీసు శాఖకు అభినందనలు. డబ్బుల కోసం రౌడీయిజం చేసే ముఠాలుగా మారుతున్న వారిని కట్టడి చేయాలి. తప్పు చేసే వారికి పోలీస్ అంటే భయం ఉండాలి. అప్పుడే నేరాలు తగ్గుతాయి." అని ముఖ్యమంత్రి అన్నారు.

రాజకీయ ముసుగు వేసుకుని వస్తున్నారు

"సమాజంలో అశాంతి సృష్టించి...లబ్ది పొందడం కోసం రాజకీయ ముసుగులో కొత్త నేరగాళ్లు తయారయ్యారు . వీళ్లు అసలు క్రిమినల్స్ కంటే ప్రమాదం. మతాలు, కులాల మధ్య చిచ్చు పెడుతున్నారు. సమాజంలో అశాంతిని సృష్టించడానికి రాజకీయ కుట్రలు చేస్తున్నారు. ఫేక్ ప్రచారాలు చేసి ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారు. ఇలాంటి వాటి విషయంలో పోలీసులు మరింత అలెర్ట్‌గా ఉండాలి. పాస్టర్ ప్రవీణ్ మరణాన్ని మతాల మధ్య చిచ్చు రేపే ప్రయత్నం చేశారు. దీనికి రాజకీయాన్ని జోడించే ప్రయత్నం చేశారు. ఈ విషయంలో సీసీ కెమెరాలతో వాస్తవాలు బయట పెట్టగలిగాం. జీడీ నెల్లూరు మండలంలో అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టి వేరే వారిపై నెపం నెట్టి రాజకీయ లబ్ధి పొందాలని చూశారు. సీసీ టీవీలు ఉండటంతో నేరస్తులు దొరికారు. లేదంటే జాతీయ స్థాయిలో ఈ అంశాన్ని రచ్చ చేసేవారు. కల్తీ మద్యంపైనా తప్పుడు ప్రచారం చేస్తున్నారు. దోషులు ఏ పార్టీ వారైనా చర్యలు తీసుకోవాలని చెప్పాం. రాష్ట్రంలో ఎవరు చనిపోయినా మద్యంతోనే అని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న దుష్ప్రచారం, నేరాలు పోలీసులకు అతి పెద్ద ఛాలెంజ్. ఇష్టానుసారంగా పోస్టులు పెట్టి.. వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారు. సోషల్ మీడియాలో పెట్టే అసభ్యకర పోస్టుల విషయంలో చాలా మంది కుమిలిపోతున్నారు. శాంతి భద్రతలకంటే నాకు ఏదీ ముఖ్యం కాదు. ఆడబిడ్డలపై అరాచకం చేస్తే.. అదే చివరి రోజు అనిపించేలా పోలీసులు కఠినంగా ఉండాలి. ప్రజలకు పోలీసులు అండగా ఉండాలి.. ప్రభుత్వం పోలీసులకు అండగా ఉంటుంది." అని సీఎం స్పష్టం చేశారు.

పోలీసు వ్యవస్థను బలోపేతం చేస్తున్నాం

"ఆధునికీకరణలో టెక్నాలజీలో పోలీస్ శాఖ ముందుండాలి. నూతన పాలసీలు తీసుకొచ్చాం. గ్రేహౌండ్స్ ను చాలా పటిష్టంగా తయారు చేశాం. రౌడీయిజం చేయాలనుకున్న వారి గుండెల్లో రైళ్లు పరుగెత్తించాం. సైబర్ నేరాలకు పాల్పడాలంటే భయపడాలి. నేరాల కట్టడి విషయంలో కఠినంగా వ్యవహరించాలి. శాంతి భద్రతల విషయంలో నేను ఏనాడూ రాజీపడలేదు. అందుకే నా పై నక్సలైట్లు క్లైమోర్ మైన్లతో దాడి చేశారు. మనం చేసే పనులే శాశ్వతం. మంచి పనులు చేస్తున్న పోలీస్ శాఖను అభినందిస్తున్నా. పోలీసుల వైద్య సేవలకు 16 నెలల్లో రూ.33 కోట్లు విడుదల చేశాం. మరణించిన 171 మంది పోలీసులకు బీమా కింద రూ.23 కోట్లు అందించాం. ప్రభుత్వ ఉద్యోగుల పట్ల సానుకూలంగా ఉన్నాం. ఒక డీఏ ఇవ్వాలని నిర్ణయించాం. పోలీస్ సోదరులకు ఒక సరెండర్ లీవ్ రెండు విడతల్లో చెల్లిస్తాం. 6,100 కానిస్టేబుల్ నియామకాలను పూర్తి చేశాం. శాఖాపరమైన పదోన్నతులు సకాలంలో వచ్చేలా చర్యలు తీసుకుంటున్నాం. హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీ లక్ష్యం కావాలి. దీనికి శాంతి భద్రతలు చాలా ముఖ్యం. విపత్తులు, కరోనా లాంటి మహమ్మారి వంటివి వచ్చినా... ముందుండి ప్రజల కోసం పోలీసులు మొదటి అడుగులు వేశారు. పోలీసులు తమ విధుల కోసం కుటుంబాన్ని సుఖ సంతోషాలను త్యాగం చేస్తున్న పోలీస్ కుటుంబాలకు నమస్కారాలు."అని ముఖ్యమంత్రి వెల్లడించారు. పోలీసుల అమరవీరుల సంస్మరణ దినం కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ఫొటో గ్యాలరీని సీఎం సందర్శించారు. ఈ కార్యక్రమంలో హోం మంత్రి వంగలపూడి అనిత, సీఎస్ విజయానంద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రహదారుల భవనముల

## అధికారుల పనితీరుపై ప్రజలు పెదవి విరుపు

మొదటి పేజీ తరువాయి భాగం



నీటిలో ప్రజలు వెళ్లలేక నానా అవస్థలు పడుతూ అంటురోగాల బారిన పడుతున్నారు. ఈ ప్రధాన మురికి నీటి కాలువను రహదారుల భవనముల శాఖ అధికారులు రియల్ వ్యాపారులకు దారా దత్తం చేశారనే ఆరోపణలు ఉన్నాయి. రహదారుల భవనముల శాఖ అధికారులు రియల్ వ్యాపారులు అందించిన ముడుపులను అందుకుని ప్రధాన మురికినీటి కాలువను దారా దత్తం చేశారని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఈ ప్రక్రియలో భాగంగానే రియల్ వ్యాపారులు మురికి నీటి కాలవను కబ్జా చేస్తుంటే ప్రత్యక్ష సహకారం రహదారుల భవనముల శాఖ అధికారులు అందించారని అభియోగాలు ఉన్నాయి. ప్రధాన మురికినీటి కాలువను రియల్ వ్యాపారులు పూడ్చివేస్తే వారి వ్యాపారానికి అనువుగా ఉంటుందని నేపథ్యంలో లక్షల రూపాయలను రహదారుల భవనముల శాఖ అధికారులకు ముట్టజెప్పి కాలువను కబ్జా చేశారనే విమర్శలు ఉన్నాయి.

ఇదిలా ఉండగా ప్రధాన మురికి నీటి కాలువను కబ్జా చేస్తున్న రియల్ వ్యాపారులకు పురపాలక సంఘం అధికారులు కూడా ప్రత్యక్ష సహకారం అందించారనే ఆరోపణలు ఉన్నాయి. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా రహదారుల భవనముల శాఖ స్థలములు మురికి కాలువ వెళుతుంటే ఆ మురికి కాలువను కబ్జా చేస్తున్న రియల్ వ్యాపారులను పురపాలక సంఘం అధికారులు అడ్డుకోవడంలో విఫలమయ్యారనే విమర్శలు ఉన్నాయి. ఈ క్రమంలో పురపాలక సంఘం అధికారులకు సంబంధం లేదనే ప్రక్రియతో రియల్ వ్యాపారుల కాలువను పూడ్చివేస్తుంటే పురపాలక సంఘం అధికారులు పట్టించుకోలేదనే ఆరోపణలు ఉన్నాయి. పురపాలక సంఘం అధికారుల నిర్లక్ష్య ధోరణితో ప్రధాన మురికి నీటి కాలువ ద్వారా వెళ్లాల్సిన మురికి నీరు చిన్నపాటి వర్షం వచ్చినా రోడ్లపై విలయతాండవం చేస్తుందనే విమర్శలు ఉన్నాయి. రోడ్లపై మురికి నీరు ప్రవహిస్తుంటే ఇటు పురపాలక సంఘం అధికారులు అటు రహదారుల భవనముల శాఖ అధికారులు రియల్ వ్యాపారుల వైపే మొగ్గు చూపుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇందుకు ప్రధాన కారణం రియల్ వ్యాపారులు ఇచ్చే ముడుపులను అందుకుని ప్రజల ఆరోగ్యాన్ని తాకట్టు పెడుతున్నారనే విమర్శలు ఉన్నాయి. ఇకనైనా రహదారుల భవనముల శాఖ అధికారులు మరియు పురపాలక సంఘం అధికారులు రియల్ వ్యాపారులు అందించే మామూళ్ళ మత్తును వదిలి కబ్జా చేసిన ప్రధాన మురికి నీటి కాలువను తొలగించి మురికి నీరు సజావుగా వెళ్ళేటట్టు చర్యలు తీసుకుని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## డొక్కా సీతమ్మ కాంటీన్ లో అన్నదానం చేసిన తుమ్మలపల్లి రమేష్.

### తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో ప్రతీ మంగళవారం నిర్విరామంగా నిర్వహణ



జగ్గంపేట,అక్టోబర్ 21(వుదయం ప్రతినిధి): జగ్గంపేట నియోజకవర్గం జగంపేట టౌన్ పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మరియు జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ కాంటీన్ నిర్వహించారు. ఈరోజు ఈ కార్యక్రమానికి తుమ్మలపల్లి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యి పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ అందరికీ అన్నం పెట్టే డొక్కా సీతమ్మను మా పవన్ కళ్యాణ్ ఆదర్శంగా తీసుకుంటే మా నాయకుడు తుమ్మలపల్లి రమేష్ పవన్ కళ్యాణ్ ని స్ఫూర్తి గా తీసుకుని తన సొంత ఖర్చులతో ప్రతి మంగళవారం నిర్విరామంగా డొక్కా సీతమ్మ క్యాంటీన్ నిర్వహిస్తున్నారని, సేవా కార్యక్రమాలను చేస్తున్నారని అన్నారు.

ఈరోజు డొక్కా సీతమ్మ కాంటీన్ ద్వారా సుమారు 500 మందికి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గం జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# హంగులతో అదరహో అనిపిస్తున్న ప్రభుత్వ వైద్యశాల

మొదటి పేజీ తరువాయి భాగం



అయితే అన్ని హంగూ, ఆర్భాటాలతో తీర్చిదిద్దుకున్న కావలి ఏరియా వైద్యశాలకు అన్నీ ఉన్న అల్లుడు నోట్లో సున్నా అనే చందంగా తయారయింది. ఈ వైద్యశాలలో గతంలో పాత బిల్డింగులు ఉన్న తరుణంలో ఎంతమంది వైద్యులు, సిబ్బంది కొనసాగుతున్నారో, అలాంటి విధానమే నేటికీ కొనసాగుతూ ఉంది. వంద పడకల ఆసుపత్రికి మెరుగులు దిద్దారే గాని, అందుకు తగిన వైద్యులు, సిబ్బంది, పరికరాలు సమకూర్చడంలో ప్రభుత్వం వెనకంజలో ఉందనేది కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. ప్రస్తుతం కావలి వైద్యశాలలో 24 మంది వైద్యులు కొనసాగుతూ ఉండగా, ఇటీవల కాలంలో కొందరు ప్రమోషన్ చానల్లో బయటికి వెళ్ళినట్లు తెలిసింది. 24 మంది సిస్టర్లు కొనసాగుతున్నారు. ఈ ఏరియా వైద్యశాలలో నిత్యం 550 పైచిలుకు ఓపి వస్తుంది. అలాగే నిత్యం 35 నుంచి 40 మంది ఐపి రోగులు అడ్మిషన్ లో ఉంటున్నారు. నెలకు 1000 మందికి పైగా గర్భిణీ కేసులను వైద్యులు ఓపి, స్క్రీనింగ్ చేస్తున్నారు. సాధారణ, ఆపరేషన్ ల ద్వారా జరుగుతున్న డెలివరీ కేసులు నేలకు 100కు పైగా ఇక్కడ జరుగుతున్నాయి. ప్రధానంగా ఈ వైద్యశాలలో నైపుణ్యం కలిగిన సుదీర్ఘ అనుభవం ఉన్న గైనకాలజి వైద్యులు గర్భవతులను పరిశీలించి సాధారణ కాన్పులు జరిగే ప్రక్రియకు ప్రాధాన్యతను ఇస్తున్నారు. ఇక ఆయా ప్రమాదాల్లో మృతి పొందిన మృతదేహాలకు నెలకు 20 మందికి పైగా పోస్టుమార్టం జరుగుతున్నాయి. ఎక్స్- రే కేసులు నెలకు 800 పైనే జారుతున్నాయి. ఆయా రకాల అన్ని పరీక్షలు ల్యాబ్ ద్వారా నేలకు 30వేలకు పైగా జరుగుతున్నాయి. ఆర్ ఎన్ టి సి పి, పి పి టి సి, ఐ సి టి సి పరీక్షలు, డి ఆర్ సి పి, ఏ ఆర్ టి పేషంట్లకు కౌన్సిలింగ్ ఇచ్చి మందులు పంపిణీ చేయడం జరుగుతుంది. చర్మవ్యాధుల వైద్యులు డాక్టర్ ప్రసాద్ ఇన్చార్జిగ కొనసాగుతున్నారు. ఆయుష్ విభాగం ద్వారా ఆయుర్వేదిక్ వైద్యుల ద్వారా మంచి వైద్యం ఇక్కడ అందుతుంది. ఛాతీలో నొప్పి వచ్చిన వారికి ఎమర్జెన్సీ కింద 40 వేల రూపాయలు విలువచేసే ఇంజెక్షన్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కంటి వెలుగు కార్యక్రమం ద్వారా కంటి ఆపరేషన్ లు, కంటి పొరలు వంటి ఆపరేషన్లు నెలకు 50 వరకు ఇక్కడ సీనియర్ కంటి వైద్యులు చేపడుతున్నారు. వికలాంగులకు సదరన్ క్యాంప్ లు, ఆయా ప్రభుత్వ కార్యక్రమాలు, బ్లడ్ క్యాంపులు చేపడుతున్నారు. ఇకపోతే అత్యంత ప్రధానమైనటువంటి, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ స్కీం ద్వారా నేలకు 200కు పైగా కేసులు జరుగుతున్నాయి. కుక్క కాటు, పాము కాటు, పురుగుమందులు సేవించి, బ్రెయిన్, హార్ట్ స్ట్రోక్స్ కు గురైన వారు ఎక్కువగా ఈ వైద్యశాలకు రావడం ఎక్కువగానే కనిపిస్తుంది. ఇట్టి వారికి 24%ఞ%7 ఎమర్జెన్సీ సేవలు అందుతున్నాయి. ఇంతటి ప్రాధాన్యత ఉన్నటువంటి కావలి ఏరియా వైద్యశాలలో ప్రభుత్వం పాలకులు దృష్టి పెట్టడంలో అలసత్వం వహిస్తున్నారనేది కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. ఈ వైద్యశాలకు పాత విధానంలో కొనసాగుతున్న సిబ్బంది మాత్రమే ఉన్నారని, అదనపు సిబ్బంది వైద్యులు కొరత ఈ హాస్పిటల్ ను వెక్కిరిస్తున్నట్లుగా కనిపిస్తుంది. కనుక ఈ వైద్యశాలలో ప్రజలు సవ్యంగా ఉచిత వైద్యం పొందాలంటే ఇక్కడ కొన్ని వసతులు ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలుస్తుంది. హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు చవల రామకృష్ణ, పొబ్బా సాయి, శివకుమార్, ఆత్మకూరి నాగలక్ష్మ ఈ వైద్యశాలలో ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్నారు సమస్యలను ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి దృష్టికి తీసుకుపోయి ప్రభుత్వానికి తెలియజేయాలని విన్నవిస్తాము అన్నారు. వైద్యుల కొరత, సిబ్బంది కొరత, ఎక్స్- రే అసిస్టెంట్, పోస్ట్ మార్టం అసిస్టెంట్, ఇసీజీ టెక్నీషియన్, క్లాస్ ఫోర్ సిబ్బంది, సెక్యూరిటీ, శానిటేషన్ తదితరుల కొరత ఈ హాస్పిటల్ లో వెలితిగా కనిపిస్తుంది. అలాగే స్కానర్ తదితర మెరుగైన పనిముట్లు ఈ వైద్యశాలకు ప్రభుత్వం ఏర్పాటు చేయగలిగితే ఈ ప్రాంత ప్రజలు నైపుణ్యంతో కూడిన వైద్యం ఉచితంగా అందుకునే వెసులుబాటు ఎంతైనా ఉంది. ఏరియా హాస్పిటల్ ఇంచార్జ్ సూపర్టెండెంట్ డాక్టర్ అనూష, ఆర్ ఎం ఓ డాక్టర్ ప్రమీల మాట్లాడుతూ ప్రభుత్వం కావలి ఏరియా వైద్యశాల పట్ల దృష్టి పెట్టినట్లయితే మరి ఎక్కువగా ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించి ప్రజాసేవలో జిల్లాలోనే ప్రథమ స్థానంలో ఉంటామని తెలియజేస్తున్నారు. ఇలాంటి వైద్యశాలలను ప్రభుత్వం దృష్టించి మెరుగైన వసతులు కల్పించాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని తెలుస్తుంది.

## ఐదవ రోజు( సీజనల్ డిసీస్ )

# సీజనల్ వ్యాధులు.





కడప ,అక్టోబర్ 21(వుదయం ప్రతినిధి): ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థిని స్పెషల్ క్యాంపు భాగంగా కడప నగరం రైల్వే కాలనీలో గల ఎన్ఎస్ఎస్ విద్యార్థినీ విద్యార్థులు సీజనల్ వ్యాధుల గురించి కాలనీవాసులకు సీజనల్ వ్యాధుల గురించి విద్యార్థినీ విద్యార్థులు మేరీ నగర ప్రజలకు వివరించడం విద్యార్థులు యోగి వేమన యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ జిల్లా కోఆర్డినేటర్ వెంకటరామిరెడ్డి, యూనివర్సిటీ కోఆర్డినేటర్ రాజగోపాల్ రెడ్డి రైల్వే కాలనీలోని స్పెషల్ క్యాంపును సందర్శించడం జరిగినది. యోగి వేమన యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ జిల్లా కోఆర్డినేటర్ వెంకట్రామిరెడ్డి,

ఎన్ఎస్ఎస్ విద్యార్థినీ విద్యార్థుల గురించి మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ అనేది ఒక సామాజిక సేవ ఎన్ఎస్ఎస్లో ఒక వాలంటీర్ గా జాయిన్ అయితే వాటికి ఉన్న ఫలితాలు పిల్లలకు వివరించడం జరిగినది అనంతరం రైల్వే కాలనీ మేరీ నగర్ లో చెట్లు నాటి ఎన్ఎస్ఎస్ విద్యార్థులతో తో ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ చెప్పలి రాజారావు మాట్లాడుతూ సీజనల్ లో వచ్చే వ్యాధుల గురించి ఋతువులు మారినప్పుడల్లా వాతావరణం ఉష్ణోగ్రత తేమ వంటి పరిస్థితులు మారుతాయి ఈ మార్పులో కారణంగా మన శరీరంలో వ్యాధులు వచ్చే అవకాశం ఎక్కువగా ఉ ంటుంది. వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, చలికాలంలో జలుబు,దగ్గు, ఎండాకాలంలో హిట్ స్ట్రోక్, డి హైడ్రోజన్ వచ్చే ప్రమాదం ఉంది కాబట్టి శుభ్రమైన నీరు తాగాలి,

ఆహార శుభ్రత పాటించాలి, దోమలు, ధూళి నుండి జాగ్రత్తగా ఉండాలని కనపడమైనది, ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ రాజగోపాల్ రెడ్డి గారు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగినది.

## హెూటల్ ఫుడ్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం



కడప ,అక్టోబర్ 21(వుదయం ప్రతినిధి): కడప నగరంలోని హెూటల్ మానస ఇన్‌లో నిర్వహించిన హెూటల్, ఫుడ్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు, కడప జిల్లా అధ్యక్షులు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా ఎం. నవీన్, కార్యదర్శిగా పోతుల వెంకటరామి రెడ్డి, ట్రెజరర్ కె. కిరణ్‌కుమార్ నూతన కమిటీ బాధ్యతలు అందుకున్నారు.

ఈ కార్యక్రమంలో లయన్ కె. చిన్నప రెడ్డి, కడప నగర అధ్యక్షులు మన్సూర్ అలీ ఖాన్, లేబర్ కమిషనర్ శ్రీనివాసరావు, ఆజం, జోనల్ సెక్రటరీ రహీద్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : **SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702.** E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.